

ఈ అపార్ట్‌మెంట్ మార్కాపురంలో ఎస్ఎస్ నగర్‌కు సమీపంలో ఉంది. దీని యజమాని వైసీపీ మండల నాయకుడు. గత ప్రభుత్వ హయాంలో సాధారణ అనుమతులు మాత్రమే తీసుకుని ఎలాంటి నిబంధనలు పాటించకుండా నాలుగు అంతస్తులతో నిర్మించాడు. సెట్‌బ్యాక్‌లు వదల్లేదు. పక్కనే ఉన్న రహదారిని కూడా ఆక్రమించాడు. వైసీపీ ప్రభుత్వంలో మున్సిపల్ యంత్రాంగం చోద్యంచూసింది. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా చర్యలు తీసుకుంటారని ఆశించినా మామూళ్ల మత్తులో జోగుతున్న పట్టణ ప్రణాళిక విభాగం ఆ దిశగా అడుగులు వేయడంలేదు.

ఈ వాణిజ్య భవనం మార్కాపురం మెయిన్ బజార్‌లోనిది. గతంలో ఒక అంతస్తు మాత్రమే ఉండేది. భవన యజమాని మూడేళ్ల క్రితం నాలుగు అంతస్తులతో వాణిజ్య సముదాయాన్ని ఎలాంటి ప్లాన్ అప్రూవల్ లేకుండానే నిర్మించాడు. పార్కింగ్ కోసం వదలాల్సిన సెల్లార్‌ను కూడా అద్దెకు ఇచ్చాడు. పాత భవనం పేరున కనీస పన్ను కడుతూ ప్రస్తుతం నూతన వాణిజ్య సముదాయానికి రూ.లక్షల్లో అద్దెలు జేబులో వేసుకుంటున్నాడు. ఈయన వైసీపీ నాయకుడు కావడంతో గత ప్రభుత్వంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆవైపు చూసిన పాపానపోలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు. రెవెన్యూ విభాగం సిబ్బంది నూతన నిర్మాణానికి పన్నులు వేయడానికి కొలతలకు వెళ్తే తాను ఊర్లో లేనని పలుమార్లు చెప్పి తప్పించుకుంటున్నాడు.



కదలరే..

బీపీఎస్‌కు కొరవడిన స్పందన

- మార్కాపురంలో అక్రమ నిర్మాణాలు ఫుల్
- నేటికి వచ్చింది ఆరు దరఖాస్తులే
- అనుమతిలేని కట్టడాలపై చర్యలు శూన్యం
- మామూళ్ల మత్తులో జోగుతున్న పట్టణ ప్రణాళిక విభాగం

మార్కాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం పట్టణంలో అక్రమ కట్టడాలు, ప్లాన్ తీసుకున్నా అందుకనుగుణంగా కాకుండా ఇష్టారీతిన నిర్మాణాలు చేయడం ఆనవాయితీగా మారింది. ఎలాంటి నిర్మాణం చేయలన్నా ముందుగా నిబంధనల మేరకు ప్లాన్ తయారు చేసుకుని పట్టణ ప్రణాళిక విభాగం అనుమతి తీసుకోవాలి. కానీ మార్కాపురంలో మాత్రం చాలా వరకు ముందస్తు అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. ఎవరైనా సిబ్బంది వస్తే అధికారాన్ని చూపి భయపెట్టడం, చేతులు తడిపి పంపించడం ఆనవాయితీగా మారింది. అక్రమంగా నిర్మించుకున్న భవనాలు, నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రజాప్రభుత్వం ఈ మధ్యనే అవకాశం ఇచ్చింది. గత నెల 12 నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. 120 రోజులపాటు దరఖాస్తులకు అవకాశం కల్పించింది. కానీ మార్కాపురంలో 25 రోజులు కావస్తున్నా కేవలం 6 దరఖాస్తులే రావడం గమనార్హం. పట్టణ పరిధిలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికీ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. మున్సిపల్ అధికారులు

మిగతా 6వ పేజీలో

పై రెండూ మచ్చుకు ఉదాహరణలు మాత్రమే. ఇలాంటివి మార్కాపురం పట్టణంలో వందల సంఖ్యలో ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతల అండతో అక్రమార్కులు చెలరేగిపోయారు. అప్పట్లో అధికారులు అటువైపు చూడాలంటే వణికిపోయారు. దీంతో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనధికారికంగా అంతస్తుల మీద అంతస్తులు నిర్మించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం మళ్లీ బీపీఎస్ స్కీంను ప్రారంభించింది. అనధికారిక కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించింది. అయినా కూడా ఆయా భవన యజమానులు స్పందించడం లేదు. భారీగా పెనాల్టీలు కట్టాల్సి వస్తుందనే భయంతోనే వారు కదలడం లేదని సమాచారం.

సాగర్ కాలువలకు పెరిగిన నీటి ప్రవాహం

జిల్లా సరిహద్దు వద్ద 2,600 క్యూసెక్కులు విడుదల

దర్శి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సాగర్ కాలువలకు నీటి పరిమాణాన్ని ఎట్టకేలకు పెంచారు. జిల్లా సరిహద్దుకు చెప్పిన మాట ప్రకారం అధికారులు 2,600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం సాగర్ కాలువలకు నీటి పరిమాణం పూర్తిగా తగ్గడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ 'ఆంధ్రజ్యోతి'లో కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకొన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్యామ్‌ప్రసాద్ జిల్లాకు నీటి పరిమాణం పెంచాలని ఆదేశించడంతో పల్నాడు జిల్లా లింగంగుంట్ల


సాగర్ కాలువలో ప్రవహిస్తున్న నీరు

ఎస్ఈ వెంకటరత్నం ఆమేరకు పెంచారు. సీఈ ఆదేశాల ప్రకారం జిల్లాకు సోమవారం 2,600 క్యూసెక్కుల నీరు సరఫరా చేస్తున్నారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు

సాగర్ డ్యామ్ నుంచి కుడి కాలువకు పది వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆనీటిలో గుంటూరు బ్రాంచ్ కాలువకు 2,000 క్యూసెక్కులు, అద్దంకి బ్రాంచ్ కాలువకు 1,500 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి ప్రకాశం జిల్లా సరిహద్దు 85/3వ మైలు వద్దకు వచ్చేసరికి 2,600 క్యూసెక్కులు వస్తోంది. ఆ నీటిని పమిడిపాడు బ్రాంచ్ కాలువకు 655 క్యూసెక్కులు, ఒంగోలు బ్రాంచ్ కాలువకు 668 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు. జిల్లాకు రెండురోజుల్లో 450 క్యూసెక్కుల నీరు పెంచడంతో అధికారులు

మిగతా 6వ పేజీలో

వెలిగొండకు మరోసారి మంత్రి నిమ్మల

నేటి రాత్రి దోర్నాలకు వచ్చి బస

- రేపు పనుల పరిశీలన, అధికారులతో సమీక్ష
- నెలలో మూడోసారి రాక
- ప్రాజెక్టు తొలిదశ పూర్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఒంగోలు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారు. మంగళవారం రాత్రికి దోర్నాల చేరుకుని బుధవారం ఉదయం ప్రాజెక్టు పనులు పరిశీలించడంతోపాటు అధికారులు, పనులు చేస్తున్న ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష చేస్తారు. ఆమేరకు సంబంధిత అధికారులకు సమాచారం అందింది.



వెలిగొండ తొలిదశను వచ్చే ఏడాది జూన్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నిమ్మల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. గత నెలలో వరుసగా రెండుసార్లు ప్రాజెక్టును సందర్శించారు. అంతకుముందు సీఎం ఉన్నత స్థాయి సమీక్షలలో చేసిన నిర్ణయాలకు అనుగుణంగా పనుల పురోగతిపై నిరంతరం ఇక్కడి అధికారులతో ఆయన పర్యవేక్షిస్తున్నారు.

మొంథాతో నిలిచిన పనులు

అక్టోబరు ఆఖరులో జిల్లాలో జలప్రళయం సృష్టించిన మొంథా తుఫాన్ కారణంగా వెలిగొండ పనులు కూడా నిలిచిపోయాయి. లైనింగ్ జరుగుతున్న రెండో టన్నెల్‌లోకి భారీగా వరదనీరు చేరింది. అలాగే కీలకమైన ఫీడర్ కాలువకు అనేకచోట్ల భారీగా గండ్లుపడ్డాయి. ఈ నేపథ్యంలో నవంబరు 7న వెలిగొండను సందర్శించిన మంత్రి నిమ్మల సంబంధిత ఆటంకాలను పరిశీలించి తక్షణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మళ్లీ వచ్చి పరిశీలిస్తానని, ఆలోపు తిరిగి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో అధికారులు, ఉరుకులు పరుగులతో అత్యవసర పనులు చేపట్టి టన్నెల్‌లో నీటి తొలగింపు, ఫీడర్ కాలువ గండ్లు పూడ్చివేత, మేట వేసిన మట్టి తొలగింపు తదితర పనులను కొలిక్కి తెచ్చారు. చెప్పినట్లు తిరిగి నవంబరు 12న మంత్రి నిమ్మల వెలిగొండ పనుల పరిశీలన కోసం వచ్చారు. తాను ఆశించిన విధంగా పనులు పూర్తికాలేదని అసహనం వ్యక్తం చేసి మరికొన్ని సూచనలు ప్రాజెక్టు అధికారులకు చేశారు. తదనుగుణంగా చర్యలను వారు తీసుకొన్నారు. ప్రస్తుతం టన్నెల్-2లో లైనింగ్ పనులు సాగుతున్నాయి.

రేపు మరోసారి పరిశీలన

ఫీడర్ కాలువ ఆధునికీకరణకు సంబంధించి టెండరు ప్రక్రియ పూర్తయి పనులు చేపట్టేందుకు ఏజెన్సీ ప్రతినిధులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈనేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి వెలిగొండకు వస్తున్నారు. అందిన సమాచారం మేరకు ఆయన మంగళవారం సాయంత్రం విజయవాడలో బయల్దేరి రాత్రికి దోర్నాల చేరుకొని బస చేస్తారు. బుధవారం ఉదయం వెలిగొండ పనులను పరిశీలిస్తారు. అధికారుల, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తారు. తిరిగి విజయవాడ వెళ్తారు. ఆ మేరకు సమాచారం అందుకున్న జలవనరుల శాఖ అధికారులు తదనుగుణ ఏర్పాట్లపై దృష్టిసారించారు.



ప్రశంసాపత్రాలు అందుకున్న ఆశా వర్కర్లతో మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే జనార్దన్, టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, అధికారులు

సమష్టిగా పనిచేస్తే సత్ఫలితాలు

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి
- యాస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో ఎర్రగొండపాలెంకు బంగారు పతకం
- భాగస్వాములైన వారికి అభినందనలు, ప్రశంసాపత్రాలు



ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం సులభతరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. సంపూర్ణత అభియాన్ కింద యాస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం బంగారు పతకం సాధించడం పట్ల భాగస్వాములైన వారికి ప్రత్యేకంగా అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జీజీహెచ్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి స్వామి మాట్లాడుతూ వైపాలెం మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. వీరి అనుభవాలతో జిల్లా మొత్తాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ విజయంలో భాగస్వాములైన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పురోగతిని ఉన్నతస్థాయి నుంచి నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఈ విజయం లభించిందన్నారు. ఇలాంటి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పథకాలను సమ్మిళితం చేస్తూ ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఉత్తమ పనితీరుకు ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని చెప్పారు. టీడీపీ వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలను కల్పించడంతోపాటు మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అదే స్ఫూర్తితో అధికారులు, సిబ్బంది కూడా పనిచేయడం ద్వారా వైపాలెంకు ఈ గుర్తింపు లభించిందన్నారు. అనంతరం ఆయా విభాగాలలో కేంద్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించిన జిల్లాస్థాయి అధికారులను మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే జనార్దన్, ఎరిక్షన్‌బాబు సత్కరించారు.

ఆశా వర్కర్ పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ల పరిశీలన

- భారీగా అభ్యర్థుల హాజరు
- డీఎంహెచ్‌వో కార్యాలయంలో కోలాహలం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఆశా వర్కర్లుగా ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైంది. కలెక్టరేట్‌లోని వైద్యశాఖ కార్యాలయ ఆవరణలో డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ జరుగుతోంది. ఇటీవల 152 ఆశావర్కర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. అందుకోసం 1:2 ప్రకారం సర్టిఫికెట్ల పరిశీలనకు పిలిచారు. దీంతో వైద్యశాఖ కార్యాలయం సోమవారం కోలాహలంగా మారింది. కొంతమంది అభ్యర్థుల సర్టిఫికెట్లపై ఫిర్యాదులు రావడంతో అటువంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్‌టీవో డాక్టర్ బాలాజీ, డాక్టర్ పి.కమలశ్రీ, పలువురు కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.


అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

శిక్షణ ఇచ్చారు.. మిషన్లు మరిచారు!

- టైలరింగ్‌లో మహిళలకు తర్ఫీదు
- ఐదు నెలలైనా పట్టించుకోని అధికారులు

7



6

నిర్ణీత గడువులోపే అర్జీలను పరిష్కరించాలి

- ఎలాంటి అలసత్వం చూపొద్దు
- అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం
- 'మీకోసం'కు భారీగా తరలివచ్చిన ప్రజలు
- వివిధ సమస్యలపై 352 మంది అర్జీలు

రేపటి నుంచి టెట్

- ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు
- అభ్యర్థులు గంటన్నర ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు (టెట్) బుధవారం నుంచి ఈనెల 21వతేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అందుకోసం ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (పెద్దారవీడు), డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల (మార్కాపురం), ఒంగోలులోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చి సోషియల్ యాక్షన్ ఇండియా, నెల్లూరు బస్టాండు సమీపంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, పేస్, క్విస్, రైజ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ పరీక్షలు ఆన్‌లైన్‌లో జరుగుతాయన్నారు. అభ్యర్థులు నిర్దేశిత సమయాని కంటే గంటన్నర ముందు కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్స్, జామెంట్రీ బాక్సులు, ఎలక్ట్రికల్ వస్తువులను అనుమతించమన్నారు. టెట్ కోసం డీఈవో కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

వివరాలు మెయిన్‌లో..

రెండు లారీలు ఢీ

- దగ్ధమైన ఆయిల్ ట్యాంకర్
- డ్రైవర్ సజీవ దహనం
- మృతుడు విశాఖ జిల్లా వాసి
- టమాటాల లోడు లారీ టైరు పగలడంతో ప్రమాదం
- బేస్తవారపేట మండలం పెంచికలపాడు వద్ద ఘటన

గుండాయపాలెం సర్పంచ్ రాజీనామా

- ఆమోదం తెలిపిన డీపీవో
- ఉపసర్పంచ్‌కు చెక్‌పవర్

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు మండలం గుండాయపాలెం గ్రామ సర్పంచ్ రేవు సౌజన్య రాజీనామాను జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు ఆమోదించారు. ఇటీవల సర్పంచ్ పదవికి ఆమె రాజీనామా చేయడంతో దానిపై క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు విచారణ చేశారు. ఆమె స్వయంగా తన పదవికి రాజీనామా చేసినట్లు నిర్ధారణ కావడంతో ఆమోదించారు. గ్రామపంచాయతీలో పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉప సర్పంచ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్ పదవి అప్పగించారు. గ్రామంలో అభివృద్ధి పనులకు అవసరమైన తీర్మానాలను ఆమోదించడంతోపాటు నిధులను వినియోగించుకునే విధంగా అవకాశం కల్పిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

చెక్‌డ్యాం నిర్మాణంతో భూగర్భజలాలు పెరుగుదల

- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి
- బాలీవుడ్ నటుడు నానాపటేకర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణం

బేస్తవారపేట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పూసలపాడు గ్రామంలో బాలీవుడ్ నటుడు నానాపటేకర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న నామ్ ఫౌండేషన్ సంస్థ రూ.80 లక్షలతో చెక్‌డ్యాం నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామ్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు, బాలీవుడ్ నటుడు నానాపటేకర్ సదుద్దేశంతో భూగర్భ జలాలు అడుగంటిన పూసలపాడు గ్రామంలో వ్యవసాయ రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూ.80 లక్షలతో చెక్‌డ్యాం నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ఆయన రైతుల సంక్షేమం కోసం స్వచ్ఛందంగా ముందుకొచ్చి చెక్‌డ్యాం నిర్మించడం హర్షించదగ్గ విషయమన్నారు. దీని నిర్మాణంతో ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుందని చెప్పారు.

కదలరే..

(5వ పేజీ తరువాయి)

కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడంతోనే అక్రమ నిర్మాణదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

టౌన్ ప్లానింగ్ విభాగం గుర్తించింది 644 నిర్మాణాలు

మార్కాపురం పట్టణ పరిధిలోని 20 సచివాలయాల పరిధిలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు ఉన్నారు. వారు గుర్తించిన మేరకు నవంబరు చివరి నాటికి పట్టణంలో మొత్తం 644 అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. వాటిల్లో కనీస అనుమతుల్లేకుండా నిర్మించినవి 216, ప్లాన్ తీసుకున్నా అందుకు విరుద్ధంగా ఇష్టారీతిన నిర్మాణాలు చేసినవి 428 ఉన్నట్లు తేల్చారు. అక్రమ నిర్మాణాలన్నింటికీ కేవలం నోటీసులు ఇచ్చి మమ అనిపించారు. వాస్తవానికి టౌన్ ప్లానింగ్ సిబ్బంది గుర్తించిన వాటికంటే కూడా ఇంకా ఎక్కువగానే అక్రమ నిర్మాణాలు పట్టణ పరిధిలో ఉన్నాయి. రాజకీయ అండదండలు ఉన్నవారివి, పెద్దమొత్తంలో చేతులు తడిపిన వారివి చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. గతేడాది ప్రధాన రహదారుల్లో ఆక్రమణల తొలగింపు సమయంలో కొన్ని వాణిజ్య సముదాయాలు, భవనాలకు నోటీసులిచ్చి కొంతమేర కూల్చివేశారు. అప్పట్లో పట్టణ అభివృద్ధి కోసం అధికారులపై స్థానిక ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ఒత్తిడి చేయడంతో కొంతమేర అక్రమ నిర్మాణాలను నిలువరించగలిగారు. తర్వాత షరామామూలుగానే నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు సాగుతున్నాయి.

బీపీఎస్ వచ్చినా స్పందన శూన్యం

అక్రమంగా నిర్మించుకున్న భవనాలను క్రమబద్ధీకరించుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో జీవో నంబర్ 225 ద్వారా బీపీఎస్ స్కీమ్‌ను అమల్లోకి తెచ్చింది. అనధికారికంగా నిర్మించిన భవనాలు, అనుమతికి మించి నిర్మించుకున్నవి, సెట్‌బ్యాక్ డీవియేషన్ ఉన్న వాటిని క్రమబద్ధీకరించుకోవడానికి ఈ అవకాశం కల్పించింది. 120 రోజులపాటు ఈ పథకం అమల్లో ఉండనుంది. ప్రభుత్వం ఇంతమంచి అవకాశం కల్పించినా అక్రమ నిర్మాణదారులు స్పందించడంలేదు. జీవో వచ్చి 25 రోజులు కావస్తున్నా నేటికీ మార్కాపురంలో 6 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు. యంత్రాంగం గుర్తించినవే 644 నిర్మాణాలు ఉంటే దరఖాస్తు చేసుకోవడానికి కనీస స్పందన ఉండటంలేదని అర్థమవుతోంది.

సాగర్ కాలువలకు పెరిగిన నీటి ప్రవాహం

(5వ పేజీ తరువాయి)

ఊపిరిపీల్చుకున్నారు. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒంగోలు బ్రాంచ్ కాలువకు మరికొంత నీటి పరిమాణం పెంచాల్సి ఉంది. చివరి భూముల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నందున అన్ని మేజర్లకు నీరందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ఒంగోలు బ్రాంచ్ కాలువకు అన్ని మేజర్లు, మైనర్లకు నీరు సక్రమంగా అందించేందుకు 800 క్యూసెక్కుల నీరు సరఫరా చేయాల్సి ఉంది. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకుంటే అన్నిప్రాంతాలకు న్యాయం జరుగుతుంది.

కెనరా బ్యాంక్ Canara Bank

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎం. బ్రాంచ్
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత/లు & హామీదారు/లు : 1) M/s స్టోన్‌జోన్ ఎక్స్‌పో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ ఫ్లాట్ నెం. 205, ధీరజ్ రెసిడెన్సీ 10వ & 11వ లేన్, సుజాత నగర్, ఒంగోలు-523002, ఆంధ్రప్రదేశ్. 2) M/s స్టోన్‌జోన్ ఎక్స్‌పో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ సర్వే నెం.805/2, వలుకూరు గ్రామం & పంచాయతీ, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.

డైరెక్టర్లు & హామీదారులు వారి వ్యక్తిగత సామర్థ్యంలో : 1) శ్రీ ఇడమలపాటి నరసింహం, తండ్రి: వీర నారాయణ, డి నెం.1-58, ఉప్పలదిన్నె గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, అం.ప్ర-523271. 2) శ్రీ తల్లపనేని భాస్కరరావు, తండ్రి : టి. వెంకట రత్నం, డి నెం.48-8-8, జియాన్ హై స్కూల్ రోడ్ గుణదల, విజయవాడ (అర్బన్), మాచవరం, కృష్ణా జిల్లా-520004, అం.ప్ర. 3) శ్రీ పోలవరపు అంకయ్య చౌదరి, తండ్రి: పి. సత్యనారాయణ, డి నెం.1-132, చేపూరు, ముదినేపల్లి మండలం, కృష్ణా జిల్లా, అం.ప్ర-521329.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కనుమల్ల MLEC బ్రాంచ్ నుండి M/s స్టోన్‌జోన్ ఎక్స్‌పో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు శ్రీ ఐ నరసింహం, శ్రీ టి భాస్కరరావు & శ్రీ పి అంకయ్య చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు (ఇక మీదట ఋణగ్రహీత/లు గా రిఫర్ చేయబడును) గారు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేదీ	ఈ తేదీ 31.10.2025 నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 36999450001235	రూ. 1,00,00,000/- తేది: 12.03.2020	రూ. 71,25,334.30/-	10.90% + పీనల్ చార్జ్ & ఇతర ఖర్చులు
GECL అకౌంట్ నెం. 170003124271	రూ. 25,00,000/- తేది: 23.12.2021	రూ. 16,33,661.84/-	8.85% + పీనల్ చార్జ్ & ఇతర ఖర్చులు

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 28.06.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తేది 31.10.2025 నాటికి రూ.87,58,996.14/- (ఎనభై ఏడు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయల పద్నాలుగు పైసలు)+ తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టంనందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

చరాస్తి : ప్లాంట్ అండ్ మెషినరీ. టైటిల్ హోల్డర్ : M/s స్టోన్‌జోన్ ఎక్స్‌పో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్.

స్థిరాస్తి : ప్రకాశం జిల్లా, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు రెవెన్యూ మండలం, వలుకూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.805 నందు విస్తీర్ణం ఎకరా 1.27 సెంట్లు లేదా 6096 చ॥గ॥లలోని భూమి & నిర్మాణాలతో కలదు. హద్దులు : ఉత్తరం : తలపనేని భాస్కర రావు గారి భూమి, దక్షిణం : గవర్నమెంట్ డొంక కొంతవరకు మరియు ఇతరుల భూమి కొంతవరకు, తూర్పు : రాయపాటి వెంకయ్య గారి భూమి, పడమర : గవర్నమెంట్ డొంక. సేల్ డీడ్ నెం.855/2018 తేది.20.02.2018, CERSAI ASSET ID: 200038866614. టైటిల్ హోల్డర్ : శ్రీ పోలవరపు అంకయ్య చౌదరి

తేది: 29.11.2025, ప్రదేశం : తిరుపతి — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ధాన్యం కొనుగోళ్లపై 12న అవగాహన కల్పించాలి

- జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై ఈనెల 12వ తేదీన రైతుసేవా కేంద్రాల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక రామనగర్‌లోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ధాన్యం కొనుగోళ్లపై జరిగిన శిక్షణా తరగతుల్లో జేసీ మాట్లాడారు. జిల్లాలో 38,036 ఎకరాల్లో రైతులు వరిపంటను సాగుచేశారన్నారు. 94,768 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. 2025-26 సంవత్సరానికి గ్రేడ్ ఏ రకం ధాన్యం రూ.2389, సాధారణ రకం రూ.2369 మద్దతు ధరకు కొనుగోళ్లు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందువల్ల రైతుసేవా కేంద్రాల్లో కనీస మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలు, గోనె సంచులు, రవాణా, హమాలీ చార్జీల చెల్లింపు తదితర అంశాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలన్నారు. రైతులు 73373 59375 వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని పెడితే ధాన్యం కొనుగోలు ప్రక్రియకు షెడ్యూల్ బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. 8008901457 నెంబర్‌తో కంట్రోలు రూము కూడా ఏర్పాటు చేసినందున ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసులు, డీఎస్‌వో పద్మశ్రీ, జిల్లాపౌరసరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలి

జిల్లాలో ఇంటిస్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను పెండింగ్‌లో లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆదేశించారు. సోమవారం రాత్రి ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ మాట్లాడారు. హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి నివేశన స్థలాలకోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పీజీఆర్‌ఎస్‌లో రెవెన్యూ అంశాలపై వచ్చిన అర్జీలు, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్, రీసర్వే, మ్యుటేషన్ తదితర అంశాలపై జేసీ తహసీల్దార్లకు దిశానిర్దేశం చేశారు.

నన్నారి.. అడిగేవారేరి?

- పెరిగిన ఖర్చులు.. తగ్గిన ధరలతో రైతుల ఇక్కట్లు

కంభం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పశ్చిమ ప్రకాశంలో నన్నారి (పాలగడ్డలు) సాగు ఒకప్పుడు రైతులకు సిరులు కురిపించింది. బంగారం అంటూ రైతులు పిలిపించుకున్న ఆ ఉత్పత్తులను దక్కించుకునేందుకు వ్యాపారులు పోటీపడేవారు. పంట పొలాలలోనే కొనుగోలు చేసేందుకు ఎగబడేవారు. వేర్లను తామే కూలీలతో తవ్వించి తీసుకెళ్లేవారు. అంతటి గిరాకీ ఉన్న నన్నారని ఇప్పుడు అడిగేవారు కరువయ్యారు. ఎండిన పంట ఉత్పత్తుల కొనుగోలుకే వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. వేర్లను తవ్వి ఎండబెట్టేందుకు ఖర్చులు పెరిగి అవస్థలు పడుతున్నారు. అదే సమయంలో ధరలు దిగజారడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నల్లమల అటవీ పరిసర ప్రాంతాల్లోనే నన్నారి పంట కనిపించేంది. ఆ తర్వాత కాలంలో జిల్లా నలుమూలలకు విస్తరించింది. ప్రస్తుతం 1200ఎకరాలకుపైగా సాగైంది. కంభం మండలంలో 100 ఎకరాలలో సాగులో ఉండగా అర్ధవీడు మండలంలోని 15 పంచాయతీల్లో 300ఎకరాలకుపైగా సాగు అవుతోంది. గతంలో పచ్చి వేర్ల ధరే కిలో రెండు వందల వరకు పలికేది. నేడు పచ్చి వేర్లను వ్యాపారులు అడగడం లేదు. ఎండిన వాటిని కిలో రూ.150 లేదా రూ.200 చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నారు.



గతంలో తవ్వడం, కోత కూలి ఖర్చులు వ్యాపారులు చూసుకునేవారు. ఇప్పుడు రైతులే భరించాల్సి వస్తోంది. వేర్లను తవ్వి ముక్కలుగా చేసి నెలరోజులపాటు పొలాల్లో ఆరబెట్టడం భారంగా మారింది. అకాల వర్షాలు, తుఫానుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పంటకు ఎలాంటి బీమా లేకపోవడం, రైతులకు శాపంగా మారింది. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ పంట సాగును ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని, అలాగే మార్కెట్ సదుపాయం కల్పించాలని పలు రైతులు కోరుతున్నారు.

విద్యార్థినులకు భూసార పరీక్షలపై అవగాహన

అద్దంకిటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గురుకుల పాఠశాలలో సోమవారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్-2025లో భాగంగా మట్టినమూనాలు, భూసార పరీక్ష, వాటి ఆవశ్యకత గురించి 8, 9 తరగతి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ విద్యార్థులకు భూమి ఆరోగ్యం, భూసార పరీక్ష, దాని ప్రాముఖ్యతను వివరించారు. భూసార పరీక్షల ద్వారా ఏఏ పంటలకు ఎంతెంత ఎరువులు వేసుకోవాలనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. ప్రాంతీయ భూసార పరీక్షల కేంద్రం, బాపట్ల వ్యవసాయ అధికారి బి.అంజిరెడ్డి మట్టినమూనాల సేకరణ విధానం, సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. స్కూల్ విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి సాయిల్ హెల్త్ కార్డు మొబైల్ యాప్ ఉపయోగించి స్కూల్‌కు దగ్గరలోని రైతుల పొలాలలో మట్టినమూనాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.చాముండేశ్వరి, ఆత్మ బీటీఎం పాలడుగు శేషారావు, ఏటీఎం రామిరెడ్డి ఉపాధ్యాయురాలు మరియకుమారి, పీఏపీ ఎస్‌కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలపాడులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

సంతమాగులూరు డిసెంబర్ 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపనతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ టీడీపీ నాయకులు సీహెచ్ నాగూర్ తెలిపారు. సోమవారం ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో 410 మీటర్ల సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రజా కూటమి ప్రభుత్వం 40 లక్షలకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేసిందన్నారు. కార్యక్రమంలో సిపాయి మసూద్, కే బుజ్జి, మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, సీహెచ్ ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ క్యారెల్ ర్యాలీ

చినగంజాం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకొని సోమవారం వేకువజాయున సండే స్కూల్ చిన్నారులు, యువతి యువకులు క్రిస్మస్ ర్యాలీ నిర్వహించారు. క్రిస్మస్ క్యారల్స్‌లో పాల్గొన్న చిన్నారు లకు అంబేద్కర్‌నగర్ చెంది న మేడికొండ కోటేశ్వరరావు, సంతోషం దంపతులు, ఎం. సుబ్బారావు, నాగేంద్రం, లిఖితలు స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, టీలను అంద జేశారు. బి.ఆర్.అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో క్రిస్మస్ స్టార్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విన్సెంట్‌విల్లి, జాయ్ రిబికా, డేవిడ్ విలియమ్స్, కమలకుమారి, ఆశ, 120 మంది చిన్నారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చినగంజాం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని పాఠశాల హెచ్‌ఎం కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఐడీ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ.శ్రీలక్ష్మి, ఎస్.నరసింహారావు, సుబ్బారావు, విజయలక్ష్మి, జ్యోతి, సీ.హెచ్.కుమార్, కోటిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకాలను అడ్డుకున్న మహిళలు

పంగులూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని కోటపాడు గ్రామం లో అక్రమంగా మద్యం విక్రయాలను స్థానిక మహి ళలు సోమవారం రాత్రి అడ్డుకున్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి నాయకత్వంలో స్థానిక మహిళలు గ్రామం లో నాలుగు ప్రదేశాలలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బెల్ట్‌షాపులపై మహిళలు దాడులు చేశారు. వడ్డెర కాలనీతో పాటు ఎస్సీ కాలనీ సమీపంలో గ్రామ ప్రధాన కూడలిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న కేంద్రాలపై దాడులు చేసిన మహిళలు అమ్మకం కోసం దాచి ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అక్రమ మద్యం యథేచ్ఛగా విక్రయిస్తుంటే సంబంధిత అధికారులు నిలువరించక పోవడాన్ని సీపీఎం నేత రమాదేవి ప్రశ్నిం చారు. గ్రామంలో మద్యం అక్రమాలు కొనసాగిస్తే మహిళలు తగిన బుద్ధి చెబుతా రని హెచ్చరించారు. మద్యం అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని రమాదేవి కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించాలని వినతి

ఇంకొల్లు, డిసెంబరు 8, (ఆంధ్రజ్యోతి) : మండలం లోని కొణికి గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభు త్వం నిధులు మంజూరు చేసింది. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రోడ్డు అంచు లోని స్థలాన్ని కేటాయిం చేందుకు పంచాయతీలో తీర్మానం చేశారు. కేటాయిం చిన స్థలాన్ని హద్దులు చూపించి తమకు అనుమ తులు ఇవ్వాలని తహసీల్దార్ శ్రీనివాసన్‌కు విద్యుత్‌శాఖ ఏఈ జాగర్లమూడి రామకృష్ణ సోమవారం వినతిపత్రం అందజేసారు. వెంటనే కేటాయించిన స్థలాన్ని సర్వేచేసి అప్పగిస్తామని శ్రీనివాసరావు అన్నారు.

పీజీఆర్‌ఎస్ ఫిర్యాదులపై అధికారుల దృష్టి

చీరాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ ఎస్ సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రతి అర్జీని స్వీకరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో రెవెన్యూ డివిజన్ పరిధికి సంబంధించి ఏడు అర్జీలు అందాయి. వాటిల్లో ఒకటి ఇతర విభాగానికి సంబంధించింది కావడంతో దానిపై సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. మిగిలిన ఆరు రీసర్వే సమస్యకు సంబంధించినవి ఉన్నాయి. అలాగే చీరాల, వేటపాలెం తహసీల్దార్‌లు గోపీకృష్ణ, గీతారాణి వారివారి కార్యాలయాల్లో పీజీఆర్‌ఎస్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు.

గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు

బల్లికురవ, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): గ్రామ సచి వాలయల ద్వారా ప్రజలకు గ్రామాలలోనే మెరుగైన సేవ లు అందిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పి.అంజనాదేవీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుంటుపల్లి, అంబడిపూడి, కొమ్మినేని వారిపాలెం గ్రామ సచివాల యాలను డిప్యూటీ ఎంపీ డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలానే సచివాలయాల ద్వారా ప్రజలకు అందేసేవల గురించి ప్రజలకు తెలియ జేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాలు వినియోగంలో ఉండాలన్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయాలన్నారు. సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలను పాటించాలి

మార్టూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, సీఐ ఎం.శేషగిరిరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద రోడ్డుపై ప్రయాణించే ద్విచక్రవాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన వారితో మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై ప్రయాణిం చే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు అన్ని ఉండాల న్నారు. మితిమీరిన వేగంతో ప్రయా ణించవద్దన్నారు. ముఖ్యంగా భార్యాభర్తలు బైక్‌పై ప్రయాణించే సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

వ్యవసాయ బిల్లుల ప్రతులు దహనం

మార్టూరు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ బిలులు, విత్తనాల బిల్లులు వ్యవసాయరంగానికి తీవ్రనష్టం కలిగిస్తాయని రైతుసంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు అన్నారు. సోమవారం మార్టూరులో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతు సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు రెండుబిల్లుల ప్రతులను పెద్దఖానా వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు కారణంగా రైతులపై, వినియోగదారులుపై మరింతగా విద్యుత్ చార్జీలు భారం పెరుగుతాయన్నారున్నారు. అదేవిధంగా విత్తనాలు బిల్లులు వలన రైతులకు ఎలాంటి న్యాయం జరగదన్నారు. కార్యక్రమంలో బత్తుల హనుమంతరావు, వీరవల్లి కృష్ణమూర్తి, శేషాద్రి, మోహనరావు, సూరిబాబు, రాంబాబు పాల్గొన్నారు.

గోశాలకు ఆర్థిక సాయం

అద్దంకిటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హరి హర గోశాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అద్దంకి చెందిన మారం వరప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా గోశాలలో ఆవుల దాణాకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు కార్యదర్శి అలహరి హరి ప్రసాద్ తెలిపారు.

నిత్య అన్నదానానికి విరాళం

సింగరకొండలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలోని అన్నదాన సత్రంలో నిత్యం అన్నదానానికి మారం వరప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ప్రసాద్ దంపతులు రూ.10116 విరాళాన్ని అందజేసినట్లు పాలక మండలి అధ్యక్షుడు చుండూరి మురళీ సుధాకరరావు తెలిపారు.

యువజన వారోత్సవాలు విజయవంతం

చీరాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ సంయుక్తంగా స్థానిక రోటరీ భవనంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలకు చీఫ్ ఆర్గనైజర్‌లుగా వలివేటి మురళీకృష్ణ, ఎంవీ రామారావు, వెంకటరమణారావు, పుల్లయ్యనాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు.



బేస్తవారపేటలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

బస్సు సమయపాలన పాటించాలని విద్యార్థుల ధర్నా

బేస్తవారపేట, డిసెంబరు8(ఆంధ్రజ్యోతి) : గిద్దలూరు ఆర్టీసీ డిపోకు చెందిన గొల్లపల్లి రూట్ బస్సు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు నిరసన తెలిపారు. ప్రతి ఉదయం పాఠశాలకు ఆలస్యంగా వెళుతున్నామని బేస్తవారపేట జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థులు సోమవారం రాత్రి స్థానిక జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సాయంత్రం వేళ స్కూల్ వదిలిన సమయానికి బస్సు రాకపోవడంతో నడిరోడ్డుపై ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతుందని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు నడిరోడ్డుపై ధర్నా చేయడంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు రంగప్రవేశం చేసి డిపో మేనేజర్‌తో మాట్లాడటంతో ధర్నాను విరమింపజేశారు.

జంగంగుంట్ల పాఠశాలకు ఆర్వో ప్లాంట్ బహూకరణ

కంభం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం జంగంగుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రకాశం గ్లోబల్ ఎన్నారై గుళ్లపల్లి శ్రీనివాసులు రూ.2లక్షల విలువైన ఆర్‌వో ప్లాంట్, విద్యార్థుల అభ్యసనను మెరుగు పరచడానికి అవసరమయ్యే రూ.20వేల విలువ చేసే గ్రంథాలయ పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎన్నారై శ్రీనివాసులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత పదేళ్లల్లో జిల్లాలో ఇప్పటి వరకు 150 పాఠశాలలకు వివిధ రకాల సౌకర్యాలను కల్పించామన్నారు.

నిర్ణీత గడువులోపే అర్జీలను పరిష్కరించాలి

- కలెక్టర్ రాజాబాబు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోపు నాణ్యతతో పరిష్కారంచూపాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఆయా అర్జీలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధికప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండకూడదన్నారు. ప్రతిరోజూ పరిశీలన చేస్తూ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజానీకం 352 అర్జీలను అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు, స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, విజయజ్యోతి, కళావతితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

- సంతనూతలపాడు వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేసి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంతనూతలపాడుకు చెందిన కుంచాల వీరబ్రహ్మయ్యతో పాటు పలువురు రైతులు కలెక్టర్ రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. మద్దిపాడు ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న ఒక అధికారి గత నాలుగేళ్ళుగా అక్కడే పనిచేస్తూ అక్రమంగా వసూళ్ళకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఆ అధికారిని రేపల్లెకు బదిలీ చేసినా అక్కడ జాయిన్ అయ్యి ఇక్కడికి డిప్యూటేషన్‌పై వచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందుకు సంబంధించిన ఆధారాలను కలెక్టర్ రాజాబాబుకు అందజేశారు. అలా పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలు రకాల సమస్యలను కలెక్టర్ రాజాబాబుకు విన్నవించారు.

అటవీ జంతువుల మాంసం విక్రయం

- రెండు బైక్‌లు సీజ్ చేసి కేసు నమోదు

ఎరగొండపాలెం రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అడవి పంది, కుందేళ్లను చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకోని రెండు బైకులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎర్రగొండపాలెం ఫారెస్టు రేంజర్ ఏ ప్రసన్న జ్యోతి చెప్పారు. స్థానిక ఫారెస్టు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేంజర్ మాట్లాడుతూ ఆదివారం త్రిపురాంతకంలో అటవీ పంది మాంసం విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడి చేశామన్నారు. మాంసం అమ్ముతున్న కుంబ అరవింద్, పాలపర్తి ఏసుబాబులను అదుపులోకి తీసుకొని బైక్, మాంసాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే అన్నసముద్రం గ్రామ శివారులో 4 కుందేళ్లను చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తున్న షేక్ మాబు, షేక్ హుసేన్ సాహెబ్‌లను అదుపులోకి తీసుకుని బైక్, మాంసం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ నలుగురిపై కేసు నమోదు చేసినట్లు రేంజర్ ప్రసన్న జ్యోతి తెలిపారు. సమావేశంలో పుల్లలచెరువు డీఆర్వో శివశంకర్, నాయుడుపాలెం ఎఫ్‌బీవో వెంకటయ్య పాల్గొన్నారు.

కూటమి పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

- మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్,డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : అధికారం కోసం ఎన్నికలముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం విస్మరించిందని వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్, మాజీమంత్రి కారుమూరినాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక వైసీపీ జిల్లా పార్టీకార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జులు, మాజీమంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.



గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి ఫిర్యాదులు వింటున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

మీకోసం ఫిర్యాదులపై అలసత్వం వద్దు

- ఎస్పీ గ్రీవెన్స్‌కు 119 ఫిర్యాదులు

ఒంగోలు క్రైం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మీకోసం ఫిర్యాదుల పట అలసత్వం లేకుండా సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ వి.హర్షవర్ధనరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ బాధితుల నుంచి ఫిర్యాదులను నేరుగా విని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారం చేయాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 119 మంది ఎస్పీకి తమ సమస్యలపై ఫిర్యాదులు అందించారు.

ఫిర్యాదుల్లో కొన్ని....

- తన కుమారుడు తిడుతూ, కొడుతూ ఇబ్బంది పెడుతున్నాడని కొత్తపట్నం మండలానికి చెందిన వృద్ధ దంపతులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు.
- తన కుమారునికి రైల్వేలో టీసీ ఉద్యోగం ఇప్పిస్తానని ఒంగోలు రైల్వే పార్సిల్‌లో పనిచేసే వ్యక్తి నాలుగు లక్షలు తీసుకున్నాడని ఉద్యోగం ఇప్పించకపోగా నగదు తిరిగి ఇవ్వడం లేదని స్థానిక సంతపేటకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.
- అదనపు కట్నం కోసం తన భర్త మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని, 3 లక్షలు కట్నం తీసుకురమ్మని నిత్యం వేధింపులకు గురిచేస్తున్నాడని బేస్తవారపేట మండలానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.
- ఒంగోలు సత్యనారాయణపురానికి చెందిన ఓ వ్యక్తి తన కారును నాలుగురోజులు బాడుగకు తీసుకొని 4 నెలలు గడిచినా తిరిగి ఇవ్వలేదని, బాడుగ డబ్బులు కూడా ఇవ్వలేదని స్థానిక జడ్పీ కాలనీకి చెందిన బాధితుడు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో మహిళ పోలీసుస్టేషన్ డీఎస్పీ వి.వి.రమణకుమార్, సీఐలు దుర్గాప్రసాద్, సిహెచ్.హజరత్తయ్య, వై.రామారావు, సుబ్బారావు, సోమశేఖర్, ఎస్సై జనార్ధనరావు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి



పల్స్ పోలియో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 21 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న విస్తృత పల్స్‌పోలియోను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజాబాబు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో సోమవారం పల్స్‌పోలియో పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ఈనెల 21వతేదీ పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. 22, 23 తేదీల్లో గృహ సందర్శనాల ద్వారా పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ ఈ చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ కమలశ్రీ, బెల్లం నరసింహరావు, సరోజిని, డి.శ్రీనివాసరావు, శ్రీదేవి ఉన్నారు.

హెల్త్ కార్డులను అందజేసిన కలెక్టర్

ఒంగోలు, గిద్దలూరులోని బాలసదన్‌లో నమోదు చేసుకున్న అనాథ పిల్లలకు అమృత హెల్త్ స్కీం ద్వారా ఎన్టీఆర్ వైద్యసేవ కలిగిన నెట్‌వర్క్ వైద్యశాలల్లో ఉచితంగా వైద్యసేవలు పొందేందుకు అవసరమైన హెల్త్ కార్డులను కలెక్టర్ రాజాబాబు అందజేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని మీ కోసం హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఈ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ హేమంత్, ఐసీడీఎస్ పీడీ సువర్ణ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్‌కుమార్, బాలసదన్ నిర్వాహకులు, బాలికలు ఉన్నారు.

ఏపీ ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కామేశ్వరరావు



మార్కాపురం వన్‌టౌన్, డిసెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం డివిజనల్ ఫారెస్టు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మిరియాల కామేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2010లో జూనియర్ అసిస్టెంట్‌గా మార్కాపురం డివిజనల్ ఫారెస్ట్ కార్యాలయంలో కామేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. 2018లో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ సర్వీసెస్ అసోసియేసన్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.

శిక్షణ ఇచ్చారు... మిషన్లు మరిచారు!

- టైలరింగ్‌లో మహిళలకు తర్ఫీదు
- ఐదు నెలలైనా పట్టించుకోని అధికారులు



శిక్షణ తీసుకుంటున్న మహిళలు (ఫైల్)

ఎర్రగొండపాలెం రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలు, యువతులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మండల కేంద్రంలో మూడు నెలలు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మూడు నెలలు శిక్షణ కేంద్రంలో మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక సచివాలయం-3 భవనంలో నిర్వహించిన ఈ శిక్షణకు సుమారు 80 మంది టైలరింగ్‌లో శిక్షణపొందారు. 75 శాతం హాజరు ఉన్నవారికే మిషన్లు ఇస్తామని ప్రభుత్వం నిబంధన పెట్టడంతో 90 శాతానికిపైగా హాజరు సాధించి ఎంతో ఇష్టంగా శిక్షణ పొందారు. అయితే శిక్షణ పూర్తై నెలలు గడుస్తున్నా కుట్టు మిషన్లు ఇవ్వకపోవడంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొందని మహిళలు చెబుతున్నారు. ఎప్రిల్ నెలలో ప్రారంభమైన శిక్షణ తరగతులు జులైలో శిక్షణ పూర్తి చేశారు. అయితే అప్పటి నుంచి 5 నెలలు అవుతున్నా మిషన్ల ఊసే ఎత్తకపోవడంతో శిక్షణ పొందిన మహిళలు, యువత నిరుత్సాహ పడ్డారు. ఎంతో ఇష్టంగా నేర్చుకున్న కుట్టు మిషన్లు వెంటనే ఇస్తే ఆదే అలవాటుగా ఉండి ఆర్థికంగా బాగుండేందని అంటున్నారు. నెలలు గడుస్తుండటంతో నేర్చుకున్నది కూడా మరిచిపోయే పరిస్థితి లేకపోలేదని శిక్షణ పొందిన మహిళలు అంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు అందజేయాలని మహిళలు కోరుతున్నారు.

అవగాహనతోనే ప్రమాదాల నివారణ

- ఇష్టారితీన వాహనచోదనతో ప్రమాదాలు
- మద్యం సేవించి వాహనం నడిపితే డ్రైవింగ్ లెసెన్స్ రద్దు

ఒంగోలు క్రైం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రహదారి నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమంటూ రవాణాశాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో నిత్యం ప్రమాదాలతో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ముఖ్యంగా యువకులు అనేక ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారు. వారి కుటుంబాలకు శోకాలను మిగిలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం సేవించి వాహన చోదన, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఈ మేరకు రవాణాశాఖ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం వాహనచోదకులు నిబంధనలు పాటించాలని రవాణాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికిల్ చట్టం-1989 ప్రకారం మద్యం సేవించి వాహన చోదన చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

రవాణాశాఖ జరిమానాలు

- మద్యం సేవించి వాహన చోదన చేస్తే రూ.10వేల జరిమానా, జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు..
- హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే రూ.1000 జరిమాన, లైసెన్స్ సస్పెన్షన్
- బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే రూ.1000 జరిమానా
- మొబైల్ ఫోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేస్తే రూ.5వేల జరిమానా
- లైసెన్స్ లేకుండా వాహనచోదన చేస్తే రూ.5వేల జరిమానా
- కారులో సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణం చేస్తే రూ.1000 జరిమానా
- అధిక వేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే రూ.2వేల నుంచి రూ.5వేల వరకు జరిమానా విధిస్తారు.



నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

- డీటీసీ సుశీల

వాహనదారులు రహదారి భద్రత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనేక చర్యలు చేపట్టాం. ఇందుకోసం విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కాలేజీలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. అదేవిధంగా కళాశాల యాజమాన్యం కూడ విద్యార్థులు రహదారి నిబంధనలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

క్విస్‌లో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభం

- పోటీపడుతున్న 126 మంది విద్యార్థులు
- 12 రాష్ట్రాల నుంచి వచ్చిన 18 బృందాలు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర మంత్రి విద్యామంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్‌సెల్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-25 ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభమైంది. 12 రాష్ట్రాల నుంచి 126 మంది ఈ హ్యాకథాన్‌లో పాల్గొంటున్నారని క్విస్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రిదేవి తెలిపారు. దేశ వ్యాప్తంగా 60 నోడల్ సెంటర్లు ఉండగా అందులో క్విస్ ఒకటిగా ఎంపికైంది. నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి కాకుండా ఉద్యోగాలు వచ్చే స్థితికి విద్యార్థులు వెళ్ళేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఇలాంటి హ్యాకథాన్‌లు నిర్వహించడం వల్ల దేశం కూడా ఎంతోగానూ ముందుకు వెళ్తుందని అభిప్రాయపడ్డారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభివృద్ధి చేయడం పట్ల క్విస్ తీసుకున్న నిర్ణయాల వల్లనే ఇలాంటి అద్భుతమైన అవకాశాలు క్విస్ కళాశాలకు దక్కుతున్నాయని తెలిపారు. నిడమానూరి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ బాచిన చెంచు ప్రసాద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం దేశాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మూడోసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమన్నారు. ఏఐసీటీఈ ఛైర్మన్ టీజీ సీతారామ్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ను పర్చువల్‌గా ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఏఐసీటీ నోడల్ సెంటర్ ఇన్‌ఛార్జీ డాక్టర్ శృతి భార్గవ చౌబే, టీసీఎస్ సీనియర్ కన్సల్టెంట్‌ప్రతాప్ కొల్లా పర్యవేక్షించారు. హ్యాకథాన్ గ్రాండ్‌ఫినాలెలో క్విస్ నోడల్ సెంటర్‌కు నాలుగు ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్స్ ఇచ్చినట్లు కన్వీనర్ డి.బుజ్జిబాబు తెలిపారు. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్, మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్‌ఆన్ మిస్‌లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటీ అంశాలపై 126 మంది పోటీపడుతున్నారని తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన 4 మంది జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పోటీల్లో గెలుపొందే వారికి మంగళవారం జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌వైవీ హనుమంతరావు, డీపీఎస్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	143, 152, 163
చికెన్ విత్ స్కిన్(కిలో)	274.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	284.00

నకిలీ బంగారంతో బురిడీ

- నలుగురు ముఠా సభ్యుల అరెస్టు
- రూ.12లక్షల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం
- పరారీలో ఐదుగురు నిందితులు

సూర్యాపేట క్రైం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నకిలీ బంగారంతో అమాయకులను బురిడీ కొట్టిస్తున్న ముఠాలోని నలుగురిని సూర్యాపేట రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన నాగేశ్వర్‌రావు, మేడి ఆదినారాయణ, యోగిరెడ్డి, పిట్ట నాగిరెడ్డి, శ్రీనివాసరావు, బాల, చంద్ర, ఖమ్మంకు చెందిన సుధాకర్, హుజూర్‌నగర్ మండలం గోవిందాపురానికి చెందిన ఇర్రి నరేష్ ముఠాగా ఏర్పడ్డారు. సుధాకర్ గత నెల 25వ తేదీన నరేష్‌కు ఫోన్ చేసి నాగేశ్వర్‌రావు వద్ద బంగారం బిస్కెట్లు ఉన్నాయని, తులం బంగారం రూ.90వేలకు విక్రయిస్తే పది శాతం కమీషన్ ఇస్తాడని తెలిపాడు. దీంతో సుధాకర్, చంద్ర, ఆదినారాయణ, శ్రీనివాసరావు, నరేష్, మరికొంతమంది బాలెంల గ్రామ శివారులోని నాగేశ్వర్‌రావు ఇంటికి వెళ్లారు. అక్కడ నాగేశ్వర్‌రావుతో పాటు అతడి సోదరుడు బాల ఉన్నారు. 10 నకిలీ బంగారం బిళ్లలు చూపించి ఒక్కొక్కటి 20 గ్రాములు ఉన్నాయని, విక్రయిస్తే పది శాతం కమీషన్ ఇస్తామని నరేష్‌కు చెప్పారు. దీంతో నరేష్ తనకు పరిచయం ఉన్న హన్మకొండకు చెందిన ఆటో డ్రైవర్ కన్నయ్యకు చెప్పాడు. తన ఆటోలో ప్రయాణించే వెంకటేశ్వర్‌రావు, లీలలు బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపటంతో ఇద్దరూ కలిసి కన్నయ్య ఆటోలో ఈ నెల 6వ తేదీన బాలెంల శివారులోని నాగేశ్వర్‌రావు ఇంటికి వచ్చారు. రూ.12లక్షలు చెల్లించి ఐదు బంగారం బిళ్లలు తీసుకున్నారు. ఆ సమయంలో సుధాకర్, ఆదినారాయణ, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, యోగిరెడ్డి, చంద్ర అక్కడే ఉన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో నగదును నరేష్ వద్ద ఉంచారు. ఇంటికి వెళ్లిన వెంకటేశ్వర్‌రావు, లీలలు తాము తీసుకున్నవి నకిలీ బంగారు బిళ్లలని గ్రహించి ఈ నెల 6వ తేదీన సూర్యాపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కొనుగోలు చేస్తామని రప్పించి తమ వద్ద ఉన్న ఐదు బంగారం బిళ్లలు విక్రయిస్తామని నరేష్ హన్మకొండలోని వెంకటేశ్వర్‌రావుకు చెప్పటంతో మరో ఇద్దరితో కలిసి సోమవారం బాలెంలకు వచ్చారు. నరేష్ వద్ద ఉంచిన రూ.12లక్షల నగదును బాలెంల ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు తేవాలని నాగేశ్వర్‌రావు సూచించటంతో డబ్బుతో అక్కడికి చేరుకున్నాడు. నాగేశ్వర్‌రావుతో పాటు చంద్ర, ఆదినారాయణ, యోగిరెడ్డి, నాగిరెడ్డి, బాల, శ్రీనివాసరావు, సుధాకర్ కలిసి నరేష్ నుంచి నగదు తీసుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో సూర్యాపేట రూరల్ పోలీసులను చూసి కొంతమంది పారిపోయారు. మేడి ఆదినారాయణ, యోగిరెడ్డి, నాగిరెడ్డి, నరేష్‌ను పోలీసులు పట్టుకుని విచారించారు. తాము నకిలీ బంగారం బిళ్లలు విక్రయించి డబ్బు సంపాదిస్తున్నామని, ఈ నెల 6వ తేదీన వెంకటేశ్వర్‌రావు, లీల వద్ద రూ.12 లక్షలు తీసుకుని నకిలీ బంగారం ఇచ్చామని అంగీకరించారు. దీంతో పోలీసులు నిందితుల నుంచి రూ.12లక్షల నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనలో నాగేశ్వర్‌రావు, బాల, సుధాకర్, శ్రీనివాసరావు, చంద్ర పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు.



విలేకర్ల సమావేశంలో నిందితులను చూపుతున్న పోలీసులు

రూ.750 కోట్లతో నగరాభివృద్ధికి ప్రతిపాదనలు

- మెప్మా అవినీతిలో ఎంతటివారైనా చర్యలు
- బీసీఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర అభివృద్ధి కోసం రూ.750 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని, అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. సోమవారం తన నివాసంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరం రూపురేఖలు మార్చి కార్పొరేట్ హోదాకు అనుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నగర సుందరీకరణ, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుతోపాటు నగర అందాల కోసం ప్రధాన కూడలిలలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సంక్రాంతి తర్వాత ట్రంక్‌రోడ్డు విస్తరణ, బీవీఎస్ హాలు రోడ్ విస్తరణ పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇప్పటికే గడిచిన ఏడాదిన్నర పాలనలోనే అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపిన దామచర్ల భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నగరానికి మరిన్ని ఆధునిక హంగులు తీసుకొస్తామని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా)లో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై విచారణ చేపట్టామన్నారు. పొదుపు సభ్యులకు న్యాయం జరిగేలా తాను ప్రత్యేక దృష్టి సారించానని తెలిపారు. సభ్యులు మోసపోకుండా ఉండేందుకు తానే స్వయంగా ముందుగానే పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి విజిలెన్స్ విచారణ కోరినట్లు తెలిపారు. అందులో భాగంగానే మెప్మా ఎండీ కార్యాలయం నుంచి ఐదుగురు సిబ్బందితో విచారణ, కలెక్టర్ ఆదేశాలతో జేసీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతునట్లు తెలిపారు. మెప్మాలో బోగస్ గ్రూపులలో భాగాస్వాములైన వారు ఎవరైనా క్షమించేది లేదని దామచర్ల తెలిపారు. నగర ప్రజలు ప్రభుత్వం కల్పించిన బీపీఎస్ (అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణ) అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారమే పనులు జరుగుతాయని ప్రజలు సహకరించాలని స్పష్టం చేశారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

జ్యోతిష్యాలయం

భారత ప్రఖ్యాత జ్యోతిష్యులు మారుతీ జోషి గారు ఎటువంటి జఠిల సమస్యలు ఉన్నా యంత్ర, మంత్రాలతో 3 రోజులలో మార్పు చూపుతారు. సంప్ర॥ నాయుడు వీధి, మార్కాపురం సెల్: 9059331096.
AJO-0268369

వర్కర్స్ కావలెను

ఒంగోలు శ్రీ వెంకటేశ్వర టెక్స్‌టైల్స్ ఏనుగుచెట్టు సెంటర్, సౌత్ స్ట్రీట్‌లోని హోల్‌సేల్ షాపు నందు వర్కర్స్‌గా పనిచేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. వెంటనే సంప్ర: 93924 51999
AJO-0268080

ఎడ్యుకేషన్

Spot Admissions by Govt AP by 12 Dec: M.Com / MA English / MSW only Rs 5000 per sem, PLNM Degree College, Cont: 9177408565
AJG-0267436

సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలు

25,487 S.S.C-GD కానిస్టేబుల్ ఉద్యోగాలు. అర్హత: 10th పాస్, వయస్సు: 18-28, ఆన్‌లైన్ ప్రారంభమైనవి. వ్రాత పరీక్ష : తెలుగు/ ఇంగ్లీష్ ఉంటుంది. స్టార్ కోచింగ్ సెంటర్ నంద్యాల, సెల్: 87908 44959 (Since:1999)
AJL- 258314

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు, పేపరు పంపిణీ విషయంలో సమస్యలు ఉన్నా సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్: 9985411484

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.
వివాహ, షష్టిపూర్తి, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగ, వ్యాపార, లీగల్ ప్రకటనలు,
శ్రద్ధాంజలి, వర్థంతి, జయంతి
మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥

ఒంగోలు : 99854 11071, 95053 05888, 97036 18694, 96525 55752, 99854 11483
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11071
గిద్దలూరు : 99859 21358


పోతవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న వేలం కేంద్ర నిర్వహణాధికారి తులసి

మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

● పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి తులసి

ఒంగోలు(రూరల్),డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఒంగోలు పొగాకు వేలంకేంద్రం రెండు నిర్వహణాధికారి జె.తులసి అన్నారు. పోతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి పెంచటం ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండప ప్రాంగణంలోనూ, జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. రైతులకు పలు రకాల మొక్కలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామరైతులు పాల్గొన్నారు.


ప్రమాణం చేస్తున్న ఎస్టీయూ నూతనకమిటీ సభ్యులు

ఎస్టీయూ నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలుకలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రోపాధ్యాయసంఘం జిల్లానూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో జరిగిన ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కే ఎర్రయ్య అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన జిల్లాకమిటీ ఎన్నికకు పి.రమణారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలకు పరిశీలకులుగా బి.శ్రీనివాసరావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా చేతల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గవిని శివశంకర్, ఆర్థిక కార్యదర్శిగా కే కృష్ణ, గౌరవాధ్యక్షుడిగా కడియాల ప్రసాద్, మహిళా విభాగం కన్వీనర్‌గా జీ శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా వేమ శేషు, చల్లా శ్రీనివాసరావు, పి.కృష్ణయ్య, పి. కొండయ్య, జి.నాగయ్యలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులను సత్కరించారు.


బాధితురాలిని పరామర్శిస్తున్న ఐద్వా ప్రతినిధులు

దళిత మహిళపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నెహ్రూ కాలనీకిచెందిన దళిత మహిళ దార్ల మాధురిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసికఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లాకార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం దాడికి గురైన బాధితరాలిని ఐద్వా ప్రతినిధులు పరామర్శించారు. ఈసందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐద్వా ప్రతినిధులు జి.ఆదిలక్ష్మి, కే రాజేశ్వరి ఉన్నారు.


స్పోర్ట్స్ డ్రస్‌తో విద్యార్థులు

దాతల సాయాన్ని అందిపుచ్చుకోవాలి

కొండపి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు దాతల సాయాన్ని అందిపుచ్చుకుని విజయాలు సాధించాలని పెదకండ్లగుంట జడ్పీస్కూల్ హెచ్‌ఎం పీఎం ఖాన్ అన్నారు. సోమవారం స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొల్లా మోహన్ రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులతోపాటు పదో తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన ముగ్గురుకి నగదును బహుమతిగా అందజేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, గ్రామ నాయకులు మల్లికార్జున, కొల్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.


త్రిగుణను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జీజేసీ విద్యార్థిని ఎంపిక

సింగరాయకొండ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక ఏఆర్‌సీఅండ్‌జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపికైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుర్రు త్రిగుణ ఇటీవల అండర్-19 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచింది. రాష్ట్ర ఎస్‌జీఎఫ్-19 బాలికల కబడ్డీ జట్టులో చోటుదక్కించుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుంది. సోమవారం కళాశాలలో నిర్వహించిన సభలో ప్రిన్సిపాల్ ఎం.సౌజన్య, పీడీ కె.శంకర్‌రావు, కోచ్ ఎ.రవికిరణ్‌కుమార్ (పీడీ), అధ్యాపక బృందం త్రిగుణను ఘనంగా సత్కరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కొండపి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కొండపి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు సీఐ సోమశేఖర్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, పొన్నలూరు ఎస్సైలు బి. ప్రేమ్‌కుమార్, రమేష్, అనుక్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

● మద్దిపాడులో జీవోల దహనం

మద్దిపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను , విత్తన వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని రైతు సంఘం నాయకుడు చుండూరు రంగారావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం నాయకులు మద్దిపాడులో విత్తన జీవోలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల కోసం కేంద్రం కాంట్రాక్టు వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చిందని, అలాకాకుండా కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. మాజీ సర్పంచ్ జజ్జర శరత్‌బాబు మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వాటిని నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. చుండూరి సుబ్బారావు మాట్లాడుతూ ఢిల్లీ రైతులు చేసిన పోరాటంపై మోదీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కనపర్తి సుబ్బారావు, చుండూరి రామాంజనేయులు, మార్నేని నాగేంద్రం, శ్రీదేవి, సీహెచ్ సుశీల, ఈదర మల్లేశ్వరి, సీహెచ్ రజని, ప్రసాదరావు, పద్మావతి, వెంకటసుబ్బయ్య, దావులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మద్దిపాడులో జీవో ప్రతులను దహనం చేస్తున్న రైతుసంఘం నేతలు, ప్రజలు

ఉలిచిలో..

ఒంగోలు(రూరల్) : కేంద్రప్రభుత్వం విత్తన ముసాయిదా బిల్లును, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఉలిచి గ్రామరైతులు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన విత్తన ముసాయిదా బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల జీవోలను ఉపసంహరించుకోవాలని ఉలిచి గ్రామంలో సోమవారం ముసాయిదా బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు చుంచు రామాంజనేయులు, మల్లికార్జున, పేరిశెట్టి శేషయ్య, చుంచు శేషయ్య, వెంకటపతి, ఆదినారాయణ, మండవ మల్లికార్జునరావు, నన్నపనేని వెంకటరావు, సుబ్బారావు, గార్లపాటి మదన్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐదు రోజుల పాటు అమ్మనబ్రోలు రైల్వేగేటు మూసివేత

నాగులుప్పలపాడు, డిశంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైల్వే గేటు, లైన్‌లు మరమ్మతుల దృష్ట్యా అమ్మనబ్రోలు గ్రామం వద్ద నాగులుప్పలపాడు - కనపర్తి రోడ్డులోని రైల్వేగేటు(218) ను ఐదురోజుల పాటు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఒంగోలు సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఎస్‌కె.హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 9న ఉదయం 8 గంటల నుంచి 13 తేదీ సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేటు మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రాపర్ల, చీర్వానుప్పలపాడు గ్రామాల నుంచి అమ్మనబ్రోలుకు వచ్చే మార్గాలలో ఉన్న రైల్వేగేట్ల ద్వారా రాకపోకలు సాగించవచ్చని తెలిపారు.

దాతలకు కలెక్టర్ సత్కారం

ఒంగోలు కలెక్టరేట్,డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలు అందించిన దాతలను కలెక్టర్ పీ రాజాబాబు సత్కరించారు. స్థానిక మీ కోసం హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి మరింతగా విరాళాలు అందించి దేశ రక్షణలో సేవలందిస్తున్న జవాన్ల కుటుంబాల పట్ల తమ ఐక్యతను తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో చిన ఓబులేశు, జిల్లాసైనిక సంక్షేమ అధికారి అబ్దుల్ రహీం తదితరులు ఉన్నారు.

రేషన్‌షాపులు విభజించాలి

మద్దిపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):మండలంలోని రేషన్ షాపులను విభజన చేసి నిరుద్యోగులకు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోవినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డులు ఎక్కువగా ఉన్న రేషన్ షాపులు విభజన చేసి నిరుద్యోగులకు కేటాయించాలని కోరారు.

దోమల నిర్మూలనకు నిరంతర కృషి

దోమల నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేస్తుందని మద్దిపాడు ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. పెద్దకొత్తపల్లి అంజయ్యనగర్‌లో దోమల నిర్మూలనకు ఏబేట్ మందును, ఇండోర్స్ పెయిన్ స్ప్రేయింగ్ నిర్వహించినట్లు మలేరియా నివారణ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకి శైలజ, పి.శ్రీనివాస రావు, ఏఎన్‌ఎం జయమణి, హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.


జంగిల్ క్లియరెన్స్ వద్ద పురుగుల కోసం వచ్చిన కొంగలు

బతుకు పోరాటం..! ఆకలి తీర్చుకునేందుకు ఆరాటం.!!

ఆయనది బతుకుదెరువు.. వాటికి బతుకు కోసం వేట.. ఒంగోలులోని స్థానిక సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద కార్పొరేషన్ ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎక్స్‌కవేటర్‌తో పిచ్చి మొక్కలను తొలగిస్తుండగా, మొక్కలు తొలిగించిన క్రమంలో వచ్చే వానపాములు, పురుగులు అరగించేందుకు కొంగలు ఆశగా కనిపెట్టుకుని ఉన్నాయి. అయితే అక్కడ జరిగే పని ఏదైనా అటు ఎక్స్‌కవేటర్ డ్రైవర్ బతుకుదెరువు కోసం పని చేస్తుండగా, కొంగలు మాత్రం బతుకు వేట కోసం గుంపుగా అక్కడ చేరడం ఇద్దరిదీ ఆకలి తీర్చుకోవడం కోసమే కావడంతో చూపరులను మరింత ఆకర్షించింది. దృశ్యం ఒక్కటే అయినా ఆ సన్నివేశం బహు వి'చిత్రం'.

\- ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)

నళినీది ఆత్మహత్యే

కేసు సెక్షన్లు మార్చిన పోలీసులు

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మైలారి నళిని మృతి కేసులో పోలీసులు సెక్షన్‌లు మార్పు చేశారు. ఆమెది అనుమానాస్పదం కాదు ఆత్మహత్యేనని తేల్చారు. ఆదివారం నగరంలోని కబాడిపాలెంలో నళిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం రిమ్స్‌లో పంచనామా నిర్వహించిన పోలీసులకు ఆమె మరణానికి కారణం ప్రేమించి వంచనకు గురిచేసిన శ్రీనివాస్ అని నళిని బంధువులు సాక్షాధారాలు చూపించారు. ఈ మేరకు ఒంగోలు టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు నళిని రక్తసంబంధీకులు ఇచ్చిన ఆధారాల మేరకు నళిని మృతికి కారణం స్థానిక మహేంద్రనగర్‌కు చెందిన శ్రీనివాస్ అని తెలిసిందని, దీంతో కేసును బీఎన్‌ఎస్ సెక్షన్ 108 , ఎస్సీఎస్టీ యాక్ట్ సెక్షన్ 3(2)5గా మార్పు చేసినట్లు సీఐ తెలిపారు.

చివరి భూములకు నీరందించేందుకు ప్రత్యేక చర్యలు

» ఎన్‌ఎస్‌పీ ఈఈ విజయలక్ష్మి

ముండ్లమూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోదేపల్లి మేజరుకు సరఫరా అవుతున్న సాగర్ జలాలు చివరి భూములకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు దర్శి డివిజన్ ఈఈ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలం లోని శంకరాపురం వద్ద సాగర్ జలాలను పరిశీలించారు. ప్రస్తుతం పమిడిపాడు బ్రాంచ్ కాలువకు(పీబీసీ) 650 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతుందన్నారు. మోదేపల్లి మేజరుకు 145 క్యూసెక్కులు సరఫరా అవుతుం దన్నారు. ప్రస్తుతం మేజరు పరిధిలోని శంకరాపురం, కొటికలపూడి, కుంకుపాడు గ్రామాలకు నీరు చేరుతుందన్నారు. మోదేపల్లి మేజరు పరిధిలో రెండు రోజుల పాటు జమ్మలమడక మైనర్‌కు, మరో రెండు రోజుల పాటు మోదేపల్లి మేజరుకు సాగునీరు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. సిబ్బంది నిత్యం మేజరు కాలువపై పర్యటిస్తున్నట్టు చెప్పారు. ఈసందర్భంగా ఈఈ విజయలక్ష్మిని శంకరాపురం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు కలసి మోదేపల్లి మేజరుకు అవసరంమేర నీరు సరఫరాచేసి మెట్ట పంటలు దక్కేవిధంగా ఆదుకోవాలన్నారు. వారం రోజుల పాటు నీరు సరఫరా చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేఈలు క్రాంతికుమార్, విజయరత్నం, తదితరు లు పాల్గొన్నారు.


మోదేపల్లి మేజరకు సరఫరా అవుతున్న సాగర్ జలాలను పరిశీలిస్తున్న ఈఈ విజయలక్ష్మి

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు

» తహసీల్దార్ వాసుదేవరావు

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు హెచ్చరించారు. మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని 305 సర్వే నెంబర్‌లోగల ప్రభుత్వ భూములను కొందరు గ్రామస్థులు ఎక్స్‌కవేటర్‌తో భూములను చదును చేస్తున్నారని సోమవారం గ్రీవెన్స్‌లో సర్పంచ్, గ్రామస్థులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే వీఆర్వో బి.కుమార్, పి.రమేష్, గ్రామ సర్వేయర్లను పంపించి ఆక్రమణలను అడ్డుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు.

అలాగే, మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ సర్వేనెంబర్ 90/217లో 2.20 ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 9.84, ఇతర సర్వే నెంబర్లలోకి వెళుతున్నదారిలో వాహనాలు వెళ్లేందుకు వీలుపడకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని గ్రామానికి చెందిన టి.నళిని, నూతంగి ఆదినారాయణ, దేవరకొండ ప్రసన్న, నాగార్జున, తిరుపాలు మాజీ సర్పంచ్ దారపనేని రాజేశ్వర రావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.


అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ వాసుదేవరావు

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెల్లూరురోడ్డులో గల బాలాజి లాడ్జిలో వెంగ బాబు(34) అనే యువకుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడు. ఎఎస్ఐ షేక్ జిలానిబాషా తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కడియంపాడు గ్రామానికి చెందిన సుంకే వెంగబాబు అనే యువకుడు బెంగుళూరులో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఆదివారం రాత్రి లాడ్జిలో రూం తీసుకొన్నాడు. సోమవారం ఉదయం రూంలో ని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిఉన్నట్లు లాడ్జి ఓనరు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వరనాయక్, ఏఎస్ఐ షేక్ జిలానిబాషా లాడ్జి వద్దకువెళ్లి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుని కుటుంబసభ్యుడు సుంకే వెంగయ్య ఫిర్యాదు మేరకు లాడ్జి గది తలుపులు పగులకొట్టి మృతుని బంధువుల సమక్షంలో శవపంచనామా చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కనిగిరి ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్లు ఏఎస్ఐ జిలానిబాషా తెలిపారు.

బైకును ఢీకొట్టిన ట్రాక్టర్

పీసీపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతవరంలో సోమవారం ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో బైకిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. అదేవేగంతో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడను ఢీకొట్టడంతో కూలిపోయింది. ఆసమయంలో అక్కడ విద్యార్థులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నేరేడుపల్లి గ్రామానికి చెందిన దేవేంద్ర ద్విచక్ర వాహనంపై అగ్రహారం వైపు వెళ్తున్నాడు. పోతవరం పాఠశాల దగ్గరకు వచ్చేసరికి జంగాలపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనేవ్యక్తి ట్రాక్టర్ నడుపుకుంటూ నేరేడుపల్లి వైపు వస్తున్నాడు. పోతవరం పాఠశాల మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న దేవేంద్ర బైకును ఢీకొట్టింది. ఈక్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పాఠశాల ప్రహరీగోడను ఢీకొట్టడంతో కూలిపోయింది. బైకు నడుపుతున్న దేవేంద్రకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.


బైకును ఢీకొట్టి పాఠశాల ప్రహరీపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్



కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వేస్తున్న రంగుల లైన్లు

నగర అభివృద్ధిలో మరో అడుగు

● ప్రమాదాల నివారణకు కార్పొరేషన్ చర్యలు
● రహదారులపై గుంతలు పూడ్చివేత, సిగ్నల్స్ వద్ద లైన్లు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర అభివృద్ధిలో మరో అడుగు ముందుకుపడింది. నగర అందాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతుండగా, తాజాగా నగరంలో గోతులమయంగా ఉన్న రహదారులలో గుంతలు పూడ్చి ముస్తాబు చేశారు. వాటితోపాటు నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రధాన సెంటర్‌లలో సిగ్నల్స్ వద్ద లైన్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈనెలాఖరు నాటికి నగరంలో ఎక్కడ కూడా రహదారులలో గుంతలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనరు కే. వెంకటేశ్వరరావు తెలిపారు.

గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పెంపుపై మాగుంట ప్రశ్న

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతమహిళల ఆర్థిక, అక్షరాస్యత పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నివేశన్ దీదీ కార్యక్రమ లక్ష్యాలు, శిక్షణా కార్యక్రమాలు, ప్రైవేటు సంస్థల సహకారం, సాధించిన ప్రగతి తదితర అంశాలపై మాగుంట మాట్లాడారు. దీనిపై కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి హర్ష్ మల్హోత్రా సమాధానం ఇస్తూ వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఆర్థిక నిర్ణయాలు, మోసాల నివారణ, డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు, పెట్టుబడులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నివేశన్‌దీదీ-2 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 4న ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల కోసం మహిళలే నిర్వహిస్తారన్నారు. అంగన్‌వాడీ సెంటర్లు, స్వయం సహాయక బృందాల సెంటర్లు, పంచాయతీలు, మహిళా మండళ్లలో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రెండు దశల్లో కార్యక్రమాలు జరగ్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 163 కార్యక్రమాలు జరిగాయని మాగుంట ప్రశ్నకు కేంద్రమంత్రి వివరణ ఇచ్చారు.

ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కరిచేటి


కరిచేటి హనుమంతరావు

చీమకుర్తి,డిసెంబర్8(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్ ఖోఖో అసోసియేషన్ రాష్ట ప్రధానకార్యదర్శిగా కరిచేటి హనుమంతరావు ఎన్నికకావటం పట్ల సోమవారం పలువురు అభినందనలు తెలిపారు.చీమకుర్తి మండలం ఆర్ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా హనుమంతరావు విధులు నిర్వర్తిస్తున్నారు. మైనంపాడు స్వగ్రామం. గత దశాబ్దకాలంకు పైగా ఖోఖో క్రీడాభివృద్ధికి హనుమంతరావు విశేషమైన సేవలు అందించారు.జిల్లా నుంచి ఉత్తమ ఖోఖో క్రీడాకారులను తీర్చిదిద్ది వారిని జాతీయస్థాయిలో రాణించేలా హనుమంతరావు తర్ఫీదు ఇచ్చారు.ఈ సేవలన్నింటిని గుర్తించిన అసోసియేషన్ ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా హనుమంతరావును పలువురు అభినందించారు.

మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి జైలు

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తు న్యాయాధికారి సోమవారం తీర్పు ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని స్థానిక కోర్టులో హాజరు పరిచినట్లు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు. వారికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రహదారి నిబంధనలు పాటించాలని కోరారు. మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం వాహన చోదన చేయాలని సీఐ హితవు పలికారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోటార్ సైకిలిస్టు మృతి

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోటార్ సైకిలిస్టు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. టంగుటూరు మండలం మర్లపాడుకు చెందిన నాయుడు వెంకటరావు (55) చీమకుర్తిలోని గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రాత్రి విధులు నిర్వహించి ఆదివారం ఉదయం ఇంటికి వెళుతుండగా స్థానిక మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద వెనుక నుంచి స్కూటీపై వస్తున్న వారు ఢీకొట్టారు. దీంతో వెంకటరావు తలకు బలమైన గాయం అయింది. ఈమేరకు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి


నారాయణస్వామి (ఫైల్)

దొనకొండ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): డివైడర్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. ఈఘటన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం వద్ద చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. మండలంలోని వెంకటాపురం పంచాయతీలోని బాపనపల్లి గ్రామ టీడీపీ నాయకుడు పత్తి గురవయ్య కుమారుడు నారాయణస్వామి (30)హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నా డు. నారాయణస్వామి మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఇబ్రహీంపట్నం వద్ద జరిగే క్రికెట్ మ్యాచ్ చూ సేందుకు శనివారం కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి సమయంలో కుక్కను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో నారాయణస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. సోమవారం ఉదయం స్వగ్రామమైన బాపనపల్లికి నారాయణస్వామి మృతదేహాన్ని తీసుకొచ్చారు. టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మండల అధ్యక్షుడు మోడి ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు వైకే చౌదరి, తోటా వెంకటేశ్వర్లు తదితరులు నారాయణస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ లలిత్‌సాగర్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, రెండేళ్ల కుమార్తె ఉన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు

పీసీపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేదుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో జీవీ కృష్ణారావు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి సోమవారం ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించారు. ట్యాంకు అడుగు భాగాన్ని పరిశీ లించిన అధికారులు దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించా రు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ట్యాంకుల పరిశుభ్రత ద్వారా గ్రామప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించవచ్చున న్నారు. తద్వారా ప్రజలు వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు రామయ్య, ప్రతాప్ రెడ్డి, సత్తిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కనిగిరిలో ఈనెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్విని యోగం చేసుకోవాలని జూనియర్ సివిల్‌కోర్టు న్యాయాధికారి రూపశ్రీ అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో సోమవారం న్యాయవాదులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు అవగాహన కల్పించాలన్నారు. వాది, ప్రతివాదులకు లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించేవిధంగా తగు సూచనలు చేయాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి


మృతి చెందిన చిన్నఏసులు

పెద్దదోర్నాల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం వెలుగుచూసింది. ఈ సంఘటన మండలంలోని అయినముక్కల గ్రామం సమీపంలోని పొలాల పక్కన జరిగింది. మృతుడు అయినముక్కల గ్రామానికి చెందిన దర్శనం చిన్న ఏసులు(56)గా గుర్తించారు. మృతుడు చేతికి అందే ఎత్తున ఉన్న చిల్లచెట్టుకు తాడుతో వేలాడుతూ ఉండటంతో ఆత్మహత్య కాదని కుటుంబసభ్యులు అనుమానిస్తున్నారు. మృతి సమాచారంతో ఎర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్, ఎస్సై మహేశ్ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు


పెద్దదోర్నాల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : బైక్ వేగం అదుపుకాక బోల్తాపడిన ఘటనలో యువకుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం శ్రీశైలం ఘాట్ రోడ్డులో చింతల సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎర్రగొండపాలెం మండలం అమానుగుడిపాడు గ్రామానికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం.. వెంకటేశ్వర్లు, స్నేహితుడు సురేష్‌లు మోటారుసైకిలుపై శ్రీశైలం వెళ్తుండగా చింతల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలకు దారివ్వబోయి వేగం అదుపుకాక కిందపడ్డారు. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లుకు గాయాలు కాగా సురేష్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. వెంటనే 108కి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్‌లో క్షతగాత్రున్ని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్సలు నిర్వహించారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు


పోలీస్ స్టేషన్‌లో మట్టి ట్రాక్టర్

రాచర్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మార్కాపురం మైనింగ్ ఇన్చార్జి ఏడిబోయళ్ల పోలిరెడ్డి హెచ్చరించారు. మండలంలోని జి. కొత్తపల్లిలో అక్రమ మట్టి తోలకాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులు ఈ విషయాన్ని మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వారు వెంటనే వాహనాలను అదుపులోకి తీసుకొని రాచర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వెంకటేశ్వర్లుకు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి


ఏఎస్సై వెంకటేశ్వర్లు

రాచర్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాచర్ల పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కొప్పుల వెంకటేశ్వర్లు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి పొందారు. ఈయన కొండపిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ నాలుగు నెలల క్రితం బదిలీల్లో భాగంగా రాచర్ల హెడ్ కానిస్టేబుల్‌గా వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఆయనకు ఉన్నత అధికారులు ఉద్యోగోన్నతి కల్పించి రాచర్ల స్టేషన్‌లోనే బాధ్యతలు అప్పగించారు. సోమవారం ఆయన ఏఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు. స్థానిక పోలీసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

గ్రీవెన్స్‌కు రెండు దరఖాస్తులు

రాచర్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమానికి గ్రీవెన్స్ సెల్) రెండు దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు తెలిపారు. భూమి కొలతలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని విచారణ జరిపి సమస్య పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

జిల్లా ఏర్పాటుతోనే మార్కాపురం ప్రాంతం సమగ్రాభివృద్ధి

వైసీపీ పాలకుల వివక్షతోనే నిలిచిన అభివృద్ధి

ఉనికి కోసమే కోటి సంతకాలు

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి


కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఏర్పాటుతో మార్కాపురం ప్రాంతం సమగ్రాభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞత తెలుపుతూ సోమవారం రాత్రి స్థానిక 15వ వార్డులో పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ముందుగా ఆ వార్డు పరిధిలోని మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్టును 2026లోపు పూర్తి కానుందని చెప్పారు. వెలిగొండ ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో రిలయన్స్ సంస్థ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. దీనిద్వారా రైతులకు, యువతకు ఉపాధి మెరుగవుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మార్కాపురం ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. అప్పట్లోనే మార్కాపురం జిల్లా ఇచ్చేందుకు అవకాశం ఉన్నా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఉనికి కోసమే సంతకాలు సేకరణ చేపట్టారని చెప్పారు. పలు ప్రజాసంఘాలతో కలిసి తాను 65 రోజులపాటు దీక్షలు చేస్తే వైసీపీ నేతలు ఎన్నో నిర్బంధాలకు గురిచేశారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే అప్పట్లో జాతికి అంకితం చేసిన ఘనుడు జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోల్ మేనేజ్‌మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు, టీడీపీ నాయకులు కొప్పుల శ్రీనివాసులు, పఠాన్ హుసేన్‌ఖాన్, సయ్యద్ గఫార్, కౌన్సిలర్ షేక్ చిన్నషెక్షావలి, బాబీ, సాగర్ పాల్గొన్నారు.

ఇక అభివృద్ధి పరుగులే


కుంచేపల్లిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

పొదిలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి పరుగులు పెడుతుందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనీల్ చెప్పారు. సోమవారం మండలంలోని కుంచేపల్లి ఎస్సీకాలనీలో గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకస్థానం కల్పిస్తూ పాలనను ముందుకు సాగిస్తున్నారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి మహిళలు పెద్దఎత్తున పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దోర్నాల అంజిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీత, మాదిరెడ్డిపాలెం సొసైటీ చైర్మన్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు రసూల్, శివాలయం మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఖుద్దూస్, కాలేషా, ఖీశం, మునిశ్రీను, తానికొండ వెంకట్రావు, యాసిన్, జ్యోతి మల్లికార్జున్ పాల్గొన్నారు.

దర్శిని మార్కాపురం జిల్లాలో కలపాలని సంతకాల సేకరణ


సంతకాల సేకరణ చేస్తున్న వేదిక నాయకులు

మార్కాపురం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : నూతనంగా ఏర్పడబోయే మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని కూడా కలపాలని విద్యావంతులు, మేధావుల వేదిక నాయకులు సోమవారం సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొని సంతకాలు చేశారు. అనంతరం వినతిపత్రాన్ని కోర్టు సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు చేసినా పెద్దగా ఉపయోగం లేదన్నారు. ప్రధానంగా సాగర్ నీటితో పూర్తిగా అభివృద్ధి చెందిన దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు మండలాలు, పారిశ్రామిక అభివృద్ధి చెందేందుకు విస్తారంగా ప్రభుత్వ భూములున్న దొనకొండ మండలాలను మార్కాపురం జిల్లాలో కలపకుంటే ప్రయోజనం శూన్యమన్నారు.

ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు ఈద చెన్నయ్య, డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, దేవిరెడ్డి నాగేంద్రుడు, ఓరుగంటి మల్లిక్, బాషా, డాక్టర్ బాబు, నారాయణరెడ్డి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా 18న ధర్నా


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణ

మార్కాపురం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన కాలేజీ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ చెప్పారు. స్థానిక పూలసుబ్బయ్య శాంతి సంఘ భవనంలో సోమవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి మరింత సేవలందించాల్సిన పాలకవర్గాలు ప్రభుత్వ ఆధీనంలోని మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ప్రైవేటు సంస్థలకు వెళితే పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన మార్కాపురం ప్రాంతంలో మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గాన్ని, కర్నూలు జిల్లాలోని శ్రీశైలం మండలాన్ని కలపాలని ఈ నెల 15వ తేదీన కలెక్టర్‌కు సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు అందె నాసరయ్య, ఎస్‌కె ఖాశిం, కె.రామకృష్ణ, ఎస్‌కె యాసిన్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

పొదిలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పొదిలి పీడీసీసీ బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతోపాటు వేతన సవరణ 2019 అమలు చేయాలని కోరారు. డీఎస్ఎఫ్ విధానంలో జీతభత్యాలు చెల్లించాలని, జీవో నెంబర్ 36ను ఆరేళ్ల క్రితం జారీ చేశారని దాన్ని వెంటనే అమలు చేయాలని, ఆరోగ్యబీమ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చినారికట్ల, ఉప్పలపాడు, ఎంపీ పాలెం సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు బంతిపూల మొక్కల నారు పంపిణీ

పొదిలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పొగాకు పంటలో ఆశించే పలురకాల పురుగులు, తెగుళ్లను నివారించేందుకు చేను చుట్టూ పూలమొక్కలు నాటాలని, అందులో భాగంగా బంతిపూల మొక్కల నారును పంపిణీ చేస్తున్నామని వేలం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్ చెప్పారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రైతులు బోర్డు నిర్దేశించిన మేరకు పొగాకు సాగు చేయాలన్నారు. ఆరోగ్యవంతమైన నారును ఎంచుకోవడంతోపాటు గుర్తింపులేని పురుగు మందులను వాడకూడదని చెప్పారు. ఆకుల రెలుపుల సమయంలో పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. పంటలో కాండం తొలిచే పురుగు, లద్దెపురుగుల ఉధృతిని తెలుసుకునేందుకు ఎరపంటగా చేను చుట్టూ బంతిపూలతోపాటు పలురకాల మొక్కలు నాటాలని సూచించారు. ఆ మేరకు రైతులకు బంతినారును ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతి చేను చుట్టూ ఏదో ఒక రకం పూలమొక్కలు నాటి తెగుళ్లనుంచి విముక్తి పొందాలని సూచించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

రాచర్ల, డిసెబరు 8 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల పట్టణానికి చెందిన అమరావతి నేత్రాలయ వైద్య బృందం వారిచే, మండలంలోని అనుములవీడు గ్రామ సచివాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ పల్నాటి లతీఫ్ తెలిపారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ అమరావతి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తారని వివరించారు. పరీక్షలకు వచ్చే వారు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


ఎస్సై నాగరాజు

కొమరోలు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సైబర్ మోసాలపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొమరోలు ఎస్సై జె.నాగరాజు చెప్పారు. పోలీసులు వీడియో కాల్స్ ద్వారా విచారణ చేయడం, వీడియో కాల్స్ ద్వారా డబ్బు, వ్యక్తిగత వివరాలు సేకరించబోరని తెలిపారు. డిజిటల్ అరెస్టు అనేది లేనేలేదని అలాంటి కాల్స్ వచ్చినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. ప్రజలు మోసాల బారినపడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు పలుమార్లు సూచించారని ఎస్సై తెలిపారు.

పొదిలిలో పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు


చదును చేయకముందు

పొదిలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి చెప్పారు. సోమవారం కార్యాలయ ఆవరణలో ఉన్న 50 సెంట్ల స్థలంలో గతంలో చెట్లు, ప్రైవేటు వాహనాలు నిలపడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. అంత స్థలం ఉన్నా ప్రభుత్వ అధికారులు ఖాళీగా వదిలేశారు. కమిషనర్ స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. స్పందించిన ఆయన పరిసరాలను శుభ్రపరిచి మట్టి తోలించాలని ఆదేశించడంతో సోమవారం ఆ పనులు పూర్తి చేశారు. పార్క్ ఏర్పాటులో పలువురు స్వచ్ఛందంగా సహాయసహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో భయానకంగా ఉన్న ఆప్రాంత ప్రస్తుతం చెట్లు తొలగించి శుభ్రం చేయడం కమిషనర్ పనితీరును పలువురు ప్రజలు మెచ్చుకున్నారు.


ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చదును చేసిన తరువాత

అవీఇవీ

అక్రమ నిర్మాణాలు నిలిపివేత



అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దేవదాయశాఖ అధికారులు

పొదిలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పొదిలమ్మ దేవాలయానికి సంబంధించిన స్థలంలో సాగిస్తున్న అక్రమ నిర్మాణాలను సోమవారం ఈవో నర్రా నారాయణరెడ్డి తన సిబ్బందితో వెళ్లి నిలిపివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవదాయశాఖ స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని, అలా చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మిగిలిన అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని, వారి ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని చెప్పారు.

ఉత్తమ సేవలకు సత్కారం


మాజీ సైనికులను సత్కరిస్తున్న కలెక్టర్ రాజాబాబు, డీఆర్వో ఓబులేశు

రాచర్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఉత్తమ సేవలు అందించిన మాజీ సైనికుల సంఘ సభ్యులను కలెక్టర్ రాజాబాబు సత్కరించారు. ఫ్లాగ్ డే సందర్భంగా మాజీ సైనికులు సోమవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి మాజీ సైనికుల కుటుంబాలకు, మాజీ సైనికులకు వారు చేసిన సేవలను వివరించారు. స్పందించిన కలెక్టర్ మాజీ సైనికుల సంఘం సభ్యులను సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. వారిలో మాజీ సైనికులు కెప్టెన్ అంకన్న, లెఫ్టనెంట్ ఓబులేసు, సుబేదార్ మేజర్ కోటారెడ్డి, సుబేదార్ మేజర్ శెట్లం వేణుగోపాల్ నాయక్, సంగతాల ప్రసాద్, ఎస్ పోలయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ డీఆర్వో జెడ్ఎస్‌డబ్ల్యూవోతో పాటు గిద్దలూరు జేఏసీ సభ్యులు శ్రీనివాసులు, కేపీ వెంకటేశ్వర్లు, జీ అంకన్న(డీలర్) పాల్గొన్నారు.

ప్రతిభ చూపితేనే ఉన్నత స్థాయికి...


విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రతిభ చూపితేనే ఉన్నత స్థాయికి వెళ్లవచ్చని పలువురు వక్తలు చెప్పారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయం ఆవరణలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జె.జోసిక, ప్రేమ్‌స్వరూప్, ఏంజల్ మొదటి 3 స్థానాల్లో నిలవగా మేఘన కన్సొలేషన్ బహుమతిని గెలుచుకున్నది. ఈకార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వరూపారెడ్డి, గ్రంథపాలకురాలు ప్రసన్నకుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కిశోర్, కార్యదర్శి ఫరూక్, వివిధ సంస్థల ప్రతినిధులు ఖాజావలి, కంచర్ల కోటయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఖురాన్ కంఠస్త పోటీల్లోని విజేతలకు బహుమతులు


సర్టిఫికెట్లు అందుకుంటున్న విద్యార్థులు

గిద్దలూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని షాదీఖానాలో 12 ఏళ్లలోపు బాలబాలికలకు యునైటెడ్ ఫోరం ఫర్ ఖురానిక్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో ఖురాన్ కంఠస్త పోటీల ప్రీ క్వార్టర్ ఫైనల్స్ నిర్వహించారు. 75 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన ఐదుగురు విజేతలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి క్వార్టర్ ఫైనల్స్ కోసం పంపిస్తామని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న బాలబాలికలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో జమాయతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు మహ్మద్ ఫాజిల్, మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్‌రఫీక్, వివిధ మసీదు కమిటీల ప్రతినిధులు అబ్దుల్ హక్, మహమ్మద్ అలీ, మహమ్మద్ ఉస్మాన్ పాల్గొన్నారు.

సాయుధ దళాల నిధుల సేకరణ చెక్కు అందజేత


రూ.58వేల చెక్కును ఒంగోలు లెఫ్టినెంట్ కల్నల్‌కు అందజేస్తున్న మాజీ సైనికులు

కంభం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సాయుధ దళాల పతాక నిధికి రూ.58వేల చెక్‌ను ఒంగోలులో లెఫ్టినెంట్ కల్నల్ అబ్దుల్ రహీంకు అందజేసినట్లు మండల మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు షెట్లం వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ పదేళ్ల నుంచి జిల్లాలోని మాజీ సైనికుల సంఘాల్లో అత్యధిక స్థాయిలో నిధులు సేకరించడంలో మండల మాజీ సైనికుల సంఘం మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైనిక అధికారులు కంభం కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం ఉపాధ్యక్షుడు అంకయ్యగౌడ్, కార్యదర్శి సీహెచ్ పుల్లయ్య, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, పోలయ్య పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కంభం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్నకంభం గ్రామంలో గంటా కిరణ్, అతని బాబాయ్ జయరావుపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన ఆరవీటి శ్రీనివాసులు, అతని తల్లి వీరలక్ష్మమ్మలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో కిరణ్ కుమార్‌కు చెందిన వ్యవసాయ భూమి కొనుగోలు చేసిన విషయంలో బకాయి డబ్బులు అడిగేందుకు వెళ్లిన కిరణ్ కుమార్‌పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడమేగాక కులం పేరుతో దూషించడంతో పోలీసులు ఆరవీటి శ్రీనివాసులు, తల్లి వీరలక్ష్మమ్మలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి సాయం

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని దకిణ బొట్లగూడూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దొడ్డోజి బ్రహ్మయ్య(52) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధానకార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి బాధిత కుటుంబసభ్యులు సుబ్బాచారి, గోవిందమ్మకు తన వంతుగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జ్ కోటపాటి గోపాల్, అవులూరి మురళి శ్రీనివాసరావు, వడ్డమూడి ఈశ్వరమ్మ, చందలూరి తిరుపాలు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని వేములబండ ఎస్సీ కాలనీకి చెందిన కోనంకి జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు దిరిశాల శ్రీనివాసరావు సోమవారం జయశ్రీ మామ పేతురుకు రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందజే శారు. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కంచుమాటి ఏడుకొండలు, కోనంకి ఇస్సాక్, కోనంకి శ్రీను, నాగేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: మండలంలోని లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గొల్లపల్లి శేషయ్య(46) గుండెపోటుతో చెన్నైలోని వైద్యశాలలో చికిత్సపొందుతూ మృతి చెందారు. మృతుని భార్య ఎలిశమ్మ రోజువారి కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర ఆదేశాలతో వీఎస్ఆర్ మైన్స్ అండ్ మినరల్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు సన్నిహితులు మన్నెం వెంకటస్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిశెట్టి రవిశంకర్, గిడ్డయ్యయాదవ్, కావిటి సుబ్బ య్య, సయ్యద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీనరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంకృషి సేవా సంస్థ తరుపున కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీమాన్య స్టడీ మెటీరియల్‌ను సోమవారం అందజేశారు. ఈసందర్భంగా షేక్ నాయబ్‌రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పేట తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెదఉల్లగల్లులో ఇంటింటి సర్వే

ముండ్లమూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదఉల్లగల్లులో సోమవారం ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. జ్వర పీడితులుగాని, జలుబు, దగ్గు, ఆయాసంతో బాధపడుతున్న వారిని గుర్తించటంతో పాటు నివాస ప్రాంతాల్లో అపరిశుభ్రతగా ఉంటే వెంటనే బ్లీచింగ్ పౌడర్, ఎబేట్ చల్లించే కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో దర్శి యూనిట్ మలేరియా అధికారి బసవారెడ్డి, సూపర్‌వైజర్ సుబ్బారావు, ఏఎన్‌ఎం నూర్జాన్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సురక్షితమైన తాగునీరు అందించాలి

ముండ్లమూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రక్షిత మంచినీటి ట్యాంకుల ద్వారా ప్రజలకు సురక్షిత మైన తాగునీరు అందించాలని ఎంపీడీవో ఎం.శ్రీదేవి అన్నారు. జలవారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని మారెళ్ళ గ్రామాన్ని సందర్శించారు. ముందుగా రక్షిత మంచి నీటి ట్యాంకును పరిశీలించారు. అనంతరం గుండ్లకమ్మ నది నుంచి సరఫరా అవుతున్న పైపులైన్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వారానికి రెండు సార్లు ట్యాంకులో బ్లీచింగ్ చల్లాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీఈవో ఆర్.జనార్దన్, ఏ.హనుమాన్ బాబు, పరమేశ్వరి, సుంకర రామవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో తప్పులను సరిదిద్దాలి

తాళ్లూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో శివరాంపురం గ్రామంలో నిర్వహించిన రీసర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దాలని శివరాంపురం గ్రామస్థులు కోరారు. తప్పులను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని శివరాంపురం గ్రామస్థులు నారిపెద్ది కల్యాణ్ చక్రవర్తి, నారిపెద్ది వెంకటేశ్వర్లు, వీరాపయ్య, ఎన్.గోపాల్‌రావు సోమవారం ఒంగోలులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రీసర్వే సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన గ్రామసభలో 129 దరఖాస్తులు అందజేయగా పరిష్కారం కాలేదని తెలిపారు.

భూసమస్యల పరిష్కారానికి చర్యలు

కనిగిరి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): భూసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ జయలక్ష్మి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ భూములు, వాగు, కొండ పోరంబోకు, చెరువు అలుగు వాగు భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూసమస్యలపై అందిన వినతులను నిర్ణీత కాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కాగా, ఆర్డీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో 8 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటిని పరిశీలించి త్వరతిగతిన పరిష్కరిస్తామని ఆర్డీవో తెలిపారు.

రహదారులు.. గోతులమయం

» ఇబ్బందులు పడుతున్న ప్రజలు

» మరమ్మతుల గురించి పట్టించుకోని అధికారులు



కొత్తపల్లి వద్ద రోడ్డుపై ఏర్పడిన గోతులు

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలో పలురోడ్లు గోతులమయమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు దారుణంగా తయారయ్యాయి. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతుల గురించి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు పడుతున్న బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయి. ప్రధానంగా పామూరు - సీఎస్‌పురం రోడ్డు అధ్వానంగా ఉంది. ఈమార్గంలో కొత్తపల్లి గ్రామం వద్ద గోతులు పడ్డాయి. నిత్యం వందలాది వాహనాలు ఈమార్గంలో పామూరు, సీఎస్‌పురంలో రాకపోకలు సాగుతుంటాయి. సీఎస్‌పురం మండలంలో జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులకు పామూరు నుంచి భారీ లోడుతో టిప్పర్లు తిరుగుతుండటంతో అడుగడుగుకు గోతులుపడ్డాయి. అలాగే, పామూరు- కందుకూరు మార్గంలో నుచ్చుపొద గ్రామం వరకు ఉన్న సింగిల్ రోడ్డులో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈరోడ్డులో ఇరువైపులా మార్జిన్లు గోతులమయమయ్యాయి. మరమ్మతుల గురించి సంబంధిత అధకారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పామూరు- నెల్లూరు ఆర్అండ్‌బీ రోడ్డు బైపాస్ వరకు సింగిల్ రోడ్డు కావడంతో మార్జిన్‌లు ప్రమాదకరంగా తయారయ్యాయి. మార్జిన్‌ల వద్ద ద్విచక్ర, ఆటో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈరోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ప్రభుత్వం నుంచి రూ.2 కోట్ల 80 లక్షలు మంజూరు చేయించారు. కాగా, జాతీ య రహదారిలో బైపాస్‌లు నిర్మించిన చోట గ్రామాలకు అనుసంధానిస్తూ ఉన్న మార్గాల అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేసింది.

సీఎస్‌పురం మండలంలో ఏ.కొత్తపల్లి, అయ్యాలూరివారిపల్లి, డీజీపేట, సీఎస్‌పురం పరిధిలో 11కి.మీ మేర తారు రోడ్డు నిర్మాణానికి రూ.11 కోట్లు, పామూరు మండలం దూబగుంట బైపాస్ నుంచి కందుకూరు రోడ్డు మీదుగా నుచ్చుపొద వరకు 7కి.మీ రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరయ్యాయి. త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయమైన రోడ్డు మార్జిన్లు

చివరి భూములకు నీరందించేందుకు ప్రత్యేక చర్యలు

» ఎన్ఎస్‌పీ ఈఈ విజయలక్ష్మి

ముండ్లమూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోదేపల్లి మేజరుకు సరఫరా అవుతున్న సాగర్ జలాలు చివరి భూములకు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు దర్శి డివిజన్ ఈఈ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని శంకరాపురం వద్ద సాగర్ జలాలను పరిశీలించారు. ప్రస్తుతం పమిడిపాడు బ్రాంచ్ కాలువకు(పీబీసీ) 650 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతుందన్నారు. మోదేపల్లి మేజరుకు 145 క్యూసెక్కులు సరఫరా అవుతుందన్నారు. ప్రస్తుతం మేజరు పరిధిలోని శంకరాపురం, కొటికలపూడి, కుంకుపాడు గ్రామాలకు నీరు చేరుతుందన్నారు. మోదేపల్లి మేజరు పరిధిలో రెండురోజుల పాటు జమ్మలమడక మైనర్‌కు, మరో రెండు రోజుల పాటు మోదేపల్లి మేజరుకు సాగునీరు సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. సిబ్బంది నిత్యం మేజరు కాలువపై పర్యటిస్తున్నట్టు చెప్పారు. ఈసందర్భంగా ఈఈ విజయలక్ష్మిని శంకరాపురం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు కలసి మోదేపల్లి మేజరుకు అవసరంమేర నీరు సరఫరాచేసి మెట్ట పంటలు దక్కేవిధంగా ఆదుకోవాలన్నారు. వారం రోజుల పాటు నీరు సరఫరా చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేఈలు క్రాంతికుమార్, విజయరత్నం, తదితరులు పాల్గొన్నారు.



మోదేపల్లి మేజరకు సరఫరా అవుతున్న సాగర్ జలాలను పరిశీలిస్తున్న ఈఈ విజయలక్ష్మి

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు

» తహసీల్దార్ వాసుదేవరావు

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు హెచ్చరించారు. మండలంలోని వగ్గంపల్లి గ్రామంలోని 305 సర్వే నెంబర్‌లోగల ప్రభుత్వ భూములను కొందరు గ్రామస్థులు ఎక్స్‌కవేటర్‌తో భూములను చదును చేస్తున్నారని సోమవారం గ్రీవెన్స్‌లో సర్పంచ్, గ్రామస్థులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే వీఆర్వో బి.కుమార్, పి.రమేష్, గ్రామ సర్వేయర్లను పంపించి ఆక్రమణలను అడ్డుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొచ్చారు.

అలాగే, మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ సర్వేనెంబర్ 90/217లో 2.20 ఎకరాల విస్తీర్ణంలో సర్వే నెంబర్ 9.84, ఇతర సర్వే నెంబర్లలోకి వెళుతున్నదారిలో వాహనాలు వెళ్లేందుకు వీలుపడకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని గ్రామానికి చెందిన టి.నళిని, నూతంగి ఆదినారాయణ, దేవరకొండ ప్రసన్న, నాగార్జున, తిరుపాలు మాజీ సర్పంచ్ దారపనేని రాజేశ్వరరావు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ వాసుదేవరావు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయాధికారి రూపశ్రీ

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కనిగిరిలో ఈనెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్విని యోగం చేసుకోవాలని జూనియర్ సివిల్‌కోర్టు న్యాయాధికారి రూపశ్రీ అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో సోమవారం న్యాయవాదులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు అవగాహన కల్పించాలన్నారు. వాది, ప్రతివాదులకు లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించేవిధంగా తగు సూచనలు చేయాలన్నారు. సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంకులకు సంబంధించిన కేసులను పరిష్కరించుకునే విధంగా న్యాయవాదులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

» పట్టించుకోని అధికారులు

తాళ్లూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీలో రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాళ్లూరు నుంచి గ్రామంలోకివెళ్లే హరిదాస్ కాలనీ సమీపాన మురుగునీరు ఆర్అండ్‌బీ రోడ్డుపై ప్రవహిస్తుంది. కాలనీలోని మురుగు నీరు కాలువ గుండా వచ్చి దారంవారిపాలెం, తాళ్లూరు వెళ్లే మార్గాల జంక్షన్‌లోగల చప్టాలోకి చేరుతుంది. చప్టా నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. కాలనీలోని కాలువ ద్వారా వచ్చే మురుగు నీరు ఈకల్వర్టు కింద కాలువద్వారా గ్రామ శివారుకు చేరుతుంది. అయితే, గత కొంత కాలంగా కల్వర్టు పూర్తిగా పూడిపోయి మురుగునీరు బయటకు వస్తుంది. దీంతో మురుగు నీరు ఆర్అండ్‌బీ రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ప్రజలకు అసౌకర్యంగా మారింది. దేవాలయం ముందుగుండా మురుగునీరు ప్రవహిస్తుండటంతో భక్తులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ స్పందించి మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



తూర్పుగంగవరంలోని హరిదాస్ కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు



రహదారులను కమ్మేసిన పొగ మంచు

ముండ్లమూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలో రహదారులను మంచు కమ్మేసింది. సోమవారం తెల్లవారు జాము నుంచి దట్టంగా పొగమంచుతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడలేదు. దీంతో ఉదయం పది గంటల వరకు వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. అద్దంకి - దర్శి ప్రధాన రహదారితో పాటు మండలంలోని పలుగ్రామాలకు వెళ్లే రహదారులను మంచు కమ్మేయడంతో వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లారు. మరికొందరు రోడ్ల పక్కన వాహనాలను నిలుపుకొని మంచు తగ్గినతర్వాత వెళ్లారు.

అద్దంకి - దర్శి రహదారిని కమ్మేసిన పొగ మంచు

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



నారాయణస్వామి (ఫైల్)

దొనకొండ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): డివైడర్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. ఈఘటన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం వద్ద చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. మండలంలోని వెంకటాపురం పంచాయతీలోని బాపనపల్లి గ్రామ టీడీపీ నాయకుడు పత్తి గురవయ్య కుమారుడు నారాయణస్వామి (30)హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. నారాయణస్వామి మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఇబ్రహీంపట్నం వద్ద జరిగే క్రికెట్ మ్యాచ్ చూసేందుకు శనివారం కారులో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో అర్ధరాత్రి సమయంలో కుక్కను తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈప్రమాదంలో నారాయణస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. సోమవారం ఉదయం స్వగ్రామమైన బాపనపల్లికి నారాయణస్వామి మృతదేహాన్ని తీసుకొచ్చారు. టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మండల అధ్యక్షుడు మోడి ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు వైకే చౌదరి, తోటా వెంకటేశ్వర్లు తదితరులు నారాయణస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ లలిత్‌సాగర్ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య, రెండేళ్ల కుమార్తె ఉన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు

పీసీపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేదుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో జీవీ కృష్ణారావు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి సోమవారం ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును పరిశీలించారు. ట్యాంకు అడుగు భాగాన్ని పరిశీలించిన అధికారులు దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ట్యాంకుల పరిశుభ్రత ద్వారా గ్రామప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించవచ్చున న్నారు. తద్వారా ప్రజలు వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు రామయ్య, ప్రతాప్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల కార్యవర్గం



సురేష్



వెంకటేశ్వర్లు

పీసీపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎస్టీయూ(స్టేట్ టీచర్స్ యూనియన్) మండల అధ్యక్షుడిగా ఎంవీ సురేష్, ప్రధానకార్యదర్శిగా ఐ.వెంకటేశ్వర్లు (ఐవీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. అలాగే ఆర్థిక కార్యదర్శిగా ఐఎం ఎల్ నరసింహారావు, జిల్లా కౌన్సిలర్‌లుగా జి.నరసింహారెడ్డి, మేకల మోహన్‌రావు, బోయళ్ల వెంకటేశ్వరరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా జిల్లా ఆర్థిక కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర పనులు, యాప్‌ల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.

ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర ఉపాధక్షురాలిగా రమాదేవి

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఏఎంసీ చైర్మన్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా పామూరుకు చెందిన కనిగిరి ఏఎంసీ చైర్‌పర్సన్ యారవ రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన ఏఎంసీ సంఘం ఆత్మీయ సమావేశంలో జరిగిన ఎన్నికల్లో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏఎంసీల బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా రమాదేవిని టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, యారవ శ్రీను, షేక్ షంషూర్, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, చుంచు కొండయ్య, తదితరులు అభినందనలు తెలిపారు.

ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

పామూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నెల్లూరురోడ్డులో గల బాలాజి లాడ్జిలో వెంగబాబు(34) అనే యువకుడు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎఎస్ఐ షేక్ జిలానిబాషా తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కడియంపాడు గ్రా మానికి చెందిన సుంకే వెంగబాబు అనే యువకుడు బెంగుళూరులో వంట మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఆదివారం రాత్రి లాడ్జిలో రూం తీసుకొన్నాడు. సోమవారం ఉదయం రూంలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందిఉన్నట్లు లాడ్జి ఓనరు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న ఇన్‌చార్జ్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వరనాయక్, ఏఎస్ఐ షేక్ జిలానిబాషా లాడ్జి వద్దకువెళ్లి బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుని కుటుంబసభ్యుడు సుంకే వెంగయ్య ఫిర్యాదు మేరకు లాడ్జి గది తలుపులు పగులకొట్టి మృతుని బంధువుల సమక్షంలో శవపంచనామా చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కనిగిరి ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ట్టు ఏఎస్ఐ జిలానిబాషా తెలిపారు.

బైకును ఢీకొట్టిన ట్రాక్టర్.. ఒకరికి గాయాలు



బైకును ఢీకొట్టి పాఠశాల ప్రహరీపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్


పీసీపల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతవరంలో సోమవారం ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈప్రమాదంలో బైకిస్టుకు తీవ్రగాయాలయ్యాయి. అదేవేగంతో పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడను ఢీకొట్టడంతో కూలిపోయింది. ఆసమయంలో అక్కడ విద్యార్థులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నేరేడుపల్లి గ్రామానికి చెందిన దేవేంద్ర ద్విచక్ర వాహనంపై అగ్రహారం వైపు వెళ్తున్నాడు. పోతవరం పాఠశాల దగ్గరకు వచ్చేసరికి జంగాలపల్లి గ్రామానికి చెందిన కొండయ్య అనేవ్యక్తి ట్రాక్టర్ నడుపుకుంటూ నేరేడుపల్లి వైపు వస్తున్నాడు. పోతవరం పాఠశాల మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న దేవేంద్ర బైకును ఢీకొట్టింది. ఈక్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పాఠశాల ప్రహరీగోడను ఢీకొట్టడంతో కూలిపోయింది. బైకు నడుపుతున్న దేవేంద్రకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

సైన్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దొనకొండ యువకుడు

దొనకొండ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌ల్ దొనకొండకు చెందిన జాయ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గుడిమెట్ల అబ్రహం పాల్గొన్నారు. సోమవారం చండీఘర్‌లో జరిగిన నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ మీట్‌లో అబ్రహం పాల్గొన్నారు. జాయ్ ఫౌండేషన్ నేతృత్వంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులను వివరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేతృత్వంలో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించినట్టు అబ్రహం తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వైస్‌చైర్మన్, ఎస్‌పీ రాజీవ్, వివిధ ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేత

పొదిలి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పొదిలమ్మ దేవాలయానికి సంబంధించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను సోమవారం ఈవో నర్రా నారాయణరెడ్డి సిబ్బందితో వెళ్లి నిలిపివేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవదాయశాఖ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



5



వైభవంగా యువజనోత్సవం

- కళాకారులతో ఏఎన్‌యూ కళకళ
- విద్యార్థులు చదువుతో పాటు కళలలోనూ రాణించాలి: వీసీ

6




మణిపూర్ విద్యార్థినుల నృత్యాలు

ప్రజాదర్బార్ గ్రీవెన్స్ సత్వరమే పరిష్కరించాలి

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధితాధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్-సివిఏపి (పీ4) కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన ప్రజలు వద్ద నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. సంబంధితాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.



అమరావతి జిగేల్ జిగేల్

6

- అబ్బురపరుస్తున్న రాజధాని నైట్ వ్యూ

వందేభారత్ రైలు వేళల్లో మార్పు



గుంటూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వారంలో ఆరు రోజుల పాటు తెనాలి మీదుగా ప్రయాణించే చెన్నై సెంట్రల్- విజయవాడ-చెన్నై సెంట్రల్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కాలమాన పట్టికను ఈ నెల 15వ తేదీ నుంచి మార్పు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలును నర్సాపూర్ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా కాలమాన పట్టికలో మార్పు చేసినట్లు పేర్కొంది. రైలు నంబరు 20678 నర్సాపూర్-చెన్నై సెంట్రల్ వందేభారత్ రైలు ఈ నెల 15వ తేదీ నుంచి మధ్యాహ్నం 2.50కి బయలుదేరి తెనాలికి సాయంత్రం 5.19కి వచ్చి 5.20కి బయలుదేరి రేణిగుంటకు రాత్రి 9.50కి, చెన్నై సెంట్రల్‌కు 11.45కి చేరుకొంటుంది. రైలు నంబరు 20677 చెన్నై సెంట్రల్- నర్సాపూర్ వందేభారత్ రైలు ఈ నెల 17వ తేదీ నుంచి వేకువజామున 5.30కి బయలుదేరి 7.05కి రేణిగుంట, 11.21కి తెనాలి, 11.45కి విజయవాడ, మధ్యాహ్నం 2.10కి నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలని రైల్వే విజ్ఞప్తి చేసింది.



పోలీసు పుత్రుడు

ఐదుగురు విద్యార్థులను బలితీసుకున్న..చోర్ గ్యాంగ్

- హైవేలో కారు ప్రమాదానికి కారకుడు
- గ్యాంగ్‌లీడర్ నరసరావుపేటలోని పోలీసు అధికారి పుత్రరత్నం
- తండ్రి రక్షణ, పోలీసుల అండతో 'మద'మెక్కి నేరాలు
- చిలకలూరిపేట పోలీసుల అదుపులో నిందితులు
- విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి..
- రంగంలోకి దిగిన ఐజీ త్రిపాఠి.. ఎస్పీ కృష్ణారావు



ఓ పోలీసు అధికారి పుత్ర వాత్సల్యం.. వారసుడు నేరాల బాట పట్టినా వారించలేక పోయింది. పుత్రుడి దందాలకు ఛత్రం వలే రక్షణగా నిలవడంతో.. ఆ పాపం నేడు ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రాణాలను హరించింది. అక్రమార్జన కోసం ఆ అధికారి తనయుడు హైవేపై ట్రాలీని ఆపడానికి చేసిన కనుసైగ.. దాదాపు అతని వయస్సున్న నిండు జీవితాలను బలితీసుకుంది. చిలకలూరిపేట బైపాస్‌లో ఇటీవల చోటు చేసుకున్న కారు ప్రమాదం వెనుక.. మరో నలుగురితో కలిసి ఖాకీ కొడుకు చేసిన నిర్వాకం సీసీ కెమెరాకు చిక్కింది. చివరకు చిలకలూరిపేట రూరల్ పోలీసులు విద్యార్థుల మృతికి కారకులైన ఈ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గ్యాంగ్‌లోని ఐదుగురు యువకుల విచారణలో విస్తుపోయే నిజాలు పోలీసులకు తెలిశాయి. హైవేలో రవాణా శాఖ అధికారులమంటూ.. వారు చేసిన దందా మచ్చుతునకేనని.. అసలు వారి నేర సామ్రాజ్యం ఇంకా ఉందని.. దానికి పోలీసులు కూడా వంత పాడారని తేలింది.

చిలకలూరిపేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట బైపా‌స్‌లో కారు ప్రమాదానికి సంబంధించిన సీసీ ఫుటేజీ బయటకు రావడంతో నరసరావుపేట గ్యాంగ్ దందా బట్టబయలైంది. మొదట రవాణశాఖ అధికారులు ట్రాలీని రోడ్డులో నిలపడం వల్లే.. కారు లారీని ఢీకొన్నదన్న ప్రచారం జరిగింది. దీంతో అప్రమత్తమైన రవాణ శాఖ అధికారులు హైవేలో ఉన్న అన్ని సీసీ కెమె రాల్లోని ఫుటేజీని (మిగతా 6వ పేజీలో)

సంక్షేమంపై ఏఐ

సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు హెచ్‌పీటీఎస్ యాప్..

- ఏఐ సాయంతో లోపాలపై ఉన్నతాధికారులకు సమాచారం
- ఉదయం స్టడీ అవర్స్ నుంచి నిత్య పరిశీలన



ఉదయం స్టడీ అవర్స్‌ను పర్యవేక్షిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

గుంటూరు(విద్య) డిసెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ వసతి గృహాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించే వెల్ఫేర్ ఆఫీసర్ల పనితీరుకు చెక్ పెట్టడంతోపాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా కృత్రిమ మేధ(ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్) సహకారంతో.. హాస్టల్ పెర్ఫామెన్స్ ట్రాకింగ్ సిస్టం (హెచ్‌పీటీఎస్) యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కృత్రిమ మేధ సహకారంతో పనిచేసే ఈ యాప్ ద్వారా ప్రతి హాస్టల్లో క్షేత్రస్థాయిలో (మిగతా 6వ పేజీలో)

చివరి ఆయకట్టులో ఆనందం

- 4 దశాబ్దాలకు.. ఐదు గ్రామాల పంటలకు సాగర్ నీరు
- ఫలించిన మంత్రి గొట్టిపాటి, రైతుల కృషి
- నీటి పలకరింపుతో.. ఆనంద పరవళ్లు

అద్దంకి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సాగర్ ఆయకట్టులో నాలుగు దశాబ్దాల కాలంలో ఏనాడూ నీరు పారని పంట పొలాలకు నీటి సవ్వళ్లు చేరాయి. అది చూసిన రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయా యి. దర్శి బ్రాంచి కెనాల్ పరిధిలోని మోదేపల్లి మేజర్ చివర ఆయ కట్టులో ఉన్న అద్దంకి మండలంలోని 5 గ్రామాలకు నాలుగు దశాబ్దాలల్లో పంటలకు సాగర్ నీరు విడుదల కాలేదు. దశాబ్దం క్రితం మాత్రం ఒక్కపూట మాత్రమే నీటి విడుదల జరిగి వెంటనే నిలిచిపోయాయి. ఆ నీరు అప్పట్లో పొలాల వరకు కూడా చేరలేదు. ఈ ఏడాది అద్దంకి మండలంలోని కొటికలపూడి, వేణుగోపాలపురం, కుంకుపాడు, పార్వతీపురం, మోదేపల్లి తదితర గ్రామాల రైతులు సుమారు 500 ఎకరాల్లో పొగాకు సాగుచేశారు. నీటి తుడులు లేక పంట ఎదుగుదల లేకుండా పోయింది. నీటి సమస్యను కొటికలపూడి సర్పంచ్ పూనాటి విక్రమ్‌తో పాటు పలువురు రైతులు వారం క్రితం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోయారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి దర్శి ఎన్ఎస్పీ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. దర్శి బ్రాంచ్ కెనాల్ నుంచి మోదేపల్లి మేజర్ చివరి ఆయకట్టు 47కి.మీ దూరం ఉంది. ప్రస్తుతం పంటలు ఎండుతున్న గ్రామాలకు నీరు చేరాలన్నా 43 నుంచి 45 కి.మీ దూరం నీరు ప్రవహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఎన్ఎస్పీ అధికారులు అంత దూరం నీటిని పారించడం.. సాధ్యమయ్యే పని కాదన్న అభిప్రాయం రైతులకు వ్యక్తం చేశారు. అయితే కర్షకులు పట్టువదలకుండా తమ ప్రయత్నాలు చేశారు. మంత్రి రవికుమార్ కూడా సమస్యను అంతటితో వదిలేయకుండా.. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోవడంతో అధికారుల్లో ఒక్కసారిగా కదలిక వచ్చింది. దీంతో సాగర్ డ్యామ్ నుంచి నీటి విడుదల పెంచడం, అదే సమయంలో పమిడిపాడు బ్రాంచ్ కెనాల్‌కు సాధారణం కంటే ఎక్కువ పరిమాణం నీరు వదిలే విధంగా చర్యలు తీసుకున్నారు. మూడు రోజుల పాటు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. దీంతో ఆదివారానికి మోదేపల్లి చివరిఆయకట్టులో ఉన్న పంట పొలాలకు సాగర్ నీరు చేరింది. దశాబ్దాలుగా పంట పొలాలకు రాని సాగర్ నీటి తడులు చూసి..రైతుల సంతోషానికి హద్దులు లేకుండా పోయాయి. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని మరోసారి రుజువు అయ్యిందని ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు రోజుల పాటు ఇదే విధంగా నీటి ప్రవాహం ఉంటే దిగువ ఆయకట్టులోని మెట్ట పంటలకు నీటి తడుల సమస్య తీరుతుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.



మోదేపల్లి మేజర్‌లో శంకరాపురం వద్ద ప్రవహిస్తున్న నీరు



పొగాకుకు నీటి తడులు పెట్టుకుంటున్న రైతు


మంత్రి రవికుమార్ కృషి



- పి.విక్రమ్, కొటికలపూడి సర్పంచ్

మోదేపల్లి మేజర్ చివరి ఆయకట్టుకు నీటి విడుదల సాధ్యం కాదని ఎన్ఎస్పీ అధికారులు చెప్పినా మంత్రి రవికుమార్ ప్రత్యేక దృష్టి సారించి నీటి విడుదల చేయించారు. పంటలు నష్టపోయే పరిస్థితిలో.. 5 గ్రామాల రైతులకు ఎంతో మేలు జరిగింది.

4 దశాబ్దాల్లో తొలిసారి



సాగర్ కాలువలు తవ్విన తర్వాత 4 దశాబ్దాల్లో ఏనాడు మోదేపల్లి మేజర్ చివరి ఆయకట్టుకు నీటి విడుదల జరగలేదు. పదేళ్ల క్రితం ఒక్కసారి నీరు వచ్చింది. కాని, పంట పొలాలకు చేరలేదు. తొలిసారి పంటలకు నీరు పెట్టుకుంటున్నాం.

- శివయ్య, అధ్యక్షుడు, నీటి సంఘం

సదరం.. గందరగోళం




బాపట్ల ఏరియా ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగులు పడిగాపులు

- స్లాట్ బుకింగ్ సమాచారంపై అస్పష్టత
- దివ్యాంగులకు తప్పని వెతలు
- బాపట్ల ఏరియా ఆసుపత్రిలో పడిగాపులు
- పొంతనలేని సమాధానాలు చెబుతున్న అధికారులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి): వారంతా దివ్యాంగులు.. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పదుల కిలోమీటర్లు ప్రయాణం చేసి వైకల్య ధ్రువీకరణ పునఃపరిశీలన కోసం బాపట్ల ఏరియా ఆసుపత్రికొచ్చారు. ముందుగా ఇచ్చిన సమాచారం కాదని, ఇంకో రోజు రావాలని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. వారికి ఉన్న వైకల్యం దృష్ట్యా ఒక్కసారి ధ్రువీకరణకు రావడమే గగనమైతే మళ్లీ రావాలని వారికి చెప్పి యంత్రాంగం అంతటితో చేతులు దులిపేసు కుంది. సిబ్బంది చెప్పిన ప్రకారమే వచ్చామని, తీరా ఇక్కడి కొచ్చాక ఇలా చెప్పడమేంటనే వారి ప్రశ్నలకు సమాధానం చెప్పేవారే ఆసుపత్రిలో కరువవడంతో మళ్లీ కాలూచెయ్యి కూడదీసుకుని ఇంటి బాట పట్టడం దివ్యాంగుల వంతయింది. రేపల్లె మండ లం అరవపల్లి సచివాలయ పరిధిలోని దివ్యాంగులకు సోమ వారం ఉదయం 9 గంటలకల్లా బాపట్ల ఏరియా ఆసుపత్రికి వచ్చి వైకల్య ధ్రువీకరణ చేయించుకోవాలనే సమాచా రాన్ని వారం క్రితమే ఇచ్చారు. దాని ఆధారంగానే దివ్యాంగులు సహాయకులతో కలిసి ఉదయం 8 గంటలకే ఇక్కడకు రాగా, వారికి ఎదురైన అవసల్లు వ్యవస్థల నిర్లక్ష్యానికి అద్దం పట్టాయి

ఎవరు బాధ్యులు..

వైకల్య ధ్రువీకరణ పునఃపరిశీలన కోసం సోమవారం ఉదయం 9 గంటలకు బా పట్ల ఏరియా ఆసుపత్రికి రావాలని రేపల్లె మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం పేరిట సదరు అర్జీ దారులకు నోటీసులు అందాయి. పరీక్ష చేయాల్సిన డాక్టర్ సెలవులో ఉన్నారని, అందుకే ఇంకో రోజు రావాలని ఆసుపత్రిలో వారికి వచ్చిన సమాధానం. రేపల్లె ఎంపీడీవోను ఈ విషయంపై వివరణ కోరగా రద్దు అయినట్లు సోమవారం ఉదయం 9 గంటలకు సమాచారం ఇచ్చామని ఓసారి, ఆదివారం సాయంత్రమే గ్రూపులో సమాచారం షేర్ చేశామనే పొంతన లేని సమాధానం ఇచ్చారు. తెలియజేయాల్సింది దివ్యాంగుల కయితే గ్రూపులో షేర్ చేయడమేమిటో వారే చెప్పాలి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖను వివరణ కోరగా సదరం స్లాట్ క్యాన్సిల్ అయినట్లు ఆదివారమే తెలిపామని బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖపై నెట్టేయడం.. ఇలా ఉంది వ్యవస్థల తంతు.



రేపల్లె ఎంపీడీవో కార్యాలయం పేరుతో సోమవారమే పరిశీలనకు రావాలని ఇచ్చిన నోటీసు

దివ్యాంగుల విషయంలోనే ఇలా ఉంటే..

ఆయా విభాగాల సమాచార మార్పిడిలో నిర్లక్ష్యం మూలంగా దివ్యాంగులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం రాజ్యమేలుతుందనే విమర్శలకు కొదవే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే వారు దివ్యాంగులు అన్న కోణంలో అయినా సకాలంలో సమాచారం ఇచ్చి ఉంటే ఈ వెతలు తప్పి ఉండేవి. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఏమవుతుందులే అనే నిర్లక్ష్యమే తప్ప విధులు నిర్వహించడంలో చిత్తశుద్ధి కొరవడడమే ఇలాంటి ఘటనలకు కారణంగా కనబడుతోంది.

వేగంగా భూసేకరణ చేపట్టాలి

- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు భూసేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియపై అనుబంధ శాఖాధికారులతో సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. నిజాంపట్నం మండలంలో రాడార్ కేంద్రానికి 1.50 ఎకరాలు, నిడ్‌క్యాంప్ ద్వారా సౌరవిద్యుత్ ఉత్పత్తికి బయోమాస్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు మార్టూరులో 100 ఎకరాలు, బాపట్ల జిల్లా కేంద్రంలో హెలీప్యాడ్‌కు 10 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ, అసైన్డ్ భూమి అందులో ఉంచాలని ఆర్డీవోలకు సూచించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 25 అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. మరో సమావేశంలో జిల్లాలో పంచాయతీ భవనాలు 10 మంజూరయ్యాయని, ఒక్కోటి రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కలెక్టర్ వెల్లడించారు. వీటితో పాటు గోకులం షెడ్‌లు త్వరగా నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ నెల చివరి నాటికి లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ముమ్మరంగా తనిఖీలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఆర్డీవోల పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. 1000 టార్పాలిన్ పట్టాలను ఆర్ఎస్కేలకు పంపినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జేసీ భావన వశిష్ఠ, ఆర్డీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, డ్వామా, గృహ నిర్మాణశాఖ పీడీలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రమణాయపాలెంలో నల్లబర్లీ మొక్కలను తొలగిస్తున్న అధికారులు



నిషేధం..పీకేద్దాం

నల్లబర్లీ పొగాకు పంట తొలగింపులో అధికారులు

పర్చూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిషేధించిన నల్లబర్లీ పొగాకు సాగుపై అధికారులు దృష్టి సారించారు. కొన్ని గ్రామాల్లో సాగు చేసిన పంట పొలాల వద్దకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులు సోమవారం చేరుకున్నారు. నాటిన మొక్కలను తొలగించే చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. పర్చూరు మండలం గర్నెపూడి, రమణాయపాలెం గ్రామాల్లో నల్లబర్లీ పొగాకు మొక్కలను అధికారుల సారథ్యంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి.బ్రహ్మయ్య, ఏవో బాస్కర్‌రావు, ఏఎస్సై సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక బృందాలు

- ఎస్పీ బి.ఉమామహేశ్వర్



బాపట్ల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వి. ఉమామహేశ్వర్ సోమవా రం తెలిపారు. ప్రధాన రహదార్లు ఉన్న 19 పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ ప్రత్యేక బృందాలు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుతూ.. ప్రమాదాలు నియంత్రించడమే లక్ష్యంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. డీపీవోలో ఈ బృందాలకు శిక్షణనిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతిబృందంలో ఇద్దరు పోలీసులు, ఇద్దరు నేషనల్ హైవే సిబ్బంది, మోటారు వాహనాల కార్యాలయ సిబ్బంది స్వచ్ఛంద సంస్థల వలంటీర్లు ఉంటారని తెలిపారు. ఎస్‌బీ-2 ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో 9 బృందాల కార్యకలాపాలు కొనసాగుతాయన్నారు. జిల్లా నుంచి మూడు జాతీయ రహదార్లు వెళుతున్నాయని రాబోయే రోజుల్లో మరో రహదారి అందుబాటులోకి రానుందన్నారు. ప్రత్యేక బృందాలు పెనుమూడి వంతెన, రెడ్డిపాలెం టోల్ ప్లాజా, కర్లపాలెం క్రాస్ రోడ్డు, చీరాలలో మన్నం అపార్ట్‌మెంట్ వద్ద, చినగంజాం టోల్ ప్లాజా, బొల్లాపల్లి టోల్‌ప్లాజా, మేదరమెట్ల క్రాస్‌రోడ్డు, సంతమాగులూరు టోల్‌ప్లాజా, అద్దంకి పట్టణం పరిసరప్రాంతాల్లో విధులు నిర్వహిస్తాయని ఎస్పీ తెలిపారు. వాటితోపాటు 6 రోడ్డు సేఫ్టి వాహనాలతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

రోడ్డ ప్రమాదాల నివారణకు చర్యలు

కారంచేడు(పర్చూరు), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కారంచేడు - చీరాల ప్రధాన రోడ్డు మలుపు అత్యంత ప్రమాదకంగా మారింది. ఈ సమస్యపై మలుపులో మరణాలు అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన ఎస్సై షేక్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. మలుపు వద్ద ప్రమాద సూచికలను ఏర్పాటు చేయించారు.

ఆంధ్రజ్యోతి



ప్రమాద నివారణ చర్యలు చేపడుతున్న దృశ్యం

అమరావతి జిగేల్ జిగేల్...!

అబ్బురపరుస్తున్న రాజధాని నైట్ వ్యూ

గుంటూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో గాఢాంధకారంలో ఉన్న రాజధాని అమరావతి నేడు విద్యుత్ దీపాల వెలుగులతో జిగేల్ జిగేలున వెలిగిపోతోంది. నగరంలో రాత్రి వేళ దృశ్యాలు (నైట్ వ్యూ) చూపరులను అబ్బురపరుస్తున్నాయి. ఏపీసీఆర్‌డీఏ డ్రోన్ ద్వారా రాజధానిలో జరుగుతోన్న నిర్మాణ పనులు, ఇప్పటికే పూర్తయిన భవనాలు ఏ విధంగా ఉన్నాయో చిత్రీకరించారు. అలానే రాత్రి వేళ జరుగుతోన్న పనులను కూడా డ్రోన్ కెమెరాల ద్వారా ఏరియల్ షూట్ చేశారు. ఏఐఎస్ బంగ్లాలు, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ టవర్లు, గ్రూపు-డీ టవర్లు, ఎన్‌జీవో టవర్లు, హ్యాపీ నెస్టు ప్రాజెక్టు, ఏఐఎస్ టవర్లు, కోర్ క్యాపిటల్ ఏరియా, సెక్రెటేరియట్ టవర్స్ చిత్రాలను ఆదివారం రాత్రి సామాజిక మాధ్యమాల్లో విడుదల చేయగా నిమిషాల వ్యవధిలోనే వందల సంఖ్యలో వ్యూస్, లైకులు వచ్చాయి. దేశ, విదేశాల్లో ఉన్న ఈ ప్రాంత ప్రజలు వేగవంతంగా జరుగుతోన్న అభివృద్ధిని చూసి మురిసిపోతూ ఆ చిత్రాలను వారి సామాజిక మాధ్యమాల ఖాతాల నుంచి షేర్ చేస్తున్నారు.



కోర్ కేపిటల్ ఏరియా

వైభవంగా యువజనోత్సవం

- కళాకారులతో ఏఎన్‌యూ కళకళ
- విద్యార్థులు చదువుతోపాటు కళలలోనూ రాణించాలి: వీసీ

ఏఎన్‌యూ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల కేరింతల మధ్య ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యువజనోత్సవం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వర్సిటీ ప్రాంగణం కళాకారులతో కళకళలాడింది. ఈ ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు కళలలోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు జీవితంలో తమ కళా ప్రతిభను నెమరు వేసుకోవడానికి యువజనోత్సవం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ప్రత్యేక గౌరవ అతిథిగా విచ్చేసిన మిమిక్రీ ఆర్టిస్ట్ కె.కృష్ణంరాజు మాట్లాడుతూ, విద్యార్థులు తమలోని సృజనాత్మకతతో పాటు కళా ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువజనోత్సవం సమన్వయకర్త ఆచార్య ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ, యువజనోత్సవం పోటీలకు 22 కళాశాల నుంచి 400 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. పోటీలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ సందర్భంగా మిమిక్రీ కళాకారుడు కృష్ణంరాజు చేసిన మిమిక్రీ అందరిని ఆకట్టుకుంది. అనంతరం కృష్ణంరాజును ఉపకులపతి గంగాధరరావు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయం తాత్కాలిక రెక్టార్ ఆచార్య ఆర్.శివరామప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్, పాలకమండలి సభ్యులు ఆచార్య కె.సుమంత్ కుమార్, సైన్స్, వ్యాయామ, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆచార్య వీరయ్య, పాల్ కుమార్, తేజోమూర్తి, కమిటీ మెంబర్లు డా శశిధర్, డా ఎం.బాబు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు పుత్రుడు

(5వ పేజీ తరువాయి)

పరిశీలించారు. సంబంధిత కారు నంబరును గుర్తించి.. అది తమ శాఖకు సబంధించింది కాదని నిర్ధారణకు వచ్చారు. తమ అధికారులు తనిఖీలు చేయలేదని రవాణశాఖ జిల్లా అధికారి వెల్లడించడంతో.. పోలీసుశాఖ ప్రమాద ఘటనపై ప్రత్యేక దృష్టి సారించింది. తీగ లాగితే.. డొంక కదలినట్లు.. ముఠా అక్రమాల గుట్టు వెలుగు చూసింది. పోలీసు విచారణలో కంగుతినే అంశాలు వెలుగుచూశాయి.

ఒక్కసైగతో ఐదుగురు దుర్మరణం..

చిలకలూరిపేట బైపాస్‌లో ఇటీవల కంటైనర్ ఢీ కొట్టి ఐదుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన ఐదుగురి యువకుల ముఠా కారణంగానే జరిగిందని తేలింది. ఈ గ్యాంగ్ దొంగ నంబరు ప్లేటు కారులో వచ్చి.. రవాణా శాఖ అధికారులుగా నటించి సైగ చేస్తూ కంటెయినర్ లారీని అకస్మాత్తుగా ఆపారు. లారీని రోడ్డు పక్కకు తీసున్న క్రమంలో ఐదుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల కారు కంటెయినర్‌ను ఢీకొంది. దీంతో వారు దుర్మరణం చెందారు. ప్రమాదం ఘటన హైవే సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. కంటైనర్ లారీని ఆపిన వారి గురించి ఆరా తీసిన క్రమంలో దొంగ నంబరు ప్లేటుతో రవాణా శాఖ అధికారులుగా దందాలు చేస్తున్న యువకుల ముఠా వివరాలు పోలీసులకు తెలిశాయి.

తండ్రి అండతో నేరాలు..

ఈ గ్యాంగ్ లీడర్ పోలీసు అధికారి కొడుకు కావడంతో తన నేరసామ్రాజాన్ని కొనసాగించారు. ఈ ముఠా కార్లు కూడా దొంగలించి విక్రయించినట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిసింది. గతంలో బంగారం విక్రయిస్తామని కొందరి వద్ద రూ.40 లక్షలు కాజేశారు. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేసినా విచారణ జరపకుండా అప్పటి పోలీసు అధికారులు నేరస్తులకు సహకరించినట్లు ఆరోపణ ఉంది. తండ్రి పోలీస్ అధికారి కావడంతో బంగారం కేసు నుంచి తప్పించినట్లు ప్రచారం. అలాగే కార్లు కాజేసిన కేసుల్లో కూడా తండ్రిని అడ్డుపెట్టుకొని సులువుగా తప్పించుకున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. తండ్రితో పాటు, అధికార పార్టీ అండదండలు కూడా ఈ గ్యాంగ్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. నకరికల్లు మండలం నరశింగపాడుకు చెందిన ఓ యువకుడు కూడా ఈ నేరాల్లో భాగస్వామిగా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ ఇద్దరితో పాటు మొత్తం ఐదుగురు పోలీసుల అదుపులో ఉన్నారు. ఐదుగురు విద్యార్థులను బలిగొన్న ఈ గ్యాంగ్‌పై ఈ సారైనా కఠిన చర్యలు తీసుకుంటారో.. గతంలో వలే వదిలేస్తారో చూడాలి.

లోతుగా దర్యాప్తు..

ఈ ముఠా గురించి పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌కు సోమవారం గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు ఎస్పీ కృష్ణారావు వచ్చి కేసు వివరాలపై ఆరా తీశారు. పోలీసు ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి కేసు గురించి ఆరా తీశారంటే కేసు తీవ్రత ఎక్కువగానే ఉన్నట్లు భావిస్తున్నారు. పోలీసులు ఈ ముఠాకు సంబంధించిన పూర్తి వివరాలు రాబట్టే పనిలో ఉన్నారు.

వెలిగొండకు మరోసారి మంత్రి నిమ్మల

- నేటి రాత్రికి వచ్చి దోర్నాలలో బస
- రేపు పనుల పరిశీలన, అధికారులతో సమీక్ష
- నెలలో మూడోసారి రాక
- తొలిదశ పూర్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ఒంగోలు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారు. మంగళవారం రాత్రికి దోర్నాల చేరుకుని బుధవారం ఉదయం ప్రాజెక్టు పనులు పరిశీలించడంతోపాటు అధికారులు, పనులు చేస్తున్న ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష చేస్తారు. ఆ మేరకు సంబంధిత అధికారులకు సమాచారం అందింది. వెలిగొండ తొలిదశను వచ్చే ఏడాది జూన్ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నిమ్మల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. గత నెలలో వరుసగా రెండు సార్లు ప్రాజెక్టును సందర్శించారు. అంతకుముందు సీఎం సమీక్షలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలలో చేసిన నిర్ణయాలకు అనుగుణంగా పనుల పురోగతిపై నిరంతరం ఇక్కడి అధికారులతో ఆయన పర్యవేక్షిస్తున్నారు.



మొంథాతో నిలిచిన పనులు

అక్టోబరు ఆఖరులో జిల్లాలో జలప్రళయం సృష్టించిన మొంథా తుఫాన్ కారణంగా వెలిగొండ పనులు కూడా నిలిచిపోయాయి. లైనింగ్ పనులు జరుగుతున్న రెండవ టన్నెల్‌లోకి భారీగా వరదనీరు చేరి మొత్తం పని ఆగిపోయింది. అలాగే కీలకమైన ఫీడర్ కాలువకు అనేకచోట్ల భారీగా గండ్లుపడ్డాయి. ఈ నేపథ్యంలో నవంబరు 7న వెలిగొండను సందర్శించిన మంత్రి నిమ్మల సంబంధిత ఆటంకాలను పరిశీలించి తక్షణ చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మళ్లీ వచ్చి పరిశీలిస్తా ఆలోపు తిరిగి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. దీంతో అధికారులు, ఉరుకులు పరుగులతో ఆత్యవసర పనులు చేపట్టి టన్నెల్‌లో నీటి తొలగింపు, ఫీడర్ కాలువ గండ్లు పూడ్చటం, మేట వేసిన మట్టి తొలగింపు తదితర పనులు కొలిక్కి తెచ్చారు. చెప్పినట్లు తిరిగి నవంబరు 12న మంత్రి నిమ్మల వెలిగొండ పనుల పరిశీలన కోసం వచ్చారు. తాను ఆశించిన విధంగా పనులు పూర్తికాలేదని అసహనం వ్యక్తం చేసి మరికొన్ని సూచనలు ప్రాజెక్టు అధికారులకు చేశారు. తదనుగుణంగా చర్యలను వారు తీసుకోగా ప్రస్తుతం టన్నెల్-2లో లైనింగ్ పనులు సాగుతున్నాయి.

బుధవారం పనుల పరిశీలన

ఫీడర్ కాలువ ఆధునీకీకరణ విషయం టెండరు ప్రక్రియ పూర్తయ్యిపనులు చేపట్టేందుకు ఏజెన్సీ ప్రతినిధులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి వెలిగొండకు వస్తున్నారు. అందిన సమాచారం ప్రకారం మంగళవారం సాయంత్రం విజయవాడలో బయలుదేరి రాత్రికి దోర్నాల చేరుకొని బస చేస్తారు. బుధవారం ఉదయం పనులు పరిశీలించి అధికారుల, ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తారు. తిరిగి విజయవాడ వెళ్తారు. ఆ మేరకు సమాచారం అందుకున్న జలవనరుల శాఖ అధికారులు తదనుగుణ ఏర్పాట్లపై దృష్టి సారించారు.

సంక్షేమంపై ఏఐ

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులను, వారికి అందే సేవలను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ.. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేయనున్నారు.

మెరుగైన సౌకర్యాల కల్పనే లక్ష్యం

ఉమ్మడి జిల్లాలో సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాదాపు వందకు పైగా వసతి గృహాలున్నాయి. ఇందులో మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా వేర్వేరు హాస్టల్స్ అందుబాటులో ఉన్నాయి. దాదాపు పదివేల మందికి పైగా విద్యార్థులు ఇక్కడ వసతి పొందుతూ చదువుకుంటున్నారు. అయితే హాస్టల్స్‌లో నిత్యం ఏదో ఒక సమస్య విద్యార్థులని వేధిస్తోంది. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మెనూ అమలు చేయకపోవడం, కూరలు, భోజనంలో నాణ్యత లోపించడం, మంచినీటి సరఫరాలో ఇబ్బందులు, మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయా సమస్యలు పరిష్కరించడంతోపాటు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.

యాప్‌తో పర్యవేక్షణ ఇలా

సంక్షేమ వసతి గృహాల్లో ఉదయం స్టడీ అవర్స్ నుంచే యాప్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. స్టడీ అవర్స్ నిర్వహణ, మరుగుదొడ్ల పరిస్థితి, విద్యార్థులకు అందించే మెనూ వివరాలు నమోదు చేయాలి. విద్యార్థులు స్నానాలు చేసి పరిశుభ్రంగా ఉన్నారా లేదా అనే విషయాలు రికార్డు చేయాలి. అంతే కాకుండా రోజూ అల్పాహారం, కూరగాయలు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఎంతమంది విద్యార్థులు భోజనం చేశారు, భోజన సమయంలో మంచినీటి నాణ్యత, హాస్టల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉందా లేదా అనే వివరాలు యాప్ ద్వారా పర్యవేక్షిస్తారు. నిర్దేశించిన వివరాలను నిత్యం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందులో అప్‌లోడ్ చేసే ఫొటోలు, వీడియోలో ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే కృత్రిమ మేధ ద్వారా పనిచేసే యాప్ రాష్ట్రస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తుంది. వెంటనే లోపాల గురించి సంక్షిప్త సమాచారం సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సదరు అధికారుల నుంచి సమాచారం చేరుతుంది. ఫలితంగా లోపాలకు అవకాశం లేకుండా ఉంటుందని వెల్ఫేర్ ఆఫీసర్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15 రోజుల క్రితం ఈ యాప్‌ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇందుకోసం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల ఆధార్ నంబరుతో పాటు ప్రత్యేకంగా పాస్‌వర్డ్‌ను అందించారు. దీని లాగిన్ అయిన తర్వాత రోజువారీ సమాచారం యాప్‌లో అప్‌లోడు చేయాల్సి ఉంటుందని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు వెల్లడిస్తున్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి జైలు

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తు న్యాయాధికారి సోమవారం తీర్పు ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని స్థానిక కోర్టులో హాజరు పరిచినట్లు ట్రాఫిక్ సీఐ జగదీష్ తెలిపారు. వారికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రహదారి నిబంధనలు పాటించాలని కోరారు. మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం వాహన చోదన చేయాలని సీఐ హితవు పలికారు.

నళినీది ఆత్మహత్యే

కేసు సెక్షన్లు మార్చిన పోలీసులు

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): నగరంలో షైలారి నళిని మృతి కేసులో పోలీసులు సెక్షన్‌లు మార్పు చేశారు. ఆమెది అనుమానాస్పదం కాదు ఆత్మహత్యేనని తేల్చారు. ఆదివారం స్థానిక కబాడిపాలెంలో నళిని ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సోమవారం రిమ్స్‌లో పంచనామా నిర్వహించిన పోలీసులకు ఆమె మరణానికి కారణం ప్రేమించి వంచనకు గురిచేసిన శ్రీనివాస్ అని నళిని బంధువులు సాక్షాధారాలు చూపించారు. ఈ మేరకు ఒంగోలు టూటౌన్ సీఐ మేడా శ్రీనివాసరావు నళిని రక్తసంబంధీకులు ఇచ్చిన ఆధారాల మేరకు నళిని మృతికి కారణం స్థానిక మహేంద్రనగర్‌కు చెందిన శ్రీనివాసని తెలిసిందని, దీంతో కేసును బీఎన్‌ఎస్ సెక్షన్ 108 , ఎస్సీ, ఎస్టీ యాక్ట్ సెక్షన్ 3(2)5గా మార్పు చేసినట్లు సీఐ తెలిపారు.



పోతవరం జడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న వేలంకేంద్రం నిర్వహణాధికారితులసి

మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

- పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి తులసి

ఒంగోలు(రూరల్),డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఒంగోలు పొగాకు వేలంకేంద్రం రెండు నిర్వహణాధికారి జె.తులసి అన్నారు. పోతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి పెంచటం ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండప ప్రాంగణంలోనూ, జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. రైతులకు పలు రకాల మొక్కలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామరైతులు పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న ఎస్‌టీయూ నూతనకమిటీ సభ్యులు

ఎస్‌టీయూ నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలుకలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రోపాధ్యాయసంఘం జిల్లానూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో జరిగిన ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కే ఎర్రయ్య అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన జిల్లాకమిటీ ఎన్నికకు పి.రమణారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలకు పరిశీలకులుగా బి.శ్రీనివాసరావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడిగా చేతల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గవిని శివశంకర్, ఆర్థిక కార్యదర్శిగా కే కృష్ణ, గౌరవాధ్యక్షుడిగా కడియాల ప్రసాద్, మహిళా విభాగం కన్వీనర్‌గా జీ శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా వేమ శేషు, చల్లా శ్రీనివాసరావు, పి.కృష్ణయ్య, పి. కొండయ్య, జి.నాగయ్యలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులను సత్కరించారు.



బాధితురాలిని పరామర్శిస్తున్న ఐద్వా ప్రతినిధులు

దళిత మహిళపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నెహ్రూ కాలనీకిచెందిన దళిత మహిళ దార్ల మాధురిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసికఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లాకార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం దాడికి గురైన బాధితరాలిని ఐద్వా ప్రతినిధులు పరామర్శించారు. ఈసందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐద్వా ప్రతినిధులు జి.ఆదిలక్ష్మి, కే రాజేశ్వరి ఉన్నారు.



స్పోర్ట్స్ డ్రస్‌తో విద్యార్థులు

దాతల సాయాన్ని అందిపుచ్చుకోవాలి

కొండపి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు దాతల సాయాన్ని అందిపుచ్చుకుని విజయాలు సాధించాలని పెదకండ్లగుంట జడ్పీస్కూల్ హెచ్‌ఎం పీఎం ఖాన్ అన్నారు. సోమవారం స్కూల్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొల్లా మోహన్ రూ.15 వేల విలువైన క్రీడా దుస్తులతోపాటు పదో తరగతిలో అత్యధికంగా మార్కులు సాధించిన ముగ్గురికి నగదును బహుమతిగా అందజేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, గ్రామ నాయకులు మల్లికార్జున, కొల్లా శ్రీనివాసులు పాల్గొన్నారు.



త్రిగుణను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు జీజేసీ విద్యార్థిని ఎంపిక

సింగరాయకొండ, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక ఏఆర్‌సీఅండ్‌జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపికైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుర్రు త్రిగుణ ఇటీవల అండర్-19 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచింది. రాష్ట్ర ఎస్‌జీఎఫ్-19 బాలికల కబడ్డీ జట్టులో చోటుదక్కించుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుంది. సోమవారం కళాశాలలో నిర్వహించిన సభలో ప్రిన్సిపాల్ ఎం.సౌజన్య, పీడీ కె.శంకర్‌రావు, కోచ్ ఎ.రవి కిరణ్‌కుమార్ (పీడీ), అధ్యాపక బృందం త్రిగుణను ఘనంగా సత్కరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

కొండపి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కొండపి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు సీఐ సోమశేఖర్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, పొన్నలూరు ఎస్సైలు బి. ప్రేమ్‌కుమార్, రమేష్, అనుక్ పాల్గొన్నారు.



కార్పొరేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వేస్తున్న రంగుల లైన్లు

నగర అభివృద్ధిలో మరో అడుగు

- ప్రమాదాల నివారణకు కార్పొరేషన్ చర్యలు
- రహదారులపై గుంతలు పూడ్చివేత, సిగ్నల్స్ వద్ద లైన్స్

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర అభివృద్ధిలో మరో అడుగు ముందుకుపడింది. నగర అందాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతుండగా, తాజాగా నగరంలో గోతులమయంగా ఉన్న రహదారులలో గుంతలు పూడ్చి ముస్తాబు చేశారు. వాటితోపాటు నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రధాన సెంటర్‌లలో సిగ్నల్స్ వద్ద లైన్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈనెలాఖరు నాటికి నగరంలో ఎక్కడ కూడా రహదారులలో గుంతలు లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనరు కే. వెంకటేశ్వరరావు తెలిపారు.



జీవో ప్రతులను దహనం చేస్తున్న రైతుసంఘం నేతలు, ప్రజలు

రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- మద్దిపాడులో జీవోల దహనం

మద్దిపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విత్తన వ్యతిరేక జీవోలను రద్దు చేయాలని రైతు సంఘం నాయకుడు చుండూరు రంగారావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం నాయకులు మద్దిపాడులో విత్తన జీవోలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల కోసం కేంద్రం కాంట్రాక్టు వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చిందని, అలాకాకుండా కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలన్నారు. మాజీ సర్పంచ్ జజ్జర శరత్‌బాబు మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వాటిని నివారించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. చుండూరి సుబ్బారావు మాట్లాడుతూ ఢిల్లీ రైతులు చేసిన పోరాటంపై మోదీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కనపర్తి సుబ్బారావు, చుండూరి రామాంజనేయులు, మార్నేని నాగేంద్రం, శ్రీదేవి, సీహెచ్ సుశీల, ఈదర మల్లేశ్వరి, సీహెచ్ రజని, ప్రసాదరావు, పద్మావతి, వెంకటసుబ్బయ్య, దావులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉలిచిలో..

ఒంగోలు(రూరల్) : కేంద్రప్రభుత్వం విత్తన ముసాయిదా బిల్లును, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఉలిచి గ్రామరైతులు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన విత్తన ముసాయిదా బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల జీవోలను ఉపసంహరించుకోవాలని ఉలిచి గ్రామంలో సోమవారం ముసాయిదా బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు చుంచు రామాంజనేయులు, మల్లికార్జున, పేరిశెట్టి శేషయ్య, చుంచు శేషయ్య, వెంకటపతి, ఆదినారాయణ, మండవ మల్లికార్జునరావు, నన్నపనేని వెంకటరావు, సుబ్బారావు, గార్లపాటి మదన్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యత పెంపుపై మాగుంట ప్రశ్న

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతమహిళల ఆర్థిక, అక్షరాస్యత పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందని ఒంగోలు లోక్‌సభ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నివేశన్ దీదీ కార్యక్రమ లక్ష్యాలు, శిక్షణా కార్యక్రమాలు, ప్రైవేటు సంస్థల సహకారం, సాధించిన ప్రగతి తదితర అంశాలపై మాగుంట మాట్లాడారు. దీనిపై కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి హర్ష్ మల్హోత్రా సమాధానం ఇస్తూ వెనుకబడిన ప్రాంతాల మహిళలకు ఆర్థిక నిర్ణయాలు, మోసాల నివారణ, డిజిటల్ బ్యాంకింగ్, పొదుపు, పెట్టుబడులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నివేశన్‌దీదీ-2 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 4న ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల కోసం మహిళలే నిర్వహిస్తారన్నారు. అంగన్‌వాడీ సెంటర్లు, స్వయం సహాయక బృందాల సెంటర్లు, పంచాయతీలు, మహిళా మండళ్లలో అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రెండు దశల్లో కార్యక్రమాలు జరగ్గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 163 కార్యక్రమాలు జరిగాయని మాగుంట ప్రశ్నకు కేంద్రమంత్రి వివరణ ఇచ్చారు.

దాతలకు కలెక్టర్ సత్కారం

ఒంగోలు కలెక్టరేట్,డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఉదారంగా విరాళాలు అందించిన దాతలను కలెక్టర్ పీ రాజాబాబు సత్కరించారు. స్థానిక మీ కోసం హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి మరింతగా విరాళాలు అందించి దేశ రక్షణలో సేవలందిస్తున్న జవాన్ల కుటుంబాల పట్ల తమ ఐక్యతను తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో చిన ఓబులేశు, జిల్లాసైనిక సంక్షేమ అధికారి అబ్దుల్‌రహీం తదితరులు ఉన్నారు.

రేషన్‌షాపులు విభజించాలి

మద్దిపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):మండలంలోని రేషన్ షాపులను విభజన చేసి నిరుద్యోగులకు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోవినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డులు ఎక్కువగా ఉన్న రేషన్ షాపులు విభజన చేసి నిరుద్యోగులకు కేటాయించాలని కోరారు.

దోమల నిర్మూలనకు నిరంతర కృషి

దోమల నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేస్తుందని మద్దిపాడు ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. పెద్దకొత్తపల్లి అంజయ్యనగర్‌లో దోమల నిర్మూలనకు ఏబెట్ మందును, ఇండోర్స్ పెయిన్ స్ప్రేయింగ్ నిర్వహించినట్లు మలేరియా నివారణ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కాకి శైలజ, పి.శ్రీనివాస రావు, ఏఎన్ఎం జయమణి, హెల్త్ సూపర్వైజర్ బాలకోటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోటార్ సైకిలిస్టు మృతి

ఒంగోలు క్రైం,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మోటార్ సైకిలిస్టు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. టంగుటూరు మండలం మర్లపాడుకు చెందిన నాయుడు వెంకటరావు (55) చీమకుర్తిలోని గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రాత్రి విధులు నిర్వహించి ఆదివారం ఉదయం ఇంటికి వెళుతుండగా స్థానిక మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద వెనుక నుంచి స్కూటీపై వస్తున్న వారు ఢీకొట్టారు. దీంతో వెంకటరావు తలకు బలమైన గాయం అయింది. ఈమేరకు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అవీ..ఇవీ..

పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై అధికారుల దృష్టి


దివ్యాంగుల సమస్యలను తెలుసుకుంటున్న ఆర్డీవో

చీరాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రతి అర్జీని స్వీకరించి పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో రెవెన్యూ డివిజన్ పరిధికి సంబంధించి ఏడు అర్జీలు అందాయి. వాటిల్లో ఒకటి ఇతర విభాగానికి సంబంధించింది కావడంతో దానిపై సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. మిగిలిన ఆరు రీసర్వే సమస్యకు సంబంధించినవి ఉన్నాయి. అలాగే చీరాల. వేటపాలెం తహసీల్దార్‌లు గోపీకృష్ణ, గీతారాణి వారివారి కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించి అర్జీలు స్వీకరించారు.

గ్రామ సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు


కొమ్మినేనివారిపాలెం సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న డిప్యూటీ ఎంపీడీవో

బల్లికురవ, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయల ద్వారా ప్రజలకు గ్రామాలలోనే మెరుగైన సేవలు అందిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పి.అంజనాదేవీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుంటుపల్లి, అంబడిపూడి, కొమ్మినేని వారిపాలెం గ్రామ సచివాలయాలను డిప్యూటీ ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలానే సచివాలయాల ద్వారా ప్రజలకు అందేసేవల గురించి ప్రజలకు తెలియ జేయాలన్నారు. చెత్త సంపద కేంద్రాలు వినియెగంలో ఉండాలన్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయాలన్నారు. సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలను పాటించాలి


వాహనదారులకు అవగాహన కలిగిస్తున్న సీఐ శేషగిరిరావు

మార్టూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, సీఐ ఎం.శేషగిరిరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద రోడ్డుపై ప్రయాణించే ద్విచక్రవాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై ప్రయాణించే వారందరూ తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. వాహనాలకు సంబందించిన పత్రాలు అన్ని ఉండాలన్నారు. మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దన్నారు. ముఖ్యంగా భార్యాభర్తలు బైక్‌పై ప్రయాణించే సమయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, హైవే మొబైల్ సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బిల్లుల ప్రతులు దహనం


బిల్లుల ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

మార్టూరు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న విద్యుత్ బిలులు, విత్తనాల బిల్లులు వ్యవసాయరంగానికి తీవ్రనష్టం కలిగిస్తాయని రైతుసంఘం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు అన్నారు. సోమవారం మార్టూరులో సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతు సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు రెండుబిల్లుల ప్రతులను పెద్దఖానా వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు కారణంగా రైతులపై, వినియోగదారులుపై మరింతగా విద్యుత్ చార్జీలు భారం పెరుగుతాయన్నారున్నారు. అదేవిధంగా విత్తనాలు బిల్లులు వలన రైతులకు ఎలాంటి న్యాయం జరగదన్నారు. కార్యక్రమంలో బత్తుల హనుమంతరావు, వీరవల్లి కృష్ణమూర్తి, శేషాద్రి, మోహనరావు, సూరిబాబు, రాంబాబు పాల్గొన్నారు.

గోశాలకు ఆర్థిక సాయం


గోశాలకు నగదును అందజేస్తున్న వరప్రసాద్ దంపతులు

అద్దంకిటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక హరి హర గోశాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అద్దంకి చెందిన మారం వరప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా గోశాలలో ఆవుల దాణాకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు కార్యదర్శి అలహరి హరి ప్రసాద్ తెలిపారు.

నిత్య అన్నదానానికి విరాళం

సింగరకొండలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలోని అన్నదాన సత్రంలో నిత్యం అన్నదానానికి మారం వరప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ప్రసాద్ దంపతులు రూ.10116 విరాళాన్ని అందజేసినట్లు పాలక మండలి అధ్యక్షుడు చుండూరి మురళీ సుధాకరరావు తెలిపారు. కార్యక్రమాలల్లో రోటరీ క్లబ్ ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీ రయ్య, గూడా లక్ష్మిరెడ్డి, బత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంకొల్లులో ఉచిత కంటి వైద్యశిబిరం

ఇంకొల్లు, డిసెంబరు 8,(ఆంధ్రజ్యోతి) : పర్చూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జ్ ఇంకొల్లుకు చెందిన పొన్నగంటి జానకిరామ్ తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం మంగళవారం గొల్లపాలెం రోడ్డులోని ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహిస్తారని రోగులు శిబిరాన్ని వచ్చే సమయంలో తెల్ల రేషన్‌కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు.

ఏఆర్‌టీ సెంటర్‌తో మెరుగైన సేవలు

జనవరి 15 లోపు ఏర్పాటుకు చర్యలు

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ జేడీ డాక్టర్ అంకినీడు ప్రసాద్


ఏరియా వైద్యశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డాక్టర్ అంకినీడు ప్రసాద్

అద్దంకిటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): హెచ్ఐవీ, ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, రోజు వారి వాడుకోనే మందులు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అద్దంకి సీహెచ్‌సీలో ఏఆర్‌టీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పీ.అంకినీడు ప్రసాద్ అన్నారు. సోమవారం అద్దంకిలోని సీహెచ్‌సీ వైద్యశాలలో ఏఆర్‌టీ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి గదులను, వసతులను ఆయన వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వ్యాధిగ్రస్తులందరికీ, వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏఆర్‌టీ సెంటర్‌ను మంజూరు చేయించినట్లు తెలిపారు. వ్యాధిగస్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి మందులు తెచ్చుకోలేక మధ్యలోనే నిలిపి వేస్తున్నారన్నారు. దీని వలన వారిలో రోగ నిరోధక శక్తి తగ్గి మరణాల పాలువుతున్నారన్నారు. 18 నుంచి 55 సంవత్సరాల ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా వారి ఆ రోగ్య పరిస్థితి తెలుసుకోవడంతో పాటు సుఖ వ్యాధులు, ప్రాణాంతకమైన వ్యాధులు వంటివి తెలుసుకోవచ్చన్నారు. తద్వారా మందులు వినియోగించుకోవచ్చన్నారు. బాధితులు వివరాలు గోప్యంగా ఉంచాలని, వారి పట్ల వివక్ష చూపకూడదన్నారు. 2026 జనవరి 15లోపు సెంటర్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.వాహిలా చౌదరి, హెల్ప్ టిబి పరాజక్ డైరెక్టర్ బివి సాగర్, నాగార్జున, జిల్లా దిశా క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎం.చైతన్యకుమార్, ఎస్కే అమీన్, ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి తాలూకా ఏపీఎన్‌జీవో ఎన్నికలు ఏకగ్రీవం

నూతన అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్


ప్రమాణం చేస్తున్న నూతన పాలకవర్గం

అద్దంకి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అద్దంకి తాలూకా యూనిట్ ఏపీఎన్‌జీవో సంఘ ఎన్నికలు సోమవారం స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికైన సంఘ ప్రతినిధులను ఎన్నికల అధికారి, చీరాల తాలూకా అధ్యక్షులు సీహెచ్. శేషుబాబు వివరించారు. ఆ సంఘం తాలూకా యూనిట్ నూతన అధ్యక్షుడిగా జి.కిరణ్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్, ఎస్ఎన్‌వో అండ్‌ఎం డివిజన్) అద్దంకి, ఉపాధ్యక్షుడిగా ఎన్.అర్జునరావు, ఆర్.అమర్‌నాద్, కె.శ్రీనివాస రెడ్డి (అద్దంకి), ఎ.నాగేశ్వరరావు(మోదేపల్లి), మహిళా ఉపాధ్యక్షులుగా వై.అనూరాధ (హెచ్‌ఈవీ హెచ్‌సీ, పంగులూరు), కార్యదర్శిగా టి.రమేష్‌బాబు (సీహెచ్‌సీ, అద్దంకి), కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. రవికుమార్ (అద్దంకి), సంయుక్త కార్యదర్శులుగా జి.సుబ్బారావు, పి.ప్రదీప్‌కుమార్ (అద్దంకి), డి.బుజ్జి బాబు (కొరిశపాడు), ఎస్‌కే.అబ్దుల్ సత్తార్ (మోదేపల్లి), సంయుక్త కార్యదర్శి మహిళ బి.శ్రీవాణి(అద్దంకి), కోశాధికారిగా జి.ఏడుకొండలు(అద్దంకి), డీఈసీ మెంబరు గా పి.నాగమోహనరావు (మోదేపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా చైర్మన్ పి.నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు శరత్‌బాబు, కార్యదర్శి ఆర్‌సీహెచ్ కృష్ణారెడ్డి బాపట్ల జిల్లా కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసం శక్తియాప్

ఎస్ఐ వినోద్‌బాబు


బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ.వినోద్‌బాబు

పంగులూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అత్యవసర సమయంలో మహిళలు తక్షణ సాయం పొందేందుకు శక్తియాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్ఐ వినోద్‌బాబు అన్నారు. మండలంలోని ముప్పవరం పీఎస్ఎస్‌సీసీ ఉన్నత పాఠశాలలో సోమవారం చీరాల సబ్‌డివిజన్ శక్తిబృందం ప్రతినిధులు పాఠశాల బాలికలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమంలో శక్తిబృందం ప్రతినిధి కె.సుబ్బారావు మాట్లాడుతూ ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన, బాల్యవివాహాలు అరికట్టేందుకు శక్తియాప్ ఉపయోగపడుతుందన్నారు. 'గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్'పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్‌మీడియాలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే ఫేక్‌న్యూస్‌పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్య తలెత్తినపుడు హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 112లకు కాల్‌చేస్తే తక్షణ సాయం అందుతుందన్నారు. హెచ్‌ఎం పి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శక్తిబృందం సభ్యులు, పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల మానసిక ఆనందానికి ఆటలు దోహదం

ఎంఈవో వస్రాంనాయక్


ఉపాధ్యాయుల క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈవో

మార్టూరు, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి) : పనిఒత్తిడిలో ఉంటున్న ఉపాధ్యాయులకు ఆటలు మానసిక ఆనందాన్ని ఇస్తాయని ఎంఈవో వస్రాంనాయక్ అన్నారు. సోమవారం మార్టూరు జడ్పీ హైస్కూల్‌లో మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు మానసికంగా, శారీరకంగానూ ఆరోగ్యంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నపుడే విద్యార్థులకు చక్కగా బోధన చేయగలుగు తామన్నారు. విద్యార్థులకు కూడా ఆటల పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. అనంతరం క్రికెట్ పోటీలలో చిమ్మిరిబండ హైస్కూల్ హెచ్‌ఎం నాగేశ్వరరావు కెప్టెన్‌గా ఉన్న జట్టు విజయం సాధించింది. ఈ జట్టు ఈ నెల 15న డివిజన్ స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటుందని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో-2 ప్రేమలత, హెచ్‌ఎంలు రూత్ మెర్సీ బాయి, వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, దేవరాజ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల మధ్య ఘర్షణ

పోలీసుల రాకతో పరారు


బాలుర హాస్టల్ వద్ద విచారిస్తున్న పోలీసులు

అద్దంకి, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల మధ్య ఘర్షణ చోటుచేసుకొంది. స్థానికుల కథనం మేరకు ఇటీవల ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల మధ్య హాస్టల్ సమీపంలో ఘర్షణ చోటుచేసుకొంది. ఈ క్రమంలో సోమవారం రాత్రి హాస్టల్ వద్ద మరోసారి గొడవపడ్డారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడకు వెళ్లేసరికి విద్యార్థులు పరారయ్యారు. విద్యార్థులను, హాస్టల్ సిబ్బందిని సీఐ సుబ్బరాజు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారించారు. బయట వ్యక్తులు గొడవ పడుతుంటే తాము వెళ్లామని హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు చెబుతుండగా, స్థానికులు మాత్రం విద్యార్థుల మధ్య గొడవ జరిగిందని చెబుతున్నారు.. బయట వ్యక్తులు తరచూ హాస్టల్ పరిసర ప్రాంతాలలో తిరుగు తుండటం గొడవలు జరుగుతుం డడంతో స్థానికులు ఆందోళన చెందుతు న్నారు. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రచారానికే కూటమి ప్రభుత్వం పెద్దపీట

● వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్


కోటి సంతకాల కార్యక్రమంలో కరణం వెంకటేష్

రామకృష్ణాపురం(చీరాల), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి ప్రచారానికే పెద్దపీట వేస్తోందని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ ఆరోపించారు. ఆ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం నియోజకవర్గం వైసీపీ క్యాంపు కార్యాలయంలో వైద్య విధానంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల చేపట్టారు. స్థానికుల నుంచి సంతకాలు సేకరించారు. కార్యక్రంలో వైసీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

యువజన వారోత్సవాలు విజయవంతం


యువజన వారోత్సవాల్లో విద్యార్థులు

చీరాల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ సంయుక్తంగా స్థానిక రోటరీ భవనంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 120 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలకు ఛీఫ్ ఆర్గనైజర్‌లుగా వలివేటి మురళీకృష్ణ, ఎంవీ రామారావు, వెంకటరమణారావు, పుల్లయ్యనాయుడు, ఆంజనేయులు వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా భవానీ, అరవింద్, నాగశైలజ ఉన్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

విద్యార్థినులకు భూసార పరీక్షలపై అవగాహన


మట్టినమోనాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

అద్దంకిటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గురుకుల పాఠశాలలో సోమవారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్-2025లో భాగంగా మట్టినమూనాలు, భూసార పరీక్ష, వాటి ఆవశ్యకత గురించి 8, 9 తరగతి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ విద్యార్థులకు భూమి ఆరోగ్యం, భూసార పరీక్ష, దాని ప్రముఖ్యతను వివరించారు. భూసార పరీక్షల ద్వారా ఏఏ పంటలకు ఎంతెంత ఎరువులు వేసుకోవాలనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. ప్రాంతీయ భూసార పరీక్షల కేంద్రం, బాపట్ల వ్యవసాయ అధికారి బి.అంజిరెడ్డి మట్టినమూనాల సేకరణ విధానం, సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలును తెలిపారు. స్కూల్ విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి సాయిల్ హెల్త్ కార్డు మొబైల్ యాప్ ఉపయోగించి స్కూల్‌కు దగ్గరలోని రైతుల పొలాలలో మట్టినమూనాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.చాముండేశ్వరి, ఆత్మ బీటీఎం పాలడుగు శేషారావు, ఏటీఎం రామిరెడ్డి ఉపాధ్యాయురాలు మరియకుమారి, వీఏఏ ఎస్‌కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాలపాడులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

సంతమాగులూరు డిసెంబర్ 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపనతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు గ్రామ టీడీపీ నాయకులు సీహెచ్ నాగూర్ తెలిపారు. సోమవారం ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో 410 మీటర్లు సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఇప్పటికే గ్రామంలో ప్రజా కూటమి ప్రభుత్వం 40 లక్షలకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేసిందన్నారు. కార్యక్రమంలో సిపాయి మసూద్, కే బుజ్జి, మన్నేపల్లి ఖాదర్ మస్తాన్, సీహెచ్ ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ క్యారెల్ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న సండే స్కూల్ చిన్నారులు

చినగంజాం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకొని సోమవారం వేకువజాయున సండే స్కూల్ చిన్నారులు, యువతి యువకులు క్రిస్మస్ ర్యాలీ నిర్వహించారు. క్రిస్మస్ క్యారల్స్‌లో పాల్గొన్న చిన్నారులకు అంబేద్కర్‌నగర్ చెందిన మేడికొండ కోటేశ్వరరావు, సంతోషం దంపతులు, ఎం. సుబ్బారావు, నాగేంద్రం, లిఖితలు స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, టీలను అందజేశారు. బి.ఆర్.అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో క్రిస్మస్ స్టార్‌లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విన్సెంట్‌విల్లి, జాయ్ రిబికా, డేవిడ్ విలియమ్స్, కమలకుమారి, ఆశ, 120 మంది చిన్నారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలి


ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం ఉపాధ్యాయులు

చినగంజాం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని పాఠశాల హెచ్‌ఎం కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఐడీ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీ.శ్రీలక్ష్మి, ఎస్.నరసింహారావు, సుబ్బారావు, విజయలక్ష్మి, జ్యోతి, సీ.హెచ్.కుమార్, కోటిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకాలను అడ్డుకున్న మహిళలు


బెల్ట్‌షాపుపై దాడి చేస్తున్న రమాదేవి

పంగులూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటపాడు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయాలను స్థానిక మహిళలు సోమవారం రాత్రి అడ్డుకున్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి నాయకత్వంలో స్థానిక మహిళలు గ్రామంలో నాలుగు ప్రదేశాలలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం బెల్ట్‌షాపులపై మహిళలు దాడులు చేశారు. వడ్డెర కాలనీతో పాటు ఎస్సీ కాలనీ సమీపంలో గ్రామ ప్రధాన కూడలిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న కేంద్రాలపై దాడులు చేసిన మహిళలు అమ్మకం కోసం దాచి ఉంచిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అక్రమ మద్యం యథేచ్ఛగా విక్రయిస్తుంటే సంబంధిత అధికారులు నిలువరించక పోవడాన్ని సీపీఎం నేత రమాదేవి ప్రశ్నిం చారు. గ్రామంలో మద్యం అక్రమాలు కొనసాగిస్తే మహిళలు తగిన బుద్ధి చెబుతా రని హెచ్చరించారు. మద్యం అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని రమాదేవి కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలాన్ని కేటాయించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న ఏఈ రామకృష్ణ

ఇంకొల్లు, డిసెంబరు 8, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొణికి గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రోడ్డు అంచులోని స్థలాన్ని కేటాయించేందుకు పంచాయతీలో తీర్మానం చేశారు. కేటాయించిన స్థలాన్ని హద్దులు చూపించి తమకు అనుమ తులు ఇవ్వాలని తహసీల్దార్ శ్రీనివాసన్‌కు విద్యుత్‌శాఖ ఏఈ జాగర్లమూడి రామకృష్ణ సోమవారం వినతిపత్రం అందజేసారు. వెంటనే కేటాయించిన స్థలాన్ని సర్వేచేసి అప్పగిస్తామని శ్రీనివాసరావు అన్నారు.

ఐదు రోజుల పాటు

అమ్మనబ్రోలు రైల్వేగేటు మూసివేత

నాగులుప్పలపాడు, డిశంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైల్వే గేటు, లైన్‌లు మరమ్మతుల దృష్ట్యా అమ్మనబ్రోలు గ్రామం వద్ద నాగులుప్పలపాడు - కనపర్తి రోడ్డులోని రైల్వేగేటు(218) ను ఐదురోజుల పాటు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు దక్షణ మధ్య రైల్వే ఒంగోలు సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఎస్‌కె.హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 9న ఉదయం 8 గంటల నుంచి 13 తేదీ సాయంత్రం 6 గంటల వరకు రైల్వే గేటు మూసివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రాపర్ల, చీర్వానుప్పలపాడు గ్రామాల నుంచి అమ్మనబ్రోలుకు వచ్చే మార్గాలలో ఉన్న రైల్వేగేట్ల ద్వారా రాకపోకలు సాగించవచ్చని తెలిపారు.



కలువాయి బస్టాండులో ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న ప్రజలు

తిరుపతి వద్దే వద్దు!

- వివరాలు 8లో..

కలువాయి, రాపూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలపొద్దంటూ సోమవారం ఆందోళనలు జరిగాయి కలువాయిలో రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి, ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. బస్టాండు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద దివ్యాంగులు కూడా ఆందోళన చేశారు. ఇక రాపూరు మండలాన్ని నెల్లూరులోనే కొనసాగించాలంటూ బీజేపీ నాయకులు నెల్లూరులోని కలెక్టరేట్‌లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.

ధరలో 'గుడ్డు' గుబేల్!

● కొండెక్కిన కోడి

ఉదయగిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కోడే కాదు.. కోడి గుడ్డు ధర అమాంతం పెరిగిపోయింది. పది రోజుల క్రితం వరకు చికెన్ (స్కిన్‌లెస్) 250 ఉండగా ప్రస్తుతం మూడొందలకు చేరిపోయింది. అలాగే వంద కోడిగుడ్లు రూ.640 ఉండగా ఇప్పుడు 670కి (హోల్‌సేల్) ఎగబాకింది. దీంతో సామాన్యులు చికెన్ తినాలంటే భారంగా కనిపిస్తోంది. కార్తీక మాసం లో చికెన్ ధరలు భారీగా తగ్గాయి. ఆ మాసం ముగిసిన తరువాత రోజు రోజుకు ధరలు పెరగడం మొదలయ్యాయి. డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడం, దాణా ఖర్చులు పెరిగిపోవడంతోనే ఈ ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.



పురుగే వణికించేస్తోంది!

కలవర పెడుతున్న స్క్రబ్ టైఫస్ ● జిల్లాలో ఇప్పటిదాకా 59 కేసుల నమోదు ● ఇద్దరు మృత్యువాత ● జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యనిపుణులు



స్క్రబ్ టైఫస్.. పేరు చెబితే జిల్లావాసులు కలవర పడిపోతున్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. నవారు, నులక మంచాలు ఎక్కువగా వినియోగించే వారికి ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు వైద్యనిపుణులు గుర్తించారు. నల్లిని పోలి ఉండే కీటకం వల్ల వస్తున్న ఈ స్క్రబ్ టైఫస్‌ను నిర్లక్ష్యం చేస్తే వ్యాధిగ్రస్థులు కోమాలోకి వెళ్లే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటిదాకా 59 మంది ఈ బ్యాధి బారిన పడగా, ఇద్దరు మృతి చెందారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిగ్రస్థుల సంఖ్య

వయస్సు	మగ	ఆడ	మొత్తం
0 - 5	2	2	4
6 - 10	1	5	6
11 - 15	2	0	2
16 - 20	1	1	2
21 - 30	2	6	8
31 - 45	7	5	12
46 - 60	9	6	15
61 - 75	5	5	10


● జిల్లాలో 59 కేసుల నమోదు



జిల్లాలో జనవరి నుంచి ఇప్పటిదాకా 59 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. అక్టోబరు నెలలో 13 కేసులు నమోదవగా, నవంబరులో అత్యధికంగా 26 కేసులు నమోదయ్యాయి. నెల్లూరు నగరంలోనే 7 కేసులు, నెల్లూరు రూరల్‌లో 7, దగదర్తిలో 6, విడవలూరులో 5, అనంతసాగరంలో 4, బుచ్చిరెడ్డిపాళెంలో 4, కొడవలూరు, మనుబోలు, వెంకటాచలం మండలాల్లో 3 కేసులు వంతున నమోదయ్యాయి. కోవూరు, సంగం, తోటపల్లిగూడూరులలో రెండేసి కేసులు, అల్లూరు, అనుమసముద్రంపేట, బోగోలు, చేజర్ల, కొండాపురం, ముత్తుకూరు, పొదలకూరు, రాపూరు, సైదాపురం, వరికుంటపాడు మండలాల్లో ఒక్కో కేసు నమోదయింది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బాధిత వ్యాధిగ్రస్తుల నివాసాలు ఉండే చుట్టు పక్కల ఎవరైనా ఈ వ్యాధికి గురయ్యారా అన్న విషయాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే స్క్రబ్ టైఫస్ నిర్ధారణ కోసం వీల్‌ఫెలిక్స్ పరీక్ష చేస్తున్నారు.

● జాగ్రత్తలు తప్పనిసరి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పాత మంచాలు, పరుపులు, దిండ్లు లాంటివి తీసివేయాలి. పిల్లలకు కాళ్ల, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయటం వల్ల కీటకాలకు దూరంగా ఉండవచ్చు. ఊపిరి తిత్తులలో వాపు వచ్చి ఊపిరి తీసుకోవటం ఇబ్బందిగా ఉంటే స్క్రబ్ టైఫస్ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి. మెదడులోని రక్షిత పొరలలో వాపు రావటం వల్ల తీవ్రమైన నరాల సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉంటుంది. మూత్రపిండాల వ్యాధులు, గుండె కండరాల వాపు వచ్చే అవకాశం ఉంటుంది. ఆయా లక్షణాలు ఉంటే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.



నెల్లూరు (వైద్యం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : స్క్రబ్ టైఫస్ పేరు వింటేనే జిల్లావాసుల్లో ఆందోళన రేగుతోంది. నల్లిని పోలి ఉండే కీటకం వల్ల వస్తున్న ఈ వ్యాధి బారిన ఇప్పటిదాకా 59 మంది పగా, ఇద్దరు మృతి చెందారు. ఈ నెల 4వ తేదీన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాపూరు మండలం సిద్దవరం గ్రామం దళితవాడకు చెందిన సంతోషి (5) అనే చిన్నారి ఈ వ్యాధితో బాధపడుతూ మృత్యువాత పడింది. అయితే లివర్ వ్యాధి కూడా ఆ చిన్నారికి ఉన్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన రమణమ్మ (32) తీవ్ర అనారోగ్యంతో నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరగా అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు స్క్రబ్ టైఫస్ వ్యాధిగా నిర్ధారించారు. అప్పటికే వ్యాధి ముదరటంతో ఈ నెల 2వ తేదీన మృత్యువాత పడింది. నెల్లూరులోని రామచంద్రా రెడ్డి ఆసుపత్రిలోనే 43 మంది వైద్యం చేయించుకున్నారంటే వ్యాధిగ్రస్థులలో ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలేనని తెలుస్తోంది. డెంగీ తరహాలో తీవ్రమైన కండరాల నొప్పి, తలనొప్పి, జీర్ణ సంబంధిత లక్షణాలు ఉంటే వెంటనే ఆసుపత్రులకు వ్యాధిగ్రస్థుల ను తరలించాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇంట్లోనే నక్కి, నల్లిని పోలి ఉండే ఈ చిన్న కీటకం ఎక్కువగా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి!



జిల్లాలో 59 మంది స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. వ్యాధిగ్రస్థులకు వెంటనే వైద్య చికిత్సలు అందివ్వడం వల్ల కోలుకుంటున్నారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాం. ఇప్పటివరకు నమోదయిన కేసులకు సంబంధించి చుట్టు పక్కల అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నాము. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ ఈ వ్యాధికి సంబంధించి అన్ని రకాల పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

- డాక్టర్ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

పొలంలోనే ఆగిన కర్షకుడి ఊపిరి



ఇటీవల కురిసిన వర్షాలకు పొలంలో నిలిచిన నీటిని తోడేందుకు వెళ్లిన ఓ అన్నదాత ఊపిరి ఆగింది. మనుబోలు మండలం చెరుకుమూడి పొలాల్లో పనులు చేస్తున్న కృష్ణయ్య నాయుడు ప్రమాదవశాత్తు ముందుకు పడటంతో బురదలో కూరుకుపోయి మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం మేరకు.. దిత్వా తుఫాన్ తరువాత వర్షాలు తగ్గుముఖం పట్టడంతో కయ్యల్లో ఉండిపోయిన నీటిని మండలంలోని చెరుకుమూడికి చెందిన ఆలూరి కృష్ణయ్య నాయుడు (65) సోమవారం ఉదయం పొలానికి వెళ్లాడు. పొలంలో నీరు తీసే క్రమంలో కృష్ణయ్య గుండెపోటుకు గురై ముందుకు పడటంతో తల బురదలో కూరుకుపోయింది. సమీపంలో సహచర రైతులు, కూలీలు లేకపోవడంతో బురదలోనే ఊపిరాడక కృష్ణయ్య చనిపోయాడు. పొలానికి వెళ్లిన కృష్ణయ్య ఎంతసేపటికి రాకపోవడంతో బంధువులు పొలం వద్దకు వెళ్లారు. అక్కడ బురదలో తల కూరుకుపోయి మృతిచెంది ఉన్న కృష్ణయ్యను చూసి బంధువులు బోరున విలపించారు. కాగా, కృష్ణయ్య నాయుడు నీటిసంఘం అధ్యక్షుడి కూడా పని చేశారు. కృష్ణయ్య మృతిపట్ల మాజీ సర్పంచు రామానాయుడు, నాయకులు శ్రీహరినాయుడు, రామయ్య నాయుడు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

- మనుబోలు (ఆంధ్రజ్యోతి)

సోమశిలలో 73.667 టీఎంసీలు

అనంతసాగరం డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశ యానికి ఎగువ నుంచి 14,156 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు అధి కారులు తెలిపారు. ఇక డ్యాంలో 73.667 టీఎసీంల నీరు నిల్వ ఉంది. ఉత్తర కాలువకు 50, దక్షిణ కాలువకు 200, డెల్టాకు 12,650, కండ లేరుకు 2,000 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

పీజీ స్పాట్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

వెంకటాచలం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ పీజీ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ గడువును 12వ తేదీ వరకు పొడిగించినట్లు ఆ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా భర్తీ చేయాల్సిన ఖాళీ సీట్లను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలు రాయకపోయినా పీజీ కోర్సుల్లో సీటు పొందే అవకాశం ఉన్నందున, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాయితీ అందుకో..

లోడు క్రమబద్ధీకరించుకో!

రాయితీ ఇలా (రూ.లలో)

కిలోవాట్	అసలు	రాయితీ
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050



ఉదయగిరి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గృహాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకునే సమయంలో లైట్లు, ఇతర విద్యుత్ గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి లోడును కిలోవాట్లలో లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్, డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేస్తారు. జిల్లాలో సుమారు 8,99,151 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో చాలా వరకు దశాబ్దాల క్రితం వాటివే. వాడే బల్బులు, ఫ్యాన్ల లెక్క ఆధారంగా వీటిని ఇచ్చారు. ఆ తరువాత విద్యుత్ గృహోపకరణాల వినియోగం బాగా పెరిగింది. అప్పట్లో విద్యుత్ వాడకం 0.5 కిలోవాట్ ఉంటే ఇప్పుడు అదే సర్వీసుపై రెండు నుంచి మూడు కిలోవాట్‌లు ఉంది. నిర్దేశిత మొత్తం చెల్లించి ఈ అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవాల్సి ఉన్నా చాలామంది చేసుకోలేదు. చాలామంది అధిక విద్యుత్ వాడుతున్నా తక్కువ సామర్థ్యానికే అనుమతి తీసుకుంటున్నారు. సాధారణ రోజుల్లో ఇబ్బంది లేకున్నా వేసవిలో వినియోగం పెరిగి ఆ భారం ట్రాన్స్‌ఫార్మర్లపై పడుతోంది. దీంతో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో సిబ్బంది తనిఖీల సమయంలో గుర్తిస్తే జరిమానా విధించి రూ.వేలల్లో అదనపు లోడు రుసుము వసూలు చేస్తోంది. గతంలో లోడు పెంచుకోవాలంటే ఒక కిలోవాట్‌కు రూ.2 వేలు చెల్లించాల్సి వచ్చేది. దీనికితోడు దరఖాస్తు రుసుం రూ.50, డిపాజిట్ రూ.250 చెల్లించాల్సి ఉండేది. ప్రస్తుతం క్రమబద్ధీకరణ రుసుంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు 50 శాతం రాయితీ ఇచ్చింది. అయితే ప్రభుత్వం మరోసారి అవకాశమిచ్చి, ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఇచ్చింది.

సద్వినియోగం చేసుకోవాలి

వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో 36,460 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉండగా ఇప్పటివరకు 691 మంది మాత్రమే సద్వినియోగం చేసుకొన్నారు. క్రమబద్ధీకరణ అనేది ఎప్పుడైనా చేసుకోవాల్సిందే. గడువులోపు చెల్లిస్తే రాయితీ పొందే వీలుంటుంది. ఈ గడువు ముగిస్తే పూర్తి ధర చెల్లించాల్సి ఉంటుంది.

- కొణిదెల సుధీర్‌చౌదరి, డీఈఈ, ఉదయగిరి

పెళ్లికాని ప్రసాదులూ..

సిబిల్ స్కోరెంత!?

● ఆర్థిక క్రమశిక్షణపై ఆరా తీస్తున్న తల్లిదండ్రులు




పొదలకూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : 'ఆ అబ్బాయికేంటండీ రెండు ఇళ్లు.. ఒక కారు.. సాఫ్ట్‌వేర్ కొలువుంది. అమ్మాయిని బాగా చూసు కుంటాడు..' అని చెబితే యువతి తల్లిదండ్రులు గతంలో సంబంధం కుదుర్చుకునేవారు. ఇప్పుడా పరిస్థితి మారింది. కొందరు సదరు యువకుల గురిం చి ఆరా తీస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ ఏ పాటితో తెలుసుకుంటున్నారు. అందుకు సిబిల్ స్కోర్‌ను పరిశీలిస్తున్నారు. స్కోరు ఏమాత్రం బాగలేకు న్నా.. చెక్ బౌన్స్ వంటి కేసులున్నా.. క్రెడిట్ కార్డు ఓవర్ డ్యూస్, సెటిల్‌మెంట్స్ ఉన్నా.. మాకొద్దు మీ సంబంధమని తెగేసి చెప్పేస్తున్నారు. తమ కుమార్తెను ఇచ్చి పెళ్లి చేసేందుకు కొందరు తల్లిదండ్రులు యువకుల వ్యక్తిత్వం, సంపాదన, కుటుంబ నేపథ్యంతోపాటు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉన్నాడా! లేదా ఇష్టానుసారంగా ఖర్చు చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయాడో తెలుసుకునేందుకు సిబిల్ స్కోర్‌ను ఒక ఆయుధంగా ఎంచుకుంటున్నారు.

● అవివాహితులూ జాగ్రత్త!!

సిబిల్ స్కోర్‌తో ఆ వ్యక్తి ఆర్థిక స్థితిగతులను తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. అతను ఏ ఏ బ్యాంకుల్లో ఎంతెంత మొత్తం రుణాల రూపంలో తీసుకున్నాడు. అవి ఏ రకం.. నిర్ణీత గడువులోపు నెలసరి వాయిదాలు చెల్లిస్తున్నాడా లేదా.. ఓవర్ డ్యూస్ ఏమైనా ఉన్నాయా తెలుసుకోవచ్చు. ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణాలను తీసుకున్నా తెలుస్తుంది. సివిల్ స్కోరు 750 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే స్కోరు బాగున్నట్లు.. అంతకన్నా తక్కువగా ఉండే మాత్రం ఆర్థిక క్రమశిక్షణ అంతగా లేనట్టే! ఒక్కోసారి బ్యాంకుల వద్ద ఉన్న రుణాలను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసుకోవడం ద్వారా స్కోరు దారుణంగా పడిపోతుంది. ఈ నేపథ్యంలో పెళ్లికాని ప్రసాదులు ఆర్థిక క్రమశిక్షణ పాటించకుంటే అంతే సంగతులు.

హత్య కేసులో ఏడుగురికి జీవితఖైదు



నెల్లూరు (లీగల్), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఓ స్వల్ప వివాదం చినికి చినికి గాలివానగా మారి, ఓ మహిళ హత్యకు దారి తీసింది. ఈ కేసులో నేరం రుజువు కావడంతో ఏడుగురికి జీవిత ఖైదు విధిస్తూ నెల్లూరు 8వ అదనపు జిల్లా (ప్రత్యేక మహిళా కోర్టు) న్యాయాధికారి ఎంఏ సోమశేఖర్ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. అనంతసాగరం మండలం వీకేపాడులో ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా సింగనమల రమణమ్మ, ఆమె బంధువులు వడ్డిబోయిన లక్ష్మీరెడ్డికి మద్దతు పలికారు. ఈ కేసులో నిందితులైన అదే గ్రామానికి చెందిన వడ్డిబోయిన వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వర్లురెడ్డి, వడ్డిబోయిన రత్నయ్య, వడ్డిబోయిన సుబ్బారెడ్డి, వడ్డిబోయిన సుధాకర్ రెడ్డి, కేసరి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వరరెడ్డి, కలువాయి ఎల్లారెడ్డి, నాగులకుంట రమణారెడ్డి, దుగ్గిరెడ్డి రత్నారెడ్డిలు లక్ష్మీరెడ్డికి మద్దతు పలికారు. ఈ కేసులో నిందితులు, ఫిర్యాది కేతా నరసయ్య చిన్న తమ్ముడు కేతా కొండారెడ్డి ఒకేవీధిలో ఉంటున్నారు. ఆ వీధిలో మంచినీటి కొళాయిని రత్నారెడ్డి ఇంటి ముందు ఏర్పాటు చేశారు. నీటి విషయమై రత్నారెడ్డి, కేతా కొండయ్య కుటుంబానికి మనస్పర్థలు ఉండేవి. ఈ నేపథ్యంలో రత్నారెడ్డి అన్న వడ్డిబోయిన సుధాకర్‌రెడ్డి వీధి కొళాయిని పగలగొట్టి, అధికారులకు ఫిర్యాదు చేస్తే అంతు చూస్తామని బెదిరించాడు. ఈ విషయమై కేతా నారయ్య, కేతా కొండయ్య గ్రామాధికారులకు ఫిర్యాదు చేశారు. వారు పరిశీలించి మరో కొళాయి ఏర్పాటు చేస్తామని, పగలగొట్టినందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయమై సింగనమల మల్లికార్జున (హత్యకు గురై న రమణమ్మ పెద్ద కుమారుడు) మాట్లాడుతుండగా 2014, నవంబరు 5 సాయంత్రం 4 గంటల ప్రాంతంలో దుగ్గిరెడ్డి రత్నారెడ్డి మినహా మిగిలిన ఏడుగురు నిందితులు కర్రలతో మల్లికార్జునపై దాడి చేశారు. కుమారుడిని కాపాడేందుకు అక్కడకు వెళ్లిన రమణమ్మపై కూడా దాడి చేయగా తీవ్రగాయాలయ్యాయి. కేతా నారయ్యకు కూడా గాయాలయ్యాయి. అనంతరం ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు సోమశిల పోలీసులు నిందితులపై సెక్షన్ 302, 307, 324, 323, 120 (బి), 109 ఐపీసీల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దుగ్గిరెడ్డి రత్నారెడ్డి మినహా మిగతా ఏడుగురిపై నేరం రుజువు కావడంతో పైవిధంగా న్యాయాధికారి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ రఫీ మాలిక్ వాదించారు.



కుమారుడి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి మనోజకుమారి

ఉన్నంతలో ఎంతో ఆనందంగా గడుపుతున్న ఆ కుటుంబాన్ని విధి ఆటలాడుకుంది. ఏడు నెలల క్రితం కరెంటు రూపంలో మృత్యువు ఇంటి పెద్ద దిక్కును పొట్టన పెట్టుకుంది. ఆ దుఃఖాన్ని దిగమింగుకుని ఆ ఇల్లాలు అన్నీ తానై కూలిపనులు చేసుకుంటూ తన ఇద్దరు బిడ్డలను పోషిస్తోంది. ఆ ఘటన నుంచి తేరుకోకముందే సోమవారం బస్సు రూపంలో వచ్చిన మృత్యువు చిన్న కుమారుడినీ కబళించింది. రోడ్డుపై విగతజీవిగా పడిఉన్న కన్నపేగును చూసి గుండెలవిసేలా రోదిస్తున్న ఆ తల్లిని చూసి అందరి కళ్లు చెమ్మగిల్లాయి.

విధి ఆడిన వింత ఆట!

- 7 నెలల క్రితం ఇంటిపెద్ద మృతి
- అన్నీ తానై బిడ్డల్ని పోషిస్తున్న తల్లి
- బస్సు ఢీకొనడంతో చిన్నకుమారుడి మృతి
- కన్నపేగును చూసి బోరున విలపించిన మాతృమూర్తి



కిరణ్ (ఫైల్)

ఇందుకూరుపేట మండలం గంగపట్నం మజారా వెంకటరెడ్డి కాలనీకి చెందిన పులి మురళి, మనోజ కుమారిలకు ప్రదీప్, కిరణ్ ఇద్దరు మగ సంతానం. ప్రదీప్ 9వ తరగతి, కిరణ్ ఆరవ తరగతి గంగపట్నం హైస్కూలులో చదువుతున్నారు. ట్రాక్టర్ నడుపుకుంటూ మురళి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా, ఈ ఏడాది మార్చిలో మురళి విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఇంటి పెద్దదిక్కు చనిపోవడంతో పిల్లల పోషణ మనోజ కుమారిపై పడింది. కూలిపనులు చేసుకుని బిడ్డల్ని చదివి స్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అన్నద మ్ములిద్దరూ స్కూలుకు వెళ్లేందుకు సైకిల్‌పై బయలు దేరారు. అయితే, మార్గమధ్యంలో సైకిల్ టైరు పంక్చర్ కావడంతో తోసుకుంటూ షాపు వద్దకు బయలుదేరారు. మార్గమధ్యంలోని వేపచెట్టు సెంటర్ వద్దకు రాగానే గంగపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వారిని ఢీకొంది. దీంతో కిరణ్ (11) అక్కడికక్కడే మృతి చెందాడు. అన్న ప్రదీప్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లి మనోజ కుమారి పరుగున ఘటనా స్థలికి చేరుకుంది. రోడ్డు పక్కన విగతజీవిగా పడి ఉన్న కిరణ్ మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించింది. వెంకటరెడ్డి కాలనీవాసులు కూడా అక్కడకు చేరుకుని విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బస్సు డ్రైవర్ బాషను అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృతదేహాన్ని నెల్లూరు జీజీహెచ్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి టీడీపీ మండల అధ్యక్షుడు పవన్ రెడ్డి ద్వారా తక్షణ సాయంగా రూ.20 వేలు అందజేశారు. కిరణ్ మృతి విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించి, సెలవు దినంగా ప్రకటించారు.

- ఇందుకూరుపేట, (ఆంధ్రజ్యోతి)

రేపటి నుంచి ఏపీ టెట్ పరీక్షలు

నెల్లూరు (విద్య), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఏపీ టెట్ పరీక్షలను బుధవారం నుంచి 21వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు డీఈవో బాలాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. పొట్టేపాళెంలోని అయాన్ డిజిటల్ జోన్, జై శ్రీరామ్ ఇన్‌ఫ్రా అండ్ ఐటీ సొల్యూషన్స్, కావలిలోని పీబీఆర్ విశ్వోదయా ఇంజనీరింగ్ కళాశాల, బోగోలు మండలంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, గండవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారని, వీటిని డౌన్‌లోడ్ చేసుకుని నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే 9989002174, 9391061007 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	150
స్కిన్ చికెన్	270
స్కిన్‌లెస్	294

కోడిగుడ్ల ధర (100): 670

తెల్లగుంటలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

బిట్రగుంట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంటలో నెల రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకొంటు న్నారు. సోమవారం పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగేందుకు నీరు లేక అవస్థలు పడుతున్నామన్నారు. అయినా పట్టించుకునే నాథుడులేడని ఆవేదన చెందారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర దృష్టికి పలుమార్లు తీసుకు పోయిన ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. మరమ్మతులకు గురైన పాత విద్యుత్ మోటర్ పనిచేయకపోవడం వలన ఈ సమస్య నెలకొం దన్నారు. దీంతో కాలువలో నీటితో దుస్తులు శుభ్రం చేసుకోవడం, రూ.15 చొప్పున క్యాన్ వాటర్ కొనుగోలు చేస్తూ జీవిస్తున్నామని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

కంపు కొడుతున్న రోడ్లు!



సినిమా హాల్ రోడ్డులో మడుగు కట్టిన మురుగు, దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళుతున్న వ్యక్తి

- అవస్థల్లో ప్రజలు
- నిద్రమత్తులో అధికారులు

కావలి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణంలో పలు రోడ్లల్లో మురుగు నిల్వ చేరి కంపు కొడుతోన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో నివశించే ప్రజలు, వ్యాపారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతోన్నారు. అయినా మున్సిపల్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు నిమ్మకే నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా పట్టణంలోని దేవాలయాలు, సినిమాహాళ్లకు వెళ్లే రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో లత థియేటర్ ఎదురు రోడ్డు మురుగునీరు మడుగు కట్టి దుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గంలో ప్రజలు రాకపోకలుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవటంలేదు. అక్కడ రోజురోజుకు మురుగు నీటి నిల్వ పెరుగుతున్నా వాటిని నివారించే వారే కరువయ్యారు. ఇది ఎక్కడో మారు మూల అనుకుంటే పొరపాటు.. పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే రోడ్లలో సినిమాహాల్ రోడ్డు ఒకటి. ఆ రోడ్డులో మురుగునీరు నిల్వచేరి దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లుగా కూడా లేదు. ప్రధానమైన రోడ్డులో పరిస్థితి ఇలా ఉంటే ఇక మారుమూల ప్రాంతాల రోడ్లపై కన్నెత్తి చూసే దిక్కే ఉండరనిపిస్తోంది. అయ్యప్ప మాల, శివమాల వంటి మాలలు వేసుకున్న భక్తులు నిత్యం చెప్పులు లేకుండా దేవాలయాలకు ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సి ఉండగా ఆ మురుగునీటిలో అడుగు పెట్టక తప్పడం లేదు. లత థియేటర్‌కు ఎదురుగా ఉన్న వడ్డిపాలెం వెళ్లే రోడ్డులో మురుగు నీరు కాలువలు పూర్తిగా పూడిపోవడంతో ఆ నీరంతో సినిమామాల్ రోడ్డులోకి చేరి అంతా మురుగు నీటి మయం అవుతోంది. ప్రధాన వీధిలోకి మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదు. ఈ ప్రాంతంలో పాదచారులు, రాకపోకలు సాగించే వాహన చోదకులు ముక్కు మూసుకోక తప్పడం లేదు. ఆ మురుగు నీటి వలన రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్కడ మురుగు నీరు చేరకుండా తగు చర్యలు చేట్టాల్సి ఉంది.

- మలుపులో ప్రమాదకరంగా గుంత

పట్టణంలోని ట్రంకురోడ్డులో ఆర్డీవో కార్యాలయం వైపు వెళ్లే మలుపు వద్ద రోడ్డు పక్కన పెద్ద గుంత తీశారు. ఆ గుంతను ఎందుకు తీశారో తెలియదు కానీ దానిని పూడ్చకపోవడంతో దాని వలన ప్రమాదం పొంచి ఉంది. ఆర్డీవో కార్యాలయ మలుపు వద్ద ఉన్న ఆ గుంత వలన కార్యాలయానికి రాకపోకలు సాగించే వారితో పాటు ట్రంకురోడ్డులో రాక పోకలు సాగించే వారు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే ఆ గుంతను పూడ్చి దాని వలన ప్రమాదాలు జరుగకుండా చూడాల్సి ఉంది.



ఆర్డీవో కార్యాలయం మలుపు వద్ద ఉన్న పెద్ద గుంత

డ్రంకన్ డ్రైవ్‌లో ఐదుగురి అరెస్ట్

- ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా

కావలి రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. వారికి ఒక్కొక్కరికి రూ.10 వేల వంతున జరిమానా విధించారు. పోలీసుల కథనం మేరకు.. పట్టణ సమీపంలోని ముసునూరు జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద సోమవారం రూరల్ సీఐ జీ.రాజేశ్వరరావు తమ సిబ్బందితో కలసి వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 5 మందిని అరెస్ట్ చేసి ప్రిన్సిపల్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఎదుట హాజరుపర్చగా ఒక్కో వాహనదారుడికి రూ.10 వేల జరిమానా విధించారు. సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే కుటుంబాలు రోడ్డున పడుతాయన్నారు. గంజాయి, నిషేధిత మత్తుపదార్థాల అమ్మకాలు, అసాంఘీక శక్తుల నియంత్రణపై జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. పట్టణ, గ్రామ శివారు ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి, మత్తుపదార్థాల అమ్మకాలు, వినియోగం జరుగుతున్నట్లయితే 9440796337కు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

నేడు పెన్షనర్ల క్రీడా పోటీలు

కావలి(టౌన్), డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కావలి తాలూకా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆల్ ఇండియా పెన్షనర్స్ డేని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఉదయగిరి రోడులోని మినీ స్టేడియం క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఆకుల రమణయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

బంగారు కుటుంబాలకు రెడ్‌క్రాస్ భరోసా

- ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ
- ఒంటరి వృద్ధ మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ



వృద్ధురాలికి నిత్యావసరాలు అందజేస్తున్న ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, రెడ్‌క్రాస్ బాధ్యులు

కావలి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పీ-4 పథకంలో భాగంగా గిరిజన సామాజిక వర్గానికి చెందిన 42 బంగారు కుటుంబాలను కావలి రెడ్‌క్రాస్ దత్తత తీసుకున్నట్లు కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షుడు, ఆర్డీవో ఎం.సన్నీ వంశీకృష్ణ తెలిపారు. అందులో భాగంగా ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు జనిగర్ల మనోహర్ దాతృత్వంతో బియ్యం, నిత్యావసరాలను సోమవారం ఆర్డీవో చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పట్టణ శివారులోని చెరు వు కట్ట గిరిజన సంఘంలో స్థానిక వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ బృందం సర్వే చేసి 42 బంగారు కుటుంబాలను గుర్తించిందన్నారు. వాటిలో 10 కుటుంబాల యువతులకు కుట్టుశిక్షణ లేదా ఇతర నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. 30 కుటుంబాలలోని విద్యార్థులకు విద్యాపరమైన శిక్షణ, పాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్లు అందజేస్తామన్నారు. ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు ప్రతి నెలా బియ్యం, నిత్యావసరాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డీ.రవిప్రకాష్, ఉపాధ్యక్షుడు బెజవాడ రవికుమార్, వైస్‌చైర్మన్ కే.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్న కుమార్, జనిగర్ల మమోహర్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరినాథ్ పాల్గొన్నారు.

ఇళ్లపై విద్యుత్ తీగల తొలగింపు

లింగసముద్రం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): లింగసముద్రంలోని రామకృష్ణాపురంలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లను అధికారులు, సిబ్బంది సోమవారం తొలగించారు. గ్రామంలో 10 ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండడంతో ఇటీవల గ్రామాన్ని సందర్శించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆ విద్యుత్ తీగలను తొలగించాలని అందకు అవసరమైన నిధులు గ్రామ పంచాయతీ నుంచి మంజూరుకు చర్యలు తీసుకున్నారు. దీంతో ఏఈ ఫిరోజ్, సిబ్బంది నివాసాలపై ఉన్న తీగలను తొలగించి ఇళ్లకు దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కాని సమస్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిష్కరించడంతో బాధితులు ఆయనకు, డీఈ వీరయ్య, ఏడీఈ విజయ్‌బాబు, ఏఈ ఫిరోజ్, సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

తీరప్రాంత పరిరక్షణలో భాగస్వాములు కావాలి

- అవగాహన కల్పించిన మెరైన్ సీఐ శేషయ్య



గ్రామకాపులు, పెద్దలతో మెరైన్ సీఐ, సిబ్బంది

కావలి రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తీరప్రాంత పరిరక్షణలో ఆ ప్రాంత వాసులు భాగస్వాములు కావాలని ఇస్కపల్లి మెరైన్ సీఐ సీహెచ్‌వీ. శేషయ్య పేర్కొన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం పల్లెపాలెంలో సోమవారం తీరప్రాంత పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ సముద్రంలో తిరిగే బోట్లకు తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలని, బోట్ల పై భాగంలో పసుపు, కింది భాగంలో నీలిరంగు వేయించుకోవాలని సూచించారు. వేటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు వేసుకోవాలని, సముద్రమార్గంలో మన దేశానికి ఉగ్రవాదులు ప్రవేశించకుండా, స్మగ్లింగ్ వంటి అక్రమరవాణా అరికట్టేందుకు తీరప్రాంత వాసులు మెరైన్ పోలీసులతో మమేకమై సహకారం అందించాలన్నారు. అలాగే మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లినప్పు డు కొత్తవ్యక్తులు, బోట్లు కనిపించినా వేట సాగించేటప్పుడు ఏదైనా ఆపద ఏర్పడినా వెంటనే కోస్టల్ సెక్యూరిటీ టోల్ ఫ్రీ నెంబరు 1093కు, కోస్టుగార్డు టోల్ ఫ్రీ నెంబరు 1554కు, ఇస్కపల్లి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తుమ్మలపెంట సముద్ర తీరాన్ని మెరైన్ సీఐ శేషయ్య సిబ్బందితో పరిశీలించారు. తీరప్రాంత పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు దిత్వా తుపాన్ ప్రభావంతో తీరంలో ఏర్పడిన గుంటలను గజఈతగాళ్లతో గుర్తించి సూచిక చిహ్నాలను ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జానకిరామిరెడ్డి, వీఆర్వో మల్లికార్జున్, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ కేశవరావు, సాగరమిత్ర సభ్యులు అరుణ, కృష్ణవేణి, గ్రామ కాపులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న టీడీపీ నేతలు

కలిగిరి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని పడమర గుడ్లదొన ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బుట్టి శ్రీనివాసులు ఇల్లు పూర్తిగా దగ్ధమై దుస్తులు, గృహోపకరణాలు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నేతలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం మంజూరు చేయించి టీడీపీ నాయకులు రాధాకృష్ణ, రమేష్‌ల ద్వారా సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న యాజమాన్యం

కావలి(టౌన్), డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను సోమవారం కళాశాలలో అభినందించారు. శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాబావలి అధ్యక్షతన కరస్పాడెంట్ విజేతలను అభినందించి మాట్లాడారు. పీడీ వీ.శ్రీనివాసులు మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో తమ విద్యార్థులు 13 పతకాలు సాధించడమే కాక కబడ్డీలో వీఎస్‌యూ ఛాంపియన్లుగా నిలిచారన్నారు.

దుస్థితిలో సింగపేట గిరిజన కాలనీ

- వర్షం వస్తే మురికి కూపమే..
- దశాబ్దాల కాలంగా ఇదే పరిస్థితి

అల్లూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని సింగపేట గిరిజన కాలనీ దశాబ్దాల కాలంగా దుస్థితిలో ఉంది. ఈ కాలనీలో కేవలం 42 కుటుంబాలు, 158 మందికిపైగా గిరిజన ప్రజలు నివశిస్తున్నారు. ఈ కాలనీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతంలో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే కేవలం సిమెంటు రోడ్డు నిర్మాణం మాత్రమే. సాధారణంగా సిమెంటు రోడ్డు నిర్మాణం చేపడితే అందుకు అనుగుణంగా సైడ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి. అయితే ఇక్కడ ఆ పరిస్థితి లేదు. వర్షం వస్తే రోడ్లు సైతం మురికి కూపాలుగా మారిపోయి నిత్యం వ్యాధుల బారిన పడే వాతావరణంలో ఇక్కడి గిరిజనులు జీవిస్తున్నారు. ఈ గిరిజన కాలనీ ఏర్పాటు సమయంలో రోడ్డుకు, గ్రామానికి లోతట్టు ప్రాంతం కావడంతో పూర్తిస్థాయిలో లెవలింగ్ చేయకుండానే స్థలాలు కేటాయించి హుటాహుటిన కాంట్రాక్టర్లు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. దీంతో నేటికీ వీరికి డ్రైనేజీ సమస్య వెంటాడుతూనే ఉంది. సరైన రీతిలో లెవలింగ్ చేయకపోవడంతో ఈ కాలనీలో చేరిన వర్షపు నీరు, మురికి నీరు వెళ్లే వెసులుబాటు లేక నిల్వ చేరి ఇళ్ల ఆవరణలోనే మడుగులు కట్టి దోమల ఉత్పత్తికి కారణంగా మారుతోంది. గత రెండు దశాబ్దాలుగా అధికారులు, పాలకులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామంటున్నారే తప్ప పట్టించుకున్న నాథుడే లేరు. గిరిజనాభివృద్ధి సంస్థ అధికారులైతే ఇటువైపు కనీసం తొంగి చూసిన దాఖలాలు లేవు. వీరికి ఏదో విధంగా సాయపడాలనే కుతూహలంతో స్థానిక నాయకులు అధికారుల వెంటపడి అలసిపోతున్నారే తప్ప ఫలితం లేకుండా ఉంది. కాగా గతంలో నిర్మించిన ఇళ్లు నాశిరకంగా ఉండడంతో ఆ ఇళ్లను వదిలి పక్కనే స్థలాల్లో గుడిసెలను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. అవి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి. ఇదిలా ఉండగా సింగపేట గ్రామం అల్లూరు నగర పంచాయతీలో చేర్చడంతో ఇక్కడ అభివృద్ధి పనులకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా కలెక్టరు, గిరిజనాభివృద్ధి శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయా లని గిరిజనులు కోరుతున్నారు.



మురికి గుంటగా గిరిజన కాలనీలోని రోడ్డు



ఇళ్లు, రోడ్డు పక్కన నిలిచిన మురుగు నీరు

ముగిసిన పసుపుకొమ్ముల ప్రాసెసింగ్‌పై శిక్షణ



పసుపుతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై మహిళలకు శిక్షణ ఇస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

కందుకూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పసుపు కొమ్ముల ప్రాసెసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అనుసరించటం ద్వారా రైతులు మెరుగైన నాణ్యతతో పాటు అధిక ఆదాయం పొందవచ్చునని కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు జీ.ప్రసాద్‌బాబు తెలిపారు. కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టరు బీ. నిహారిక ఆధ్వర్యంలో పసుపు కొమ్ముల ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నిర్వహించిన మూడు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్ర మం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సాంప్రదాయ పద్ధతిలో పసుపు కొమ్ముల ప్రాసె సింగ్ 20 నుంచి 25 రోజులు పట్టేదని, ప్రస్తుతం ఆధునిక విధానంలో కేవలం 8 నుంచి 12 గంటల్లో పూర్తవడంతో పాటు పరిశుభ్రత, రంగు, కుర్కు మిన్ శాతం గణనీయంగా మెరుగవడంతో నాణ్యమైన పసుపుకొమ్ములను నిల్వచేసుకునే సదుపాయం ఉందని వివరించారు. పసుపుతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై హ్యాండ్ ఆన్ ప్రాక్టికల్ శిక్షణనూ అందించారు. పసుపు బిస్కెట్లు, పసుపు కేక్, పచ్చిపసుపు పికిల్, పచ్చిపసుపు పన్నీర్, పసుపు లడ్డూ, కోవా, బర్ఫీ, హల్వా, పసుపు పచ్చడి, పసుపు పంజీరి, చాక్లెట్ల తయారీ ప్రక్రియపై శిక్షణనిచ్చారు. పసుపు ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున వ్యాపారావకాశాలు విస్తారంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి భానుచంద్ర మాట్లాడుతూ ప్రాసెసింగ్ యంత్రాల కొనుగోలుకు లభించే సబ్సిడీలు, దరఖాస్తు విధానం, అర్హతలను వివరించారు. కార్యక్రమంలో రైతులు, మహిళా రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యార్థులను సత్కరిస్తున్న ఆక్స్‌ఫర్డ్ నిర్వాహకులు, అధ్యాపకులు

కందుకూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సాంప్రదాయ దుస్తులతో హాజరైన విద్యార్థినీ విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉత్తమ అధ్యాపకులను ఘనంగా సత్కరించటంతో పాటు గత విద్యా సంవత్సరంలో జేఈఈలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఐఐటీ, ఎన్ఐటీలలో సీట్లు పొందిన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బీ.నరేంద్రబాబు, జీ. బాలభాస్కర్, ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి ఇరుముడి పూజ



చెన్నకేశవస్వామి ఆలయంలో ఇరుముడి పూజలో అయ్యప్ప మాలాధార భక్తులు

బిట్రగుంట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి మాల ధరించిన భక్తులు సోమవారం ఇరుముడి కట్టుకుని వేర్వేరుగా శబరిమలకు బయలు దేరారు. ఈ సందర్భంగా బోగోలు చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణం లో గురుస్వామి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇరుముడుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దగదర్తి మండలం ఉలపాళ్లలోని దక్షిణముఖ భక్తఆంజనేయ స్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోగోలు, గుడ్లూరు మండలాల నుంచి 41 మంది అయ్యప్పమాలధారణ భక్తులు శబరిమలకు బయలు దేరి వెళ్లారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

కొండాపురం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని మండల విద్యాశాఖాధికారి-2 ఆనందరావు నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని తూర్పుజంగాలపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సమగ్ర వివరాలను నమోదు చేయాలన్నారు. అక్కడే విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.



మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎంఈవో ఆనందరావు

సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన



సహకార బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

అల్లూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : తాము ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని సహకార బ్యాంకులు, రూరల్ బ్యాంకుల అధికారులు, సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. అల్లూరు పీఏసీఎస్, కోఆపరేటివ్ రూరల్ బ్యాంకులు మూసివేసి తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ సహకార బ్యాంకు మేనేజరుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ముందుంచిన డిమాండ్లను నెరవేర్చాలని లేకుంటే ఈనెల 16న జిల్లాకేంద్ర సహకార బ్యాంకు, జిల్లా కోఆపరేటివ్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామన్నారు. అప్పుడు కూడా పరిష్కరించకుంటే రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయవాడలో ధర్నా చేపట్టేందుకు సిద్ధమవుతామని తెలిపారు. వీరికి అల్లూరు శాఖ మేనేజరు స్వప్న సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేష్ కుమార్, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో వసతులు కల్పించకపోవడం బాధాకరం



ఆర్డీవోకు వినతిపత్రం అందచేస్తున్న దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మల్లి, తదితరులు

కావలి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల విద్యార్థు లు చదువుకునే సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కల్పించక పోవడం బాధాకరమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి తెలిపారు. దళిత సంఘర్షణ సమితి అధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ జిల్లాలో గతంలో 150 సంక్షేమ హాస్టళ్లు ఉండగా వాటిల్లో సగానికి పైగా తీసివేయడంతో ప్రస్తుతం 65 మిగిలాయన్నారు. ఈ హాస్టళ్లకు కూడా కిటికీలు, బాత్‌రూములకు తలుపులు సక్రమంగా లేవని, దోమల నివారణకు కిటికీలకు మెస్‌లు లేవన్నారు. మినరల్ వాటర్ లేదని, చలికి కప్పుకోవడానికి దుప్పట్లు లేవన్నారు. ఇలా హాస్టళ్లలో కనీస వసతలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హాస్టళ్లకు బడ్జెట్ ఉన్నప్పటికీ వసతులు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అల్లూరు, దగదర్తి మండలాల్లో ఒక్క హాస్టల్ కూడా లేదన్నా రు. దీంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు కమతం బాబు, జరుగుమల్లి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా నా క్లయింట్ M/s. Shriram Finance Ltd., Buchireddypalem బ్రాంచి మేనేజర్ వారు ఇచ్చిన భోగొట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది శ్రీ చల్లా మహేష్ తండ్రి కొండస్వామి, కోళావారిపాళెం గ్రామం, విడవలూరు పోస్టు& మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా గారికి సంబంధించిన ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిస్టరు తనఖా చేయించుకొని ఋణం ఇవ్వుటకు నిర్ణయించు కొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులు, ధారీలు క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్, కోర్టు వివాదములు [illegible]
SCHEDULE
[illegible]
Perepi Venugopal, B.Com., B.L.
Advocate, Tekkemitta, Nellore. Cell: 8374259528

తలుపులు తెరుచుకోని
డీడీవో కార్యాలయం !!



ప్రజల చెంతకు సుపరిపాలన తేవాలనే లక్ష్యంతో ఇటీవల ఆత్మకూరు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన డివిజనల్ అభివృద్ధి కార్యాలయం తలుపులు సోమవారం ఉదయం 10-45 గంటల వరకు తెరుచుకోలేదు. డివిజన్ పరిధిలో గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది రోజూ ఉదయం 9.30 నుంచి 10.30 లోపు కార్యాలయానికి వచ్చి హాజరువేయాలి. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలి. విధుల నిమిత్తం క్షేత్రస్థాయికి వెళ్లాలంటే మూమెంట్ రిజిస్టర్లలో సంతకం చేయాలి. అలాంటి సచివాలయాలను పర్యవేక్షించి అజమాషీ చేయాల్సిన డీడీవో కార్యాలయం తలుపులు సకాలంలో తెరవకపోవడం గమనార్హం. కాగా, ఉన్నతాధికారుల కార్యాలయాల్లో సమయపాలన పాటిస్తూ పర్యవేక్షిస్తే మండల కార్యాలయాలు, సచివాలయాల్లో సిబ్బంది సైతం సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించగలుగుతారు అనడంలో సందేహం లేదు.

- ఆత్మకూరు(ఆంధ్రజ్యోతి)

సీట్ల కోసం ఫీట్లు..



స్త్రీశక్తి పథకం అమలు నాటినుంచి ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి ఎక్కువైంది. ఏ బస్టాండ్, బస్సు చూసినా రద్దీగా ఉంటోంది. దీనికి తోడు బస్సులు సమయానికి రాకపోవడం, తగినన్ని బస్సులు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కొందరు ప్రయాణికులు బస్టాండ్‌కు బస్సు రాగానే ఎగబడి ఎక్కడం, బస్సెక్కే సమయంలో తోపులాట చేసుకోవడం, సీట్ల విషయంలో వివాదాలకు దిగడం సర్వసాధారణమైంది. ఇక పట్టణాల్లో బస్సులు ప్రయాణికులతో నిండిపోవడంతో పల్లెవాసులు ఎక్కేందుకు ఇబ్బందులు పడడం, మరో బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)



అర్జీదారుల సమస్యలు వింటున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి

● పరిష్కారం కాని వాటిపై వివరణ ఇవ్వాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(వ్యవసాయం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల నుంచి భూసమస్యలతోపాటు ఇతర రెవెన్యూ అంశాలపై అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలను ఎందుకు పరిష్కరించలేదో అర్థమయ్యేలా అర్జీదారులకు వివరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, డీపీవో వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు రఘురామరాజు తదితర అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా పంచాయితీరాజ్ శాఖ ఎస్ఈ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పీఎంజీఎస్‌వై పాతిక సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ నిర్వహించారు.

పోలీసు పీజీఆర్ఎస్‌కి 148 ఫిర్యాదులు

నెల్లూరు(క్రైం), డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కి జిల్లా వ్యాప్తంగా 148 మంది తరలి వచ్చి వారి సమస్యలను ఎస్పీ అజిత వేజెండ్లకు వినతిపత్రాల రూపంలో అందించారు. వాటిని పరిశీలించిన ఎస్పీ ఆయా ప్రాంత పోలీసు అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి చర్చించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, రూరల్ డీఎస్పీ జీ శ్రీనివాస రావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మూఢం వచ్చింది... లగ్గాలకు ఆగాల్సిందే..!

● మూడు నెలలు ముహూర్తాల్లేవ్!
● ఇక ఫిబ్రవరిలోనే పెళ్లిళ్లు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసమంతా పెళ్లిళ్ళ, శుభకార్యాలతో జిల్లా అంతటా కనిపించిన సందడి మౌఢ్యమి (మూఢం) రాకతో ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది. వివాహం, గృహారంభం, గృహ ప్రవేశం వంటి కార్యాలకు మూడు నెలలు ముహూర్తాలు లేకపోవడంతో కల్యాణ వేదికలు వెలవెలబోతున్నాయి. నవంబరు నెల 26న ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి, 2026 ఫిబ్రవరి నెల 17వతేదీ వరకు ఉంటుంది. అప్పటి వరకు శుభ గడియలు లేవని పండితులు చెబుతున్నారు. ఈ కాలంలో పెళ్లిళ్ళ, నిశ్చితార్థం, గృహ ప్రవేశం, శంకుస్థాపన, దేవతా విగ్రహ ప్రతిష్ఠలు, కొత్తగా వ్యాపారాలు, బోర్లు తవ్వించడం, యాత్రలు వంటివి చేయరాదని సూచిస్తున్నారు. సీమంతం, నామకరణం, అన్నప్రాసన, నవగ్రహ శాంతులు, హోమాలు, నిత్య పూజలు, కార్యక్రమాలు వంటివి నిర్వహించుకోవచ్చంటున్నారు. సో... ఫిబ్రవరి మూడో వారం వరకు లగ్గాలకు ఆగాల్సిందే నన్నమాట.

రేపు విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

నెల్లూరు(క్రైం) డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం వెంకటచలం మండలంలోని కంపోటిజ్ రీజినల్ సెంటర్‌లో నిర్వహించనున్నట్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు ఏ మహమ్మద్ అయూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు ఆలింకో సంస్థ ఇచ్చిన స్లిప్పు, ఆధార్‌కార్డు జెరాక్స్ కాపీని తీసుకురావాలని తెలిపారు.

నీటి సంపులో పడి
ఒకరి మృతి

వెంకటాచలం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చెముడుగుంట పంచాయతీ బురాన్‌పూర్ సమీపంలోని పైపుల ఫ్యాక్టరీలో నీటి సంపులో పడి ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు నగరంలోని బీవీ నగర్ ఎన్‌జీఓ కాలనీలో నివాసం ఉంటున్న కాంతే ప్రకాష్ రావు (55) బురాన్‌పూర్ సమీపంలోని మహాలక్ష్మి పైపుల ఫ్యాక్టరీలో గత పదేళ్లగా అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. కాగా రెండు రోజుల కిందట ఫ్యాక్టరీకి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు, బంధు వులు అన్నిచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం ఫ్యాక్టరీలోని నీటి సంపులో ప్రకాష్ రావు మృతదేహాన్ని తోటి ఉద్యోగులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు పరిశీలించారు. ప్రమాదవశాత్తు పడి చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. కానీ తప్పిపోయాడనుకున్న వ్యక్తి ఇలా నీటి సంపులో శవమై కనిపించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రతి శనివారం
నో బ్యాగ్ డే!

● సృజనాత్మకంగా ప్రోత్సహించేందుకే నిర్వహణ
● ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరి
● జిల్లాకు రూ.14,47,000 విడుదల

చదువంటే... బండెడు పుస్తకాలు, ర్యాంకులే కాదు.. చదువంటే మనిషి సంపాదించుకునే జ్ఞానం...సంఘజీవిగా ఎలా మెదగాలో నేర్పే విజ్ఞానం...అయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువంటే అర్థం మారిపోయింది. స్కూలుకు వెళ్లే చిన్నారులను చూస్తే విద్యార్థులా, బాలకార్మికులా...? అనే అనుమానం కలుగుతుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో నోబ్యాగ్ డేని అమలు చేస్తోంది. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా శనివారం నో బ్యాగ్‌డేను అమలు చేయాలని ఎప్పుడో ఆదేశించింది. అయినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇక కచ్చితంగా ప్రతీ శనివారం పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేయాల్సిందేనని ఆదేశాలిచ్చింది. ఇందుకు ప్రత్యేకంగా నిధులను కూడా కేటాయించింది.



ఓ పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమాల్లో చిన్నారుల ఆటలు

నెల్లూరు (విద్య), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలకు ప్రతీ శనివారం విద్యార్థులు బ్యాగులు తీసుకురావాల్సిన అవసరం లేదు. ప్రతిరోజూ నిర్వహించే తరగతులకు బదులుగా ఇతరత్రా పోటీలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్‌కు విడుదల చేసి, దాన్ని అనుసరించాలని ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు కొత్తదనం ఉండేలా శనివారం రోజున క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్‌లు, సదస్సులు, వృత్తి విద్య అంశాలపై అవగాహన, క్రీడలు, రాజ్యాంగంపై మౌఖిక పోటీలు నిర్వహించనున్నారు. పాఠ్యాంశాలకు సంబంధించి అంశాలే అయినా రోటీన్‌గా కాకుండా మౌఖిక విధానంలో టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇందువల్ల విద్యార్థులకు వారంలో ఒక రోజు కొత్తగా ఉండడంతో పాటు, కొత్త అంశాలపై అవగాహన పెరిగేలా కార్యక్రమాలను రూపకల్పన చేశారు. గతంలో నెలలలో మూడో శనివారం మాత్రమే దీన్ని అమలు చేయడం, అత్యధిక పాఠశాలల్లో ఈ విధానం అమలు కాకపోవడంతో ప్రభుత్వం మాత్రం దీన్ని ప్రతీ శనివారం అమలు చేయాలని స్పష్టం చేసింది. ఈ విద్యాసంవత్సరం నుంచి దీన్ని అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసింది. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు వేర్వేరుగా నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల సాయంతో కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసి పాఠశాలలకు అందిస్తున్నారు.

● ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

ప్రతీ శనివారం రోజున 1, 2 తరగతుల విద్యార్థులకు పాడుకుందాం, సృజన, నటిద్దాం, మాట్లాడుకుందాం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 3, 4, 5 తరగతుల విద్యార్థులకు సృజన, పరిశుభ్రత, చదువుకుందాం, తోటకు పోదాం, విందాం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. 6 నుంచి 10వతరగతి వరకు విద్యార్థులతో సృజనాత్మకత, విద్య, వైజ్ఞానిక నమూనాల రూపకల్పన, ఆటపాటలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 2,576 పాఠశాలలకు రూ.14,47,000 మంజూరు చేశారు. వీటిలో ప్రాథమిక పాఠశాలలకు ఒక్కొక్కదానికి రూ.500లు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.1000ల చొప్పున నిధులు విడుదల చేసి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు

విధి నిర్వహణలో గుండెపోటు..
విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ మృతి



గుండెపోటుతో మృతిచెందిన షిఫ్ట్ ఆపరేటర్ షఫీ (ఫైల్)

ఏఎస్ పేట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో షిఫ్ట్ ఆపరేటర్ మృతిచెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మండలంలోని దూబగుంట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు... ఆత్మకూరు మండలం నెల్లూరుపాళెం గ్రామానికి చెందిన షేక్ షఫీ దూబగుంట గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి నైట్ డ్యూటీకి వెళ్లిన ఆయన విధులలో ఉండగా అర్ధరాత్రి ఆకస్మాత్తుగా స్పృహతప్పి పడిపోయాడు. దీనితో తోటి ఉద్యోగులు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించి గ్రామంలోని ఓ ఆర్ఎంపి వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లి చికిత్స అందించి కొంత కోలుకోవడంతో సబ్‌స్టేషన్‌కు తిరిగి తీసుకొచ్చారు. కాగా, కొంత సమయానికే ఆయన మళ్లీ స్పృహ కోల్పోవడంతో ఆత్మకూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స అందించే లోపే మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

● సాయుధ దళాల పతాక దినోత్సవ హుండీ డ్రైవ్‌లో కలెక్టర్ శుక్లా



సైనిక సంక్షేమ నిధికి విరాళం చెక్కును కలెక్టర్ శుక్లాకు అందచేస్తున్న మాజీ సైనికులు

నెల్లూరు(క్రైం) డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేమని, వారి సంక్షేమానికి ఉపయోగపడే సంక్షేమ నిధికి విరాళాల సమీకరణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హుండీ డ్రైవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ చాంబర్‌లో తమవంతు నగదు అందచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ నిధికి రూ.10 వేలు చొప్పున విరాళం అందజేసిన మాజీ సైనికులు మల్లికార్జున రావు, సైనిక సొసైటీ వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎం. వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయకుమార్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి జీ. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాకెట్ యుగంలోనూ.. 'రచ్చబండ' రాజ్యాంగమే!

● అన్ని సభలకూ అండ.. ఈ రచ్చబండే!



గురివిందపూడిలో రచ్చబండపై ఉపాధి హామీ గ్రామసభ నిర్వహిస్తున్న ఏపీవో రాజమ్మ

పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలు. ప్రపంచానికి పట్టెడన్నం పెట్టే.. కన్న తల్లులు! మరి.. సంపద సృష్టికర్తలైన రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం.. వారి సాదకబాదకాలు చర్చించుకునేందుకు పల్లెల్లో కనీసం ఓ 'ప్రత్యేక వేదిక' లేకపోవడం నిజంగా దయనీయం. గత ప్రభుత్వంలో ఆర్భాటంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశామని ప్రగల్భాలు పలికిన నాటి పాలకుల అసమర్థతకు ఈ ఫొటో అద్దం పడుతోంది. గ్రామాలకు ఆర్థిక పరిపుష్టిని కలిగించే దిశగా జరిగిన ప్రయత్నాలూ గత ప్రభుత్వంలో శూన్యమే..అనడానికి ఈ చిత్రమే తిరుగులేని సాక్ష్యం. దశాబ్దాల క్రితం పంచాయతీల్లో గ్రామంలో జరిగే మంచి చెడుల గురించి ఇలా.. రచ్చబండలపై అందరూ కూర్చుని చర్చించుకునే వారు. అచ్చం అలాంటి ముచ్చటే సోమవారం గురివిందపూడి గ్రామంలో జరిగింది. కాకపోతే ఇది ప్రభుత్వ అధికారులు నిర్వహించిన గ్రామసభ. ఉపాధిహామీ పనులపై మూడురోజులుగా గడిచిన ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధిపను లపై అధికారులు తనిఖీలు చేశారు. అనంతరం ఇందుకు సంబంధించిన గ్రామసభను ఇదిగో.. ఇలా 'రచ్చబండ' పైనే నిర్వహిం చారు. ఎందుకంటే.. ఇక్కడ పంచాయతీ కార్యాలయానికి గానీ, సచివాలయానికి గానీ పక్కా భవనాలు నిర్మించలేదు. దీంతో గ్రామానికి సంబంధించి ఎలాంటి గ్రామసభలైనా ఇలాగే నిర్వహిస్తారు. కూలీలతో పాటే ఏపీవో రాజ మ్మ, పంచాయతీ కార్యదర్శి జయంతి ఇతర సిబ్బంది నేల(రచ్చబండ)పైనే కూర్చుని గ్రామ సభను ముగించడం గమనార్హం.

- మనుబోలు, (ఆంధ్రజ్యోతి)

గోడకు సీసీ కెమెరా ఏర్పాటు



సంగం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక మెయిన్ బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద వేలాడుతున్న సీసీ కెమెరాను సోమవారం గోడకు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరా వేలాడుతుండడంతో ఆదివారం ఆంధ్రజ్యోతిలో వేలాడుతున్న నిఘానేత్రం అని కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పోలీసులు సీసీ కెమెరాను గోడకు ఏర్పాటు చేశారు.

కలువాయిని తిరుపతిలో కలపొద్దు!

● ఒంటికాలిపై నిలబడి నిరసన, రాస్తారోకో
● దివ్యాంగులూ పోరుబాట

కలువాయి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపొద్దంటూ నిరసనలు కొనసాగుతున్నాయి. సోమవారం నిరసనకారులు నల్లబ్యాడ్జీలు ధరించి ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. 'సేవ్ కలువాయి, తిరుపతి వద్దు.. నెల్లూరు ముద్దు' అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలు అర్థం చేసుకుని ప్రభుత్వ పెద్దలు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని వేడుకున్నారు. ఈ ఆందోళనతో సుమారు అరగంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. 'కలువాయి కోసం మేము సైతం' అంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దివ్యాంగులు స్థానిక బస్టాండు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులతోపాటు వ్యాపారులు, ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

రాపూరును నెల్లూరు జిల్లాలోనే ఉంచండి..

● కలెక్టర్‌కు రాపూరు జేఏసీ నాయకుల వినతి

రాపూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లాలో ఉన్న రాపూరు మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయవద్దని, యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మండల జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. నెల్లూరు జిల్లా నుండి తిరుపతి జిల్లాలో కలపడం వల్ల కలిగే నష్టాలను వివరించి, విలీనం ప్రక్రియను ఆపాలని కోరారు. అలాగే పెంచలకోన ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, తన అనుచరులతో కలిసి రాపూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మార్వో లక్ష్మి నరసింహంకు వినతిపత్రం అందజేశారు. మండల ప్రజల అభిప్రాయం మేరకు సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని, తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని కోరారు. 'సేవ్ రాపూరు.. సేవ్ నెల్లూరు' అంటూ నినాదాలు చేశారు.



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న చెన్ను తిరుపాల్ రెడ్డి, నాయకులు



కలెక్టర్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందచేస్తున్న రాపూరు వాసులు

ఎవరి కోసం విభజన సీఎం గారూ!

● జిల్లా విభజనను వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా



కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ, బీసీ సంఘాల నాయకులు

నెల్లూరు(వ్యవసాయం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మండలాల విభజనను ఎందుకు.... ఎవరి కోసం చేస్తున్నారో సీఎం చంద్రబాబు జిల్లా ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ నాయకులు మిడతల రమేష్ అన్నారు. జిల్లాలోని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాకు కేటాయించడంపై సోమవారం బీజేపీ, బీసీ సంక్షేమ సంఘం, బీసీవై పార్టీ సంయుక్తంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు సమయంలో పొదలకూరు, మనుబోలు ఆయకట్టుదారులకు నీటి సమస్యలు ఎదురవుతాయని, నెల్లూరు, తిరుపతి అధికారుల మధ్య కండలేరు జలాశయం మూలంగా జలవివాదాలు ఏర్పడతాయన్నారు. కేవలం ఇద్దరు, ముగ్గురు వ్యక్తుల కోసం నెల్లూరు నుంచి రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను వేరుచేయడం దుర్మార్గమన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే డీసీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కందికట్ల రాజేశ్వరి, భైరి శ్రీనివాస్, నరాల సుబ్బారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు సమాధి శ్రీనివాసులు, సోమ అనూరాధ, బీసీవై పార్టీ నేతలు హజరత్‌యాదవ్, సోమగోపాల్, మనోహర్, ఆనందు, నరేష్, చింతగింజల సుబ్రహ్మణ్యం, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.